సంతోషీమాత ఆలయంపై దాడి..



2 లో


# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:37 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | శనివారం, అక్టోబర్,03, 2026 | పేజీలు:12 | వెల:10రూ/-





# ఆర్టీసీ--మెట్రో
# కామన్ పాస్ ప్రారంభం

- త్వరలో కామన్ పాస్‌లోకి ఆటోలు
- రోజూ 35 లక్షల మంది ప్రయాణం
- ఒకే పాస్‌తో బస్సు--మెట్రో ప్రయాణం
- మీ-సేవ కేంద్రాల్లోనూ కామన్ పాస్
- ప్రజా రవాణా మరింత సులభతరం
- ట్రాఫిక్, కాలుష్యం తగ్గించడమే లక్ష్యం

**హైదరాబాద్:**
నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత పటిష్టం చేసి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తగిన చర్యలు చేపడుతున్నామని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. నగరంలో ప్రజా రవాణాను ప్రోత్సహించడం ద్వారా ట్రాఫిక్ సమస్యలు, కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన తెలంగాణ ఆర్టీసీ,మెట్రో రైల్ కామన్ పాస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి సీఎస్ సంజయ్ జాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సంజయ్ జాజు మాట్లాడుతూ.. నగర ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించేందుకు ఆర్టీసీ బస్సులు, మెట్రో రైల్‌కు కామన్ పాస్ విధానాన్ని ప్రారంభించడం శుభ పరిణామమన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా తొలి దశలో ఆర్టీసీ, మెట్రో రైల్ సేవలను కామన్ పాస్ పరిధిలోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.

### ◆ రోజూ 35 లక్షల మంది ప్రయాణం

హైదరాబాద్‌లో ప్రతిరోజూ దాదాపు 30 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో, మరో 5 లక్షల మంది మెట్రో రైళ్లలో ప్రయాణిస్తున్నారని సీఎస్ తెలిపారు. చాలామంది ప్రయాణికులు ఇంటి నుంచి మెట్రో స్టేషన్‌కు, అక్కడి నుంచి తమ గమ్యస్థానానికి సమీపంలోని స్టేషన్‌కు, ఆపై అక్కడి నుంచి కార్యాలయం లేదా ఇతర గమ్యస్థానానికి చేరుకోవాల్సి వస్తోందన్నారు. ఇలా ఒకే ప్రయాణంలో పలుమార్లు రవాణా మారాల్సి రావడంతో ప్రయాణికులకు అదనపు వ్యయంతో పాటు సమయం, శ్రమ కూడా పెరుగుతున్నాయని పేర్కొన్నారు.

మిగతాద్ది 2 లో

# నెలలో ఒకరోజు స్వచ్ఛతపై దృష్టి పెట్టాలి: సీఎం చంద్రబాబు




*శుక్రవారం సాయంత్రం విజయవాడలో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. స్వచ్ఛగ్రామాలు, పట్టణాలు, సంస్థలకు అవార్డులు అందించారు.*

విజయవాడ: నెలలో ఒకరోజు స్వచ్ఛతపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం విజయవాడలో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. స్వచ్ఛగ్రామాలు, పట్టణాలు, సంస్థలకు అవార్డులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శనివారం వస్తే తనకు గుర్తొచ్చేది స్వచ్ఛాంధ్ర కార్యక్రమమేనన్నారు.
"స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే అనుకోవద్దు. సామాజిక బాధ్యతగా చూడాలి. ఐదు కోట్ల మంది ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. వారసత్వానికి మనం అందించేది స్వచ్ఛాంధ్ర కార్యక్రమమే. స్వచ్ఛత అంటే కేవలం రోడ్లు శుభ్రంగా ఉంటే సరిపోదు.. మన ఆలోచనా విధానం మారాలి. చెత్తను మా ప్రభుత్వం సమస్యగా చూడటం లేదు.. చెత్తను సంపదగా మార్చుకునే విధానం ఉంది. చెత్త ద్వారా సంపద సృష్టించేందుకు అనేక కార్యక్రమాలు చేస్తున్నాం. గత ప్రభుత్వం శుభ్రతపై ఎప్పుడూ దృష్టి పెట్టలేదు. కృష్ణా, గోదావరి నదుల్లోకి, కాలువల్లోకి కలుషితమైన మురుగునీరు వదిలేస్తున్నారు. దీని ప్రభావం మనందరం అనుభవిస్తున్నాం. వాతావరణంలో పెను మార్పులు వచ్చాయి. రాష్ట్రంలో ఇవాళ్టికి 53 శాతం లోటు వర్షపాతం ఉంది. ప్రతి ఒక్కరూ స్వచ్ఛాంధ్రలో భాగస్వాములైతేనే స్వర్ణాంధ్ర ఫలితాలు వస్తాయి" అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రి నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ తదితరులు పాల్గొన్నారు.




## ఖైరతాబాద్‌లో వందశాతం మేమే గెలుస్తాం..

హైదరాబాద్:
ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజవర్గం ఉప ఎన్నికల్లో కచ్చితంగా తామే గెలుస్తామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. వందకు వందశాతం తామే గెలుస్తామన్నారు. ఉప ఎన్నికల్లో ప్రభుత్వ పార్టీకి కొంత అడ్వాన్స్ ఉంటుదనే మాట వాస్తవమే కావొచ్చు కానీ తాము ఇక్కడ గెలిచి చూపెడాతామన్నారు

2 లో



## కెప్టెన్ స్మిత్ మచ్చర్ తెగువకు టీజీ గవర్నర్ ప్రశంసలు

- కెప్టెన్ స్మిత్ మచ్చర్ ధైర్య సాహసాలు దేశానికి గర్వకారణం
- త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష

**హైదరాబాద్:**
ప్రమాదకర పరిస్థితుల్లో ప్రాణాలను లెక్కచేయకుండా 174 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన కెప్టెన్ స్మిత్ మచ్చర్

# రాహుల్‌కు హరీష్ లేఖ

- » ప్రైవేటీకరణపై వెంటనే జోక్యం చేసుకోవాలి
- » ట్రాన్స్‌కో, జెన్‌కో, సింగరేణి, డిస్కంలపై ఆందోళన
- » తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడ్డుకోవాలి
- » ఢిల్లీలో ఒక విధానం.. తెలంగాణలో మరో విధానమా?
- » కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు చేస్తున్నారా?
- » ప్రజా ఆస్తుల ప్రైవేటీకరణ దుర్మార్గం: హరీష్



2 లో

## ప్రయాణికులకు బిగ్ షాక్..
## తెలంగాణలో పెరిగిన ఆటో ఛార్జీలు

**హైదరాబాద్:**
తెలంగాణలో ఆటో రిక్షా ప్రయాణికులకు రాష్ట్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. చాలా కాలంగా డిమాండ్ చేస్తున్న ఆటో ఛార్జీల పెంపుపై ఎట్టకేలకు ప్రభుత్వం స్పష్టంచేసింది. ఆటో రిక్షా కొత్త ఛార్జీలను అధికారికంగా ఖరారు చేస్తూ జీవో నంబర్ 46ను జారీ చేసింది. ఈ మేరకు తక్షణమే తదుపరి చర్యలు తీసుకోవాలని తెలంగాణ రవాణా శాఖను ప్రభుత్వం ఆదేశించింది.







## కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుకుంటున్న ప్రజలు

- వారసత్వ రాజకీయాలకు గాంధీ వ్యతిరేకం
- గాంధీ అసలైన వారసుడు మోదీ, బీజేపీ: బండి
- తెలంగాణలో రామరాజ్యం తెస్తాం
- దేవుళ్ల పేరుతో హిందువులను చీల్చే ప్రయత్నం: ఆరోపణ
- డబుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధి

**జమ్మికుంట:**
దేశ ప్రజలు కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుకుంటున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట గాంధీచౌక్‌లో మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## ముంబయి--బెంగళూరుకు మరో వందేభారత్ స్లీపర్

2 లో

- దసరా కానుకగా ప్రారంభించే అవకాశం
- వారానికి 6 రోజులు రైలు సేవలు
- రాత్రి 10 గంటలకు బెంగళూరు నుంచి బయల్దేరుతుంది
- మొత్తం ప్రయాణ సమయం 16 గంటలు
- ఏపీలో అనంతపురం, గుంతకల్లు హాల్ట్
- రాయచూర్, కలబురగి, సోలాపూర్, పుణె, కల్యాణ్‌లోనూ ఆగుతుంది

సుదూర ప్రయాణాలు చేసే ప్రయాణికుల కోసం ఉద్దేశించిన వందేభారత్ స్లీపర్ రైలు మరో మార్గంలో త్వరలో అందుబాటులోకి రానుంది. దేశ ఆర్థిక రాజధాని ముంబయి, టెక్నాలజీ రాజధానిగా గుర్తింపు పొందిన బెంగళూరు మధ్య రెండో వందేభారత్ స్లీపర్ రైలు సేవలందించనుంది. దసరా కానుకగా ఈ రైలు సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కొత్త రైలుకు రైల్వే బోర్డు ఆమోదం తెలపగా.. ప్రారంభ తేదీపై త్వరలోనే స్పష్టత రానుంది.

# తెలంగాణలో నీటి గండం




- సాధారణం కంటే 17% వర్షపాతం లోటు
- 33 జిల్లాల్లో 18 జిల్లాల్లో వర్షాభావం
- రిజర్వాయర్లలో 331 టీఎంసీల నీటి లోటు
- చెరువుల్లో 40% పావువంతు కూడా నిండలేదు
- భూగర్భ జలాలు మరింత అడుగంటుతున్నాయి
- సాగు విస్తీర్ణం 15.55 లక్షల ఎకరాలు తగ్గింది
- రాబోయే నెలల్లో తాగునీటి టెన్షన్?
- కరువు ముప్పుపై ప్రభుత్వానికి పరీక్ష




## సంతోషీమాత ఆలయంపై దాడి.. బీజేపీ రాష్ట్ర చీఫ్ ఫైర్

**హైదరాబాద్:**
దిల్‌సుఖ్ నగర్‌లోని సంతోషీమాత ఆలయంపై జరిగిన దాడిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఖండించారు. సంతోషీమాత ఆలయాన్ని సందర్శించిన ఆయన పూజారులు, భక్తులతో మాట్లాడి ఘటన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'పూజలు జరుగుతున్న సమయంలో ఓ వ్యక్తి ఆలయంలోకి చొరబడి అమ్మవారి విగ్రహంపై కర్రతో దాడి చేశాడు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలో ఆలయాలపై వరుస దాడులు జరుగుతున్నాయి. ఈ ఘటనల వెనుక ఒకే తరహా ప్యాటర్న్ కనిపిస్తోంది.

## పులి కోసం 14 ఏళ్ల ఎదురుచూపులు.. కవ్వాల్ టైగర్ జోన్‌పై ఎందుకు రగడ?




తెలంగాణలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్‌పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2012లో టైగర్ జోన్ ఏర్పాటు చేసి పులుల కోసం ఆవాసం సిద్ధం చేస్తున్నా.. దశాబ్దానికి పైగా గడిచినా పులుల సంచారం ఆశించిన స్థాయిలో లేదని స్థానికులు అంటున్నారు.

మిగతాద్ది 2 లో

# తెలంగాణలో నీటి గండం.. తగ్గిన వానలు, అడుగంటుతున్న జలాలు

తెలంగాణలో వానాకాలం ముగిసినా నీటి టెన్షన్ మొదలైంది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు రాష్ట్రంలో సాధారణం కంటే 17 శాతం వర్షపాతం లోటు నమోదైంది. 33 జిల్లాల్లో 18 జిల్లాలు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొన్నాయి. రిజర్వాయర్లలో నీటి నిల్వలు గతేడాదితో పోలిస్తే గణనీయంగా తగ్గగా.. చెరువులు నిండక భూగర్భ జలాలపై ఒత్తిడి పెరుగుతోంది. దీంతో సాగు, తాగునీటి అవసరాలపై రాబోయే నెలల్లో ఆందోళన నెలకొనే పరిస్థితి కనిపిస్తోంది.

వానాకాలం వెళ్లిపోయింది. కానీ తెలంగాణలో నీటి టెన్షన్ మొదలైంది. ఎల్ నినో ప్రభావంతో ఈసారి వానలు ఆశించినంతగా పడలేదు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు రాష్ట్రంలో సాధారణంగా పడాల్సిన వానతో పోలిస్తే 17 శాతం లోటు నమోదైంది. 33 జిల్లాల్లో ఏకంగా 18 జిల్లాలు వర్షాభావంలోనే ముగిశాయి. దాదాపు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు కనిపిస్తున్నాయి.

### ▪ వాన లెక్కలోనే లోటు

రాష్ట్రం మొత్తానికి లెక్క వేస్తే వాన కొంత పడినట్టే కనిపిస్తుంది. కానీ పల్లెకు వెళ్లి చూస్తే అసలు కథ తెలుస్తుంది. ఒక చోట వాన పడితే, మరోచోట చినుకు కూడా సరిగ్గా పడలేదు. ఒక్క చెట్టు నీడతో అడవి చల్లబడుతుందా అన్న తీరులో కొన్ని ప్రాంతాల్లో పడిన వాన రాష్ట్రం మొత్తం లోటును పూడ్చలేకపోయింది. 2023లో తెలంగాణలో 861 మి.మీ. వర్షం పడింది. అది సాధారణం కంటే 17 శాతం ఎక్కువ. ఇప్పుడు మాత్రం సాధారణ వర్షపాతం కంటే 17 శాతం లోటు నమోదైంది. రెండేళ్లలోనే వాన లెక్క తలకిందులైంది.

### ▪ ప్రాజెక్టుల్లో నీటి లెక్క

ఇక అసలు చిక్కు నీళ్ల దగ్గర మొదలవుతుంది. సెప్టెంబర్ 30 నాటికి కృష్ణా, గోదావరి పరిధిలోని తెలంగాణ రిజర్వాయర్లలో కలిపి సుమారు 503 టీఎంసీల నీరు ఉంది. గత ఏడాది ఇదే సమయానికి ఈ నిల్వ 835 టీఎంసీలకు పైగా ఉంది. అంటే ఏడాదిలో దాదాపు 331 టీఎంసీల తేడా కనిపిస్తోంది. కృష్ణా బేసిన్‌లో ఈసారి 323 టీఎంసీలకు పైగా నీరు ఉంది. గత ఏడాది ఇదే సమయానికి 583 టీఎంసీలకు పైగా ఉంది. గోదావరి బేసిన్‌లోనూ ఈసారి సుమారు 180 టీఎంసీలు ఉంటే.. గత ఏడాది 252 టీఎంసీలకు పైగా నిల్వ ఉంది. శ్రీశైలం, నాగార్జునసాగర్ లెక్కలు చూస్తే నీటి కొరత మరింత స్పష్టంగా కనిపిస్తోంది. శ్రీశైలంలో గతేడాది 153.56 టీఎంసీలు ఉంటే.. ఈసారి 61.65 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. నాగార్జునసాగర్‌లో గతేడాది 174.25 టీఎంసీలు ఉంటే.. ఈసారి 44.89 టీఎంసీలకు పడిపోయింది.

### ▪ చెరువులు నిండక బోర్లపై భారం

తెలంగాణలో దాదాపు 44 వేల చెరువులు ఉన్నాయి. వాటిలో దాదాపు 40 శాతం చెరువులు పావు వంతు కూడా నిండలేదని ప్రభుత్వం తెలిపింది. చెరువు నిండితే బోరుకు ఊపిరి. చెరువు ఎండితే పల్లెకు కష్టం. చెరువు నిండితే ఊరు నిండినట్టే అనే పాత మాట ఇప్పుడు మళ్లీ గుర్తుకొస్తోంది. చెరువుల్లో నీరు లేకపోతే భూగర్భ జలాలు కూడా పెరగవు. సెప్టెంబర్ చివరి నాటికి రాష్ట్రంలో భూగర్భ జలాల సగటు లోతు 11.24 మీటర్లకు చేరింది. నెల మొదట్లో అది 7.52 మీటర్లుగా ఉంది. అంటే నెల రోజుల్లోనే నీటి మట్టం గణనీయంగా దిగింది. బోరు లోతు పెరిగితే మోటారు ఖర్చు పెరుగుతుంది. డీజిల్‌తో నీళ్లు తోడితే రైతు ఖర్చు మరింత పెరుగుతుంది. వాన కోసం ఆకాశం వైపు, నీళ్ల కోసం బోరు వైపు చూస్తున్న పరిస్థితి ఏర్పడింది.

### ▪ సాగు నీళ్లేవి?

ఈ ఏడాది ఖరీఫ్‌లో సుమారు 123.74 లక్షల ఎకరాల్లో సాగు జరిగింది. గత ఏడాది ఇదే సమయంలో 139.29 లక్షల ఎకరాల్లో సాగు జరిగింది. అంటే దాదాపు 15.55 లక్షల ఎకరాలు తగ్గాయి. వరి సాగు కూడా గత ఏడాదితో పోలిస్తే దాదాపు 18 శాతం తగ్గింది. నీరు పుష్కలంగా ఉండే పంటల నుంచి తక్కువ నీటితో పండే పంటల వైపు వెళ్లాలని రైతులకు సూచిస్తున్నారు. రైతు పరిస్థితి మాత్రం లెక్కల్లో కనిపించినంత తేలిక కాదు. విత్తనం వేసి పంట పెంచాడు. మధ్యలో వాన ముఖం చాటేస్తే పెట్టుబడి పోతుంది. బోరు నీటితో కాపాడాలంటే మరో ఖర్చు. నీరు అందకపోతే దిగుబడి తగ్గుతుంది. పంట చేతికి రాకపోతే రైతు చేతిలో మిగిలేది అప్పే.

### ▪ తాగునీటి టెన్షన్ మొదలవుతుందా?

ఇక తాగునీటి లెక్క కూడా ఇప్పుడు కీలకంగా మారింది. హైదరాబాద్‌కు నీరు అందించే సింగూర్ వంటి వనరులపై ఒత్తిడి పెరుగుతోంది. సరఫరా కొనసాగుతున్నా రాబోయే నెలల్లో నిల్వలు తగ్గితే ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. అంటే సమస్య రైతు పొలంలోనే కాదు. ఇంటి కుండ దగ్గర కూడా ఉంది. సాగుకు నీళ్లు కావాలి. పల్లెకు తాగునీరు కావాలి. పట్టణాలకు నీరు కావాలి. నీరు తగ్గినప్పుడు ముందు ఎవరి అవసరం తీరాలి అన్నదే అసలు సవాల్.

### ▪ సర్కార్ ముందున్న పరీక్ష

ఇందుకే ప్రభుత్వం ఇప్పుడు ఆల్‌పార్టీ సమావేశానికి సిద్ధమవుతోంది. ఎల్‌నినో ప్రభావం, వర్షాల లోటు, కరువు పరిస్థితులపై అన్ని పార్టీల సలహాలు తీసుకోనుంది. కేబినెట్ సబ్‌కమిటీ కూడా పరిస్థితిని అధ్యయనం చేయనుంది. కానీ పల్లెకు కావాల్సింది సమావేశాలు కాదు. నీళ్లు. రైతుకు కావాల్సింది మాటలు కాదు. పంటకు నీరు. ఇంటికి కుళాయి వస్తుందన్న నమ్మకం కావాలి. బోరు ఎండిపోతుందేమో అన్న భయం పోవాలి. ముందు జాగ్రత్తే మేలు అన్న తీరులో ఇప్పుడు నీటి లెక్క ముందే వేసుకోవాల్సిన సమయం. వానాకాలం ముగిసింది. రిజర్వాయర్లలో నీళ్లు గత ఏడాదికంటే చాలా తక్కువగా ఉన్నాయి. చెరువుల్లో నిల్వలు తగ్గాయి. భూగర్భ జలాలు దిగుతున్నాయి. సాగు విస్తీర్ణం తగ్గింది. వాన తగ్గింది. నీళ్లు తగ్గాయి. ఇప్పుడు ప్రభుత్వానికి అసలు పరీక్ష మొదలైంది. తెలంగాణలో కరువు తలుపు తడుతోందా అన్న ప్రశ్నకు లెక్కలు మాత్రం గట్టిగానే హెచ్చరిస్తున్నాయి.

## రాహుల్ గాంధీకి హరీష్ లేఖ

మొదటిపేజీ తరువాయి

ఏఐసీసీ నేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు లేఖ రాశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ అంశానికి సంబంధించి రాహుల్ గాంధీకి హరీష్ లేఖ రాశారు. ఈ ప్రైవేటీకరణ అంశంపై రాహుల్ వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. టీజీ-ట్రాన్స్‌కో, టీజీ-జెన్‌కో, సింగరేణి, డిస్కంల ప్రైవేటీకరణకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలన్నారు. కాంగ్రెస్ జాతీయ విధానం ఢిల్లీలో ఒకలా.. తెలంగాణలో మరోలా ఎందుకు? అని ప్రశ్నించారు హరీష్, కాంగ్రెస్ మేనిఫెస్టో, రాయ్‌పూర్ ఆర్థిక తీర్మానాలను తెలంగాణ ప్రభుత్వం పాటిస్తుందా? స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు నిర్మించిన ప్రజా ఆస్తులను రేవంత్ ప్రైవేటీకరించడం దుర్మార్గమన్నారు.

## ముంబయి--బెంగళూరుకు మరో వందేభారత్ స్లీపర్

మొదటిపేజీ తరువాయి

ముంబయి- బెంగళూరు వందేభారత్ స్లీపర్ రైలు వారానికి ఆరు రోజులు నడవనుంది. బెంగళూరు నుంచి సోమవారం మినహా, ముంబయి నుంచి మంగళవారం మినహా ఈ రైలు ప్రయాణికులకు సేవలందించనుంది. ప్రతి రోజూ రాత్రి 10 గంటలకు బెంగళూరులో బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 1.50 గంటలకు ముంబయి చేరుకుంటుంది. ముంబయి నుంచి రాత్రి 10.30 గంటలకు బయల్దేరే ఈ స్లీపర్ రైలు మరుసటి రోజు మధ్యాహ్నం 2.50 గంటలకు బెంగళూరు చేరుతుంది. మొత్తం 16 గంటల సమయం పడుతుంది.

**ఆగే స్టేషన్లు ఇవే:** బెంగళూరు -ముంబయి వందేభారత్ స్లీపర్ రైలు మార్గమధ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, గుంతకల్లు స్టేషన్లలో ఆగుతుంది. వీటితో పాటు రాయచూర్, కలబురగి, సోలాపూర్, పుణె, కల్యాణ్ స్టేషన్లలో హాల్ట్ ఉంటుంది. ప్రస్తుతం ముంబయి- బెంగళూరు నగరాల మధ్య ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్ నడుస్తుండగా.. దాదాపు 22 గంటల ప్రయాణ సమయం పడుతోంది. పశ్చిమ బెంగాల్‌లోని హావ్‌డా-అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య తొలి వందేభారత్ స్లీపర్ రైలు ఈ ఏడాది జనవరిలో అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే.

## ఖైరతాబాద్‌లో వందశాతం మేమే గెలుస్తాం..

మొదటిపేజీ తరువాయి

తలసాని. అక్కడ ఎమ్మెల్యేపై అనర్హత వేటు పడిన సందర్భంలో ఓటర్లు కూడా ప్రతిపక్ష పార్టీ పట్టం కడతారన్నారు. ఖైరతాబాద్ నియోజవర్గం అనేది ప్రత్యేకమైన నియోజకవర్గమన్నారు తలసాని. మీడియాతో చిట్‌చాట్‌లో భాగంగా తలసాని మాట్లాడుతూ.. సీఎం రేవంత్ సిరిసిల్ల పర్యటన ద్వారా ప్రభుత్వంపై చాలా వ్యతిరేకత వచ్చిందన్నారు.
'సీఎం రేవంత్ సిరిసిల్ల పోయాడు.. సిద్దిపేట పోత అంటున్నాడు.. తర్వాత మేము కొడంగల్‌లో సభ పెడతాం. రానున్న రోజుల్లో కరెంట్ కోతలు తీవ్రంగా రానున్నాయి.దేశ రాజకీయాల్లో సెంటిమెంట్ చాలా పని చేస్తోంది. మొన్న మాక్ అసెంబ్లీ పెడితే ఏం జరిగింది చూశాం. మాజీ ముఖ్యమంత్రి ఇంటి మీదకు భూ సర్వే కు పంపిస్తారా?, కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి ఎంపీలు వెళతారా?' అని ప్రశ్నించారు.

## ధైర్యసాహసాలను తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అభినందించారు.

మొదటిపేజీ తరువాయి

**శుక్రవారం లోక్‌భవన్‌లో మాట్లాడుతూ..**
విమానం ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్న క్షణాల్లోనూ కెప్టెన్ అప్రమత్తత, సమయస్ఫూర్తితో వ్యవహరించారని గవర్నర్ పేర్కొన్నారు. కేవలం 30 సెకన్లు ఆలస్యమైనా పరిస్థితి మరింత విషమంగా మారేదన్నారు. అసాధ్యమనుకున్న పరిస్థితిని తన ధైర్యంతో సాధ్యంగా మార్చి ప్రయాణికుల ప్రాణాలను కాపాడారని ప్రశంసించారు.
కెప్టెన్ స్మిత్ మచ్చర్ చూపిన తెగువ, మానవతా దృక్పథం భారతదేశానికి గర్వకారణమని గవర్నర్ అన్నారు. ఆయన కుటుంబ సభ్యులను అభినందిస్తూ.. కెప్టెన్ సంపూర్ణ ఆరోగ్యంతో మరింత కాలం సేవలందించాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుకుంటున్న ప్రజలు

మొదటిపేజీ తరువాయి

అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. వారసత్వ రాజకీయాలకు మహాత్మా గాంధీ వ్యతిరేకమని, గాంధీ అసలైన వారసుడు ప్రధాని నరేంద్ర మోదీ, భాజపానే అన్నారు. ప్రస్తుతం ఉన్న ఇటలీ నేషనల్ కాంగ్రెస్ డూప్లికేట్ గాంధీ కుటుంబానిదేనని విమర్శించారు. రాబోయే రోజుల్లో గాంధీ వారసులుగా తెలంగాణ రాష్ట్రంలో రామరాజ్యం తీసుకొస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్ల పేరుతో హిందువులను చీల్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఖైరతాబాద్‌లో 32 వేల మంది ముస్లింలు ఉంటే కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందని ఆ పార్టీ నాయకులంటున్నారని, 2 లక్షల పైగా హిందువుల ఓట్లు ఉన్నాయనే విషయాన్ని మర్చిపోతున్నారన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే అభివృద్ధి సాకారం అవుతుందన్నారు.

## సంతోషీమాత ఆలయంపై దాడి.. బీజేపీ రాష్ట్ర చీఫ్ ఫైర్

మొదటిపేజీ తరువాయి

పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలి. నిందితులకు మతిస్థిమితం లేదంటూ కేసులను పక్కదారి పట్టించొద్దు' పోలీసులను హెచ్చరించారు.నిజంగా మతిస్థిమితం లేకపోతే ఆలయాలనే ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారో తేల్చాలన్నారు. ఆలయాల భద్రతపై ప్రభుత్వం మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, అన్ని ఆలయాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, సీసీటీవీ నిఘా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వెంటనే బాధ్యునిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## 'నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దు'

విజయ ఆయిల్ ఉత్పత్తులు తెలంగాణకే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా అందుబాటులోకి రావాలని మంత్రి తుమ్మల అన్నారు. ఇతర రాష్ట్రాల్లోనూ విజయ్ బ్రాండ్‌కు మంచి మార్కెట్‌ను సృష్టించి, విజయ బ్రాండ్‌ను జాతీయ స్థాయి బ్రాండ్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. విజయ ఆయిల్ ఉత్పత్తుల తయారీ, పంపిణీ, విక్రయ వ్యవస్థను మరింత బలోపేతం చేసి రాష్ట్రంలోని ప్రతి మారుమూల ప్రాంత వినియోగదారుడికి ఉత్పత్తులు సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఆయిల్‌పామ్ సాగుకు తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయని మంత్రి తుమ్మల తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు మూడున్నర లక్షల ఆయిల్‌పామ్ సాగు అవుతుందని, రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును 10 లక్షల ఎకరాలకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ప్రతి ఉమ్మడి జిల్లాలో కనీసం లక్ష ఎకరాల మేర ఆయిల్‌పామ్ సాగు విస్తరించాలని ఆకాంక్షించారు.

ఆయిల్‌పామ్ దీర్ఘకాలిక పంట అయినందున రైతులకు స్థిరమైన ఆదాయం కల్పించే విధంగా మార్కెట్ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. రైతులు పండించిన ఆయిల్‌పామ్ గెలలను సేకరణ కేంద్రాల ద్వారా ఫ్యాక్టరీలకు తరలించి, సకాలంలో క్రషింగ్ చేసి రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమ చేసే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటికే పలు ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని తెలిపారు.

ఆయిల్‌పామ్ సాగుకు అవసరమైన మొక్కలు, డ్రిప్ సకాలంలో రైతులకు అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లాలో భూగర్భ జలాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని డ్రిప్ ఇరిగేషన్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. చిన్న, సన్నకారు రైతులకు కూడా డ్రిప్ సదుపాయం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఆయిల్‌పామ్ దిగుమతులపై విధిస్తున్న దిగుమతి సుంకం విషయంలో కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలని మంత్రి తుమ్మల కోరారు. దేశంలో వంటనూనెల అవసరాలను తీర్చే సామర్థ్యం తెలంగాణ రైతులకు ఉందని, రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును మరింత విస్తరిస్తే దేశానికి అవసరమైన వంటనూనెల ఉత్పత్తిలో తెలంగాణ కీలక పాత్ర పోషించగలదని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లభించే విధంగా దిగుమతి విధానాలను రూపొందించాలని కోరారు.

ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో భూగర్భ జలాలపై ఆధారపడి వరి సాగు చేయడం పట్ల జాగ్రత్త వహించాలని, రబీ సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో పండే పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని అన్నారు.

భూగర్భ జలాలను సంరక్షించేందుకు ఫామ్‌పాండ్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్నామని మంత్రి తెలిపారు. వర్షపు నీటిని ఫామ్‌పాండ్లలోకి మళ్లించడం ద్వారా భూగర్భ జలాల రీచార్జ్‌కు అవకాశం ఉంటుందని చెప్పారు. రైతులు నీటి సంరక్షణ చర్యలను చేపట్టి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వ్యవసాయాన్ని కొనసాగించాలని సూచించారు.

రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. రైతులు పండించిన పంటకు మార్కెట్, ప్రాసెసింగ్, విక్రయ సదుపాయాలు కల్పించే విధంగా వ్యవస్థలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ఆయిల్‌పామ్ రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, తెలంగాణను దేశంలోనే ప్రధాన ఆయిల్‌పామ్ ఉత్పత్తి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు కొనసాగుతాయని మంత్రి పేర్కొన్నారు.

విజయ్ బ్రాండ్‌పై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని కాపాడుకుంటూ నాణ్యమైన ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావాలని, విజయ ఉత్పత్తులను రాష్ట్ర సరిహద్దులు దాటి దేశవ్యాప్తంగా విస్తరించాలని మంత్రి తుమ్మల సూచించారు.

ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, ఆయిల్ ఫెడ్ ఎండీ యాస్మిన్ బాషా, రిటైర్డ్ ఐ.పి.ఎస్ శ్రీనివాస్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

## పులి కోసం 14 ఏళ్ల ఎదురుచూపులు.. కవ్వాల్ టైగర్ జోన్‌పై ఎందుకు రగడ?

మొదటిపేజీ తరువాయి

పులుల సంరక్షణ పేరుతో తమపై ఆంక్షలు విధిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ జన్నారం ప్రాంతంలో నిరసనలు, దీక్షలు, బంద్‌లు చేపడుతున్నారు.
పులి కోసం 14 ఏళ్ల ఎదురుచూపులు.. కవ్వాల్ టైగర్ జోన్‌పై ఎందుకు రగడ?
తెలంగాణలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్ మరోసారి వార్తల్లోకి వచ్చింది. పులుల సంరక్షణ కోసం టైగర్ జోన్ ఏర్పాటు చేసి ఏళ్లు గడుస్తున్నా.. ఆశించిన స్థాయిలో పులుల సంచారం కనిపించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అటవీశాఖ మాత్రం కవ్వాల్‌ను పులులకు అనువైన ఆవాసంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెబుతోంది. దీంతో టైగర్ జోన్‌పై స్థానికులు, అటవీశాఖ మధ్య విభేదాలు ముదురుతున్నాయి.

### 2012లో టైగర్ జోన్ ఏర్పాటు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని జన్నారం కేంద్రంగా 2012లో కవ్వాల్ టైగర్ జోన్ ఏర్పాటు చేశారు. మొత్తం 892 చదరపు కిలోమీటర్ల కోర్ ఏరియా, 1,119 చదరపు కిలోమీటర్ల బఫర్ ఏరియాతో టైగర్ రిజర్వ్‌ను ప్రకటించారు. పులులకు అనువైన ఆవాసాన్ని సిద్ధం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పలు సంరక్షణ చర్యలు చేపట్టారు. అడవిలో వన్యప్రాణులకు ఆహారం, నీరు అందుబాటులో ఉండేలా గడ్డి క్షేత్రాలు, నీటి కుంటలు, చెక్‌డ్యాంలను ఏర్పాటు చేశారు.

### పులి కోసం.. వన్యప్రాణులకు ఆహారం, నీటి వసతులు

పులులకు ప్రధాన ఆహారంగా ఉండే శాఖాహార వన్యప్రాణుల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టారు. అడవిలో పచ్చిక బయళ్లను అభివృద్ధి చేయడంతో పాటు నీటి వనరులను పెంచారు. అటవీ భూముల చుట్టూ కందకాలు కూడా ఏర్పాటు చేశారు. టైగర్ రిజర్వ్ పరిధిలోని గ్రామాల పునరావాసంలో భాగంగా మైసంపేట, రాంపూర్ గ్రామాలను కొత్తమద్దిపడగకు తరలించినట్లు అధికారులు చెబుతున్నారు. ఇన్ని చర్యలు చేపట్టినా.. కవ్వాల్‌లో ఆశించిన స్థాయిలో పులుల సంచారం లేకపోవడంపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

### 'పులి లేనప్పుడు ఆంక్షలు ఎందుకు?'

టైగర్ జోన్ ఏర్పాటై దశాబ్దానికి పైగా గడిచినా తమ ప్రాంతంలో పులుల జాడ కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు. అలాంటప్పుడు పులుల సంరక్షణ పేరుతో తమపై ఆంక్షలు విధించడం, అభివృద్ధి పనులకు ఇబ్బందులు కలిగించడం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. కవ్వాల్ ప్రాంతం పులుల ఆవాసానికి అనువైనది కాదని కొందరు స్థానికులు వాదిస్తున్నారు. పులుల పేరుతో గత కొన్నేళ్లుగా జన్నారం మండల అభివృద్ధి నిలిచిపోయిందని ఆరోపిస్తున్నారు. టైగర్ జోన్‌ను వ్యతిరేకిస్తూ స్థానికులు దీక్షలు, నిరసనలు, బంద్‌లు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జన్నారం పట్టణ బంద్ కూడా చేపట్టారు.

### మానవ సంచారమే సమస్య అంటున్న అటవీశాఖ

మరోవైపు అటవీశాఖ మాత్రం స్థానికుల వాదనతో విభేదిస్తోంది. కవ్వాల్‌లో పులులు సంచరించకపోవడానికి పలు పర్యావరణ, మానవ జోక్య కారణాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా అడవిలో మానవ సంచారం పెరగడం, వాహనాల రాకపోకలు, నిరంతర అలజడి వంటి అంశాలు పులుల సంచారాన్ని ప్రభావితం చేస్తున్నాయని అధికారులు వివరిస్తున్నారు. ఇందులో భాగంగా గతంలో టైగర్ జోన్ పరిధిలో రాత్రివేళ రాకపోకలను నియంత్రించాలని అధికారులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో ఆ నిర్ణయం వెనక్కి తీసుకున్నారు.

కవ్వాల్‌లో పులుల సంఖ్యను పెంచేందుకు మహారాష్ట్రలోని తడోబా ప్రాంతం నుంచి పులులను తరలించే ప్రతిపాదనపై అధికారులు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. పులులను కవ్వాల్‌కు తీసుకొచ్చి వాటికి అనువైన ఆవాసాన్ని కల్పించాలన్నది అటవీశాఖ ఉద్దేశంగా ఉంది. అయితే ఈ ప్రతిపాదనపై స్థానికుల స్పందన ఎలా ఉంటుందన్నది కీలకంగా మారింది.

### టైగర్ జోన్ కొనసాగుతుందా?

ఒకవైపు పులుల సంరక్షణ కోసం టైగర్ జోన్ కొనసాగించాలన్నది అటవీశాఖ వైఖరి. మరోవైపు పులుల జాడే లేని ప్రాంతంలో టైగర్ జోన్ పేరుతో తమపై ఆంక్షలు విధించొద్దంటూ స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే నిరసనలు తీవ్రతరం కావడంతో కవ్వాల్ టైగర్ జోన్ భవిష్యత్తుపై చర్చ మొదలైంది. పులుల సంరక్షణ, అటవీ పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానికుల జీవనోపాధి, అభివృద్ధి అవసరాలను ఎలా సమన్వయం చేస్తారన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.

## ఆర్టీసీ--మెట్రో కామన్ పాస్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

ఈ సమస్యను తగ్గించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఆర్టీసీ,మెట్రో కామన్ పాస్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వివరించారు.

### ♦ కామన్ పాస్‌లోకి ఆటో సేవలు

భవిష్యత్తులో ఆటో రిక్షా సేవలను కూడా కామన్ పాస్ పరిధిలోకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నామని సంజయ్ జాజు తెలిపారు. ఆర్టీసీ, హైదరాబాద్ మెట్రో సేవలను మరింత విస్తరించి, సమన్వయంతో పనిచేసేలా చర్యలు చేపడతామని చెప్పారు. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి, నగరంలో ట్రాఫిక్ రద్దీ, కాలుష్యాన్ని నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

### ♦ మీ-సేవ ద్వారా కామన్ పాస్

2011లో ప్రారంభమైన మీ-సేవ కేంద్రాల ద్వారా ప్రస్తుతం దాదాపు 400 రకాల సేవలను అందిస్తున్నామని సీఎస్ తెలిపారు. ఇకపై మీ-సేవ కేంద్రాల ద్వారా కూడా మెట్రో,ఆర్టీసీ కామన్ పాస్‌లను జారీ చేసే సదుపాయం కల్పించనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నగర ప్రజలకు ప్రజా రవాణా మరింత సులభంగా, అందుబాటులో ఉండేలా ఆర్టీసీ, మెట్రో రైల్ సంస్థలు సమన్వయంతో ముందుకు సాగుతాయని సంజయ్ జాజు తెలిపారు.

## ప్రయాణికులకు బిగ్ షాక్.. తెలంగాణలో పెరిగిన ఆటో ఛార్జీలు

మొదటిపేజీ తరువాయి

ఆటోలో ప్రయాణం ప్రారంభించిన తొలి 1.6 కిలోమీటర్లకు గాను కనీస ఛార్జీని రూ.30గా ప్రభుత్వం నిర్ణయించింది. తొలి 1.6 కిలోమీటర్ల తర్వాత ప్రయాణించే ప్రతి అదనపు కిలోమీటర్‌కు రూ.14 చొప్పున వసూలు చేయనున్నారు. ప్రయాణ సమయంలో ట్రాఫిక్ లేదా ఇతర కారణాల వల్ల ఆటో ఆగి ఉన్నప్పుడు నిమిషానికి 75 పైసల చొప్పున వెయిటింగ్ ఛార్జీని ఖరారు చేశారు. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ప్రయాణించే ప్రయాణికులు సాధారణ ఛార్జీపై అదనంగా 50 శాతం అదనపు ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది.

### లగేజీ నిబంధనలు ఇవే

ఆటోలో ప్రయాణిం చేటప్పుడు వెంట ఉండే లగేజీకి సంబంధించి ప్రభుత్వం ప్రత్యేక నిబంధనలను పొందుపరిచింది. ప్రయాణికుడు తన వెంట సాధారణంగా ఉండే బ్రీఫ్‌కేస్, హ్యాండ్ బ్యాగ్‌లను ఉచితంగా తీసుకెళ్లవచ్చు. వీటి మినహా ఇతర పెద్ద ప్యాకేజీలు, లగేజీ ఉంటే వాటికి కిలోమీటరుకు 50 పైసల చొప్పున అదనపు ఛార్జీ వర్తిస్తుంది.ఆటోలో తీసుకెళ్లే లగేజీ గరిష్ఠ పరిమితిని 100 కిలోలుగా పరిమితం చేశారు.

### డిజిటల్ మీటర్ల సవరణకు గడువు

ప్రభుత్వం ఖరారు చేసిన ఈ కొత్త ఛార్జీలకు అనుగుణంగా ఆటోల్లోని డిజిటల్ మీటర్లను సవరించు కోవడానికి ఆటో డ్రైవర్లు,యజమానులకు మూడు నెలల గడువు ఇచ్చారు. అలాగే ప్రయాణికులకు పాత, కొత్త ఛార్జీల వివరాలు స్పష్టంగా తెలిసేలా ఆటోల్లో విధిగా ఫేర్ కార్డులను ప్రదర్శించాలని అధికారులు స్పష్టం చేశారు.

## జాతిపిత మహాత్మాగాంధీ హింసకు పాల్పడకుండా, శాంతి మార్గంలో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని మన దేశం నుండి తరిమికొట్టారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.







**హైద్రాబాద్ , త్రినెట్ న్యూస్, అక్టోబర్,2.**

జాతిపిత మహాత్మాగాంధీ హింసకు పాల్పడకుండా, శాంతి మార్గంలో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని మన దేశం నుండి తరిమికొట్టారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. మహాత్మా గాంధీ 157 వ జయంతి ని పురస్కరించుకుని శుక్రవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సికింద్రాబాద్ లోని ఎమ్ జి రోడ్డులో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పూలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ జీవితం మనందరికీ ఎంతో ఆదర్శప్రాయమైనదన్నారు.

గాంధీజీ మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి 'సత్యం', 'అహింస' అనే రెండు బలమైన ఆయుధాలను ఎంచుకున్నారని చెప్పారు. మహాత్మా గాంధీ ఆశయాలైన సత్యం, అహింస, శాంతి మార్గాలను మన జీవితంలో పాటించడమే మనం ఆయనకు అందించే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో కవాడిగూడా సర్కిల్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ పుష్పలత, హార్టికల్చర్ అధికారి రాజిరెడ్డి, మాజీ కార్పొరేటర్ లు అత్తిలి మల్లికార్జున్ గౌడ్, అత్తిలి అరుణ గౌడ్, టి.మహేశ్వరి, కిరణ్మయి, డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, శ్రీనివాస్ గౌడ్, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, తలసాని ధర్మేందర్ యాదవ్, కిషోర్, ఆంజనేయులు, నార్ల దీపక్ గుప్త, గణేష్, సతీష్, శేఖర్, ఆరీఫ్, ప్రేమ్, చంద్రప్రకాష్, జయరాజ్, అబ్బాస్, రాజు, విఠల్, అడ్డు తదితరులు ఉన్నారు.

**గాంధీ హాస్పిటల్ వద్ద**

జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతిని గాంధీ హాస్పిటల్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరై గాంధీ విగ్రహం వద్ద పూలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుర్మ హేమలత, పద్మారావు నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, లక్ష్మీపతి, అంబులెన్స్ సురేష్, కొత్తూరు వెంకట్, వెంకటరమణ, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, అంబికా, కౌసల్య, దుర్గ తదితరులు ఉన్నారు.

# జాతిపితకు ఘననివాళి











**హైదరాబాద్, త్రినెట్ న్యూస్, అక్టోబర్ 02**

: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా లంగర్ హౌస్ బాపూ ఘాట్ లో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాపూ ఘాట్ లో డిజిటల్ మ్యూజియాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అజరుద్దీన్ , ఎంపీ వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ సలహాదారు వి హనుమంత రావు, ప్రభుత్వ విప్ లు అద్దంకి దయాకర్, రామచంద్ర నాయక్ , ఎంఎల్ఏలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హాలియాలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**



హాలియా: హాలియా గ్రేటర్ వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హాలియా ప్రధాన కూడలిలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా గాంధీజీ స్వాతంత్ర్య ఉద్యమంలో చేసిన పోరాటాలు, సమాజంలో ఆయన చేపట్టిన సంస్కరణలు, అహింసా మార్గంలో దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు.జయంతిని పురస్కరించుకుని వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ సభ్యులు అరటిపండ్లు, పాలు, బ్రెడ్ పంపిణీ చేసి సేవా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో హాలియా గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షులు కేశ శేఖర్, కార్యదర్శి అంకిశెట్టి రమేష్, కోశాధికారి చిట్టిప్రోలు సురేందర్, జోన్ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు, రీజియన్ చైర్మన్ గందే మహేష్, జిల్లా ఇన్‌చార్జి బచ్చు సతీష్, అంతర్జాతీయ కార్యక్రమాల సమన్వయకర్త కొండూరు శోభన్ బాబు, పాంపాటి వెంకటేశం, వనిత క్లబ్ అధ్యక్షురాలు నిర్మలాదేవి, కార్యదర్శి నీలా ఉష, కోశాధికారి నీలా పద్మ, రీజియన్ కార్యదర్శి కుక్కడపు ఝాన్సీ లక్ష్మి, వనిత క్లబ్, వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఐఏసీలో మొక్కలు నాటిన కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్

## మనసు పరిశుభ్రంగా ఉన్నప్పుడే నిజమైన స్వచ్ఛత

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 (త్రినెట్ న్యూస్):**



ప్రత్యేక ప్రచారం--6, 'స్వచ్ఛతా హీ సేవ--2026'లో భాగంగా కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని వసంత్‌కుంజ్ ఇండియా ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ (ఐఐఏసీ) ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని 'ఏక్ పేడ్ మా కే నామ్' నినాదంతో అక్టోబర్ 1న చేపట్టిన ఈ కార్యక్రమానికి కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) అర్జున్ రామ్ మేఘ్వాల్ నాయకత్వం వహించారు.

శాసన విభాగం, న్యాయ వ్యవహారాల శాఖ కార్యదర్శి, ఐఐఏసీ చైర్‌పర్సన్ డాక్టర్ రాజీవ్ మణి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా అర్జున్ రామ్ మేఘ్వాల్ మాట్లాడుతూ.. వీధులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రంగా ఉంచడంతోనే పరిశుభ్రత పూర్తికాదని, స్వచ్ఛమైన మనసు, మంచి ఆలోచనలు, సమాజం పట్ల బాధ్యతతోనే నిజమైన పరిశుభ్రత ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. 'స్వచ్ఛతా హీ సేవ' ప్రజా ఉద్యమమని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

మహాత్మా గాంధీ 1917లో చంపారన్‌లో చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలను మంత్రి గుర్తుచేశారు. పరిశుభ్రత, క్రమశిక్షణ, సేవాభావం స్వతంత్ర, స్వావలంబనభారతదేశంపైగాంధీజీ దార్శనికతలో అంతర్భాగమని తెలిపారు. చంపారన్ ఉద్యమం మనకు నేర్పిన పాఠం నేటికీ ప్రాసంగికమని, స్వచ్ఛత అనేది కేవలం ప్రచారం మాత్రమే కాకుండా పరస్పర సహకారం, సమష్టి బాధ్యతతో కూడిన మహోన్నత లక్ష్యమని వివరించారు.

అందరి సమష్టి కృషితో ఐఐఏసీ ప్రపంచస్థాయి సమర్థవంతమైన, విశ్వసనీయ మధ్యవర్తిత్వ కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని మంత్రి విశ్వాసంవ్యక్తం చేశారు పారదర్శకత, క్రమశిక్షణ, సేవాభావాన్ని ఈ సంస్థ ప్రతిబింబించాలని సూచించారు.డాక్టర్ రాజీవ్ మణి మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత, మానసిక పరిశుభ్రత ఒకదానితో మరొకటి ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు. సంస్థలు స్థిరమైన పర్యావరణ విధానాలను అవలంబిస్తూ స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధనకు తోడ్పడాలని కోరారు. అంతర్జాతీయ మధ్యవర్తిత్వానికి భారత్‌ను ప్రాధాన్య కేంద్రంగా తీర్చిదిద్దడంలో ఐఐఏసీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఐఐఏసీ సీఈఓ నవీన్ కుమార్ సింగ్ అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధికి ఐఐఏసీ కట్టుబడి ఉందనివెల్లడించారు. పరిశుభ్రత కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ పచ్చదనం, స్థిరమైన పర్యావరణాన్ని ప్రోత్సహిస్తామని ప్రతిజ్ఞ చేయడంతో కార్యక్రమం ముగిసింది.

# గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కు సహకరించిన కేంద్రానికి ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు

## ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అందిస్తున్న సహకారాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించిన సీఎం చంద్రబాబు

**రాయలసీమ అభివృద్ధికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలను వివరించిన ముఖ్యమంత్రి**
**అనంత్ అంబానీని ఆంధ్రప్రదేశ్ ముద్దు బిడ్డగా భావిస్తున్నామని వేదిక మీద ప్రకటించిన సీఎం చంద్రబాబు**
**రాయలసీమ పండించిన పండ్ల ఉత్పత్తులను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీకి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



**అమరావతి, త్రినెట్ న్యూస్, అక్టోబర్ 02:**

అన్నమయ్యజిల్లాలోని మదనపల్లెలో రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు గ్లోబల్ హార్టికల్చర్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రిలయెన్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ అనంత్ అంబానీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలన్న గాంధీజీ మాటల్ని నిజం చేస్తూ రాయలసీమలో చారిత్రక కార్యక్రమం ప్రారంభించుంటున్నామని చెప్పారు. ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహకారంతో కరవుసీమను రూ.1 లక్ష కోట్లతో గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ గా తయారు చేస్తున్నామని సీఎం వివరించారు. రిలయన్స్ సంస్థ సహకారంతో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఐఐఎంలో మేనేజ్మెంట్ నిపుణులు తయారవుతారు, ఐఐటీలో సాంకేతిక నిపుణులు తయారవుతారని సీఎం పేర్కొన్నారు.ఐఎస్బీలో పారిశ్రామికవేత్తలోనైపుణ్యాలు పెంచుకుంటారుజ్ ఐఎస్ఏలోవ్యవసాయంలోలీడర్లుతయారవుతారని సీఎం చెప్పుకొచ్చారు. మదనపల్లెలో ఏర్పాటు చేస్తున్న ఐఎస్ఏలో ఉద్యాన రంగానికి కీలకం అవుతుందన్నారు. రైతుల ఆదాయం పెరిగి రాయలసీమరైతులకుప్రయోజనంకలుగుతుందని సీఎం అన్నారు. సీమ దశాదిశా మార్చే గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ ప్రపంచానికే ఫ్రూట్ బౌల్ గా మారుతుందన్నారు. కేంద్ర సహకారంతో రూ.40 వేల కోట్లు, ప్రైవేటు పెట్టుబడులు రూ.60 వేల కోట్ల వ్యయం చేసేలా ప్రణాళికలను రూపొందించినట్లు సీఎం తెలిపారు. ఉమ్మడి ప్రకాశం సహా రాయలసీమలోని మొత్తం 10 జిల్లాల్లో 5,860 గ్రామాలు 201 క్లస్టర్లుగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు.సీమ కష్టాలు తీర్చేలా డ్రిప్ ఇరిగేషన్ లాంటి టెక్నాలజీని అందించామని తెలిపారు. జల సంరక్షణా చర్యలతో భూగర్భజలాలు పెరిగేలా కార్యాచరణ చేపట్టాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆధునిక దేవాలయాలైన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతీ ఎకరాకూ సాగు, తాగునీరు అందిస్తున్నాం అని సీఎం వివరించారు. రూ.3500 కోట్లు వ్యయం చేసి హంద్రీనీవా కాలువ పూర్తి చేసి కుప్పం వరకూ నీళ్లు తీసుకెళ్లాం అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి మార్కాపురానికి, పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి వరకూ నీరు ఇచ్చాం అని వివరించారు.

రూ.35 వేల కోట్లతో 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులు 3 ఏళ్లలో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

తిరుమల శ్రీవారిపై భక్తితో ఈవీ బస్సులు కూడా అనంత్ అంబానీ సమకూర్చారని చెప్పారు. సీడ్ టు షిప్మెంట్ సహా అగ్రిటెక్ లాజిస్టిక్స్, అగ్రి ఇన్ఫ్రా లాంటి విధానాల ద్వారా రైతులకు సహకారం అందిస్తాం అని అన్నారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రైతులకు పూర్తి మద్దతు లభిస్తుందని ఆశాభావం చంద్రబాబు వ్యక్తం చేశారు.

నన్ను ఆంధ్ర బిడ్డగా భావించండి: అనంత్ అంబానీ

ఆంధ్ర భూమి.. సువర్ణ భూమి.. నన్ను ఆంధ్ర బిడ్డగా భావించండి. రాష్ట్రానికి నేనేం చేయగలనో గైడ్ చేయాలి' అని సీఎం చంద్రబాబును రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ అనంత్ అంబానీ (గూఖుత్ చూఎముఅఱ) కోరారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

# 40 ఏళ్లుగా మరసం కొనసాగడం కవుల నిబద్ధతకు నిదర్శనం

## మంజీరా రచయితల సంఘం మహాసభలో మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, త్రినెట్ న్యూస్, అక్టోబర్ 02**

:సంఘాన్ని ఏర్పాటు చేయడం సులువేనని, అయితే ఎన్నో ఒత్తిళ్లను ఎదుర్కొంటూ 40 ఏళ్లుగా మంజీరా రచయితల సంఘం (మరసం) కొనసాగడం అందులోని కవుల నిబద్ధత, నిజాయితీకి నిదర్శనమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి. హరీశ్‌రావు అన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మరసం 40 వసంతాల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

మంజీరా రచయితల సంఘంతో తనకు రెండు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉందని హరీశ్‌రావు తెలిపారు. ప్రభుత్వాల ఒత్తిళ్లు, బెదిరింపులు ఎదురైనా సంస్థ తన ప్రస్థానాన్ని కొనసాగించిందన్నారు.1992 మద్యపాన నిషేధ ఉద్యమం, ఆకలి చావులు, రైతుల ఆత్మహత్యలు, గుట్కా నిషేధం తదితర ప్రజా, సామాజిక సమస్యలపై మరసం పోరాడిందని పేర్కొన్నారు.

**'నాగేటి సాలల్లో నా తెలంగాణ'కు ప్రత్యేక గుర్తింపు**

తెలంగాణ ఉద్యమ తొలినాళ్లలో తెలంగాణ రచయితలు, మేధావులపై ఉన్న చిన్నచూపును నందిని సిద్ధారెడ్డి తెలంగాణ రచయితల వేదిక ద్వారా తిప్పికొట్టారని హరీశ్‌రావు అన్నారు. సిద్ధారెడ్డి రచించిన 'నాగేటి సాలల్లో నా తెలంగాణ' పాట ఉద్యమానికి కొత్త ఊపునిచ్చిందని, అమరులకు నివాళులర్పించే ఆయన పాటలు ఉద్యమంలో కీలక పాత్ర పోషించాయని తెలిపారు. పదవులు, డబ్బు కంటే సిద్ధాంతానికే ప్రాధాన్యం ఇచ్చిన సిద్ధారెడ్డి, తనకు వచ్చిన అవకాశాలను సైతం వదులుకున్నారని పేర్కొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో దేశపతి శ్రీనివాస్, దేవి ప్రసాద్ వంటి వారు కీలకంగా పనిచేశారని హరీశ్‌రావు గుర్తుచేశారు. సకల జనుల సమ్మె వెనుక దేవి ప్రసాద్ వ్యూహం, ప్రధాన కార్యదర్శిగా ఆయన పోషించిన పాత్ర ముఖ్యమైనదన్నారు.

**మంజీరాను జీవనదిగా మార్చాం**

ఉమ్మడి రాష్ట్రంలో మంజీరా నదిపై నీటిని వినియోగించుకునేందుకు అనేక ఆంక్షలు ఉండేవని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం మంజీరాపై అనేక చెక్‌డ్యాంలు నిర్మించడంతో మెదక్ జిల్లాకు సాగునీటి ప్రయోజనం కలిగిందని పేర్కొన్నారు.

తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం సాహిత్య అకాడమీని పునరుద్ధరించి, నందిని సిద్ధారెడ్డిని తొలి చైర్మన్‌గా నియమించిందని హరీశ్‌రావు తెలిపారు. ప్రపంచ తెలుగు మహాసభలను ఘనంగా నిర్వహించామని చెప్పారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సాహిత్య అకాడమీకి చైర్మన్‌ను నియమించలేదని ఆయన విమర్శించారు.

తెలంగాణ రాష్ట్ర పండుగలుగా బతుకమ్మ, బోనాలకు గుర్తింపు లభించిందని, జయశంకర్, సర్వాయి పాపన్న, దొడ్డి కొమురయ్య వంటి మహనీయులకు తగిన గౌరవం దక్కిందని అన్నారు. సుమారు 550 మంది కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

పుస్తక పఠనాన్ని పెంచాలి

డిజిటల్ యుగంలో పిల్లల్లో పుస్తక పఠనం తగ్గిపోతోందని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ప్రభుత్వాలు పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా కవితలు, పుస్తకాలు రూపొందించే పరిస్థితి వచ్చినప్పటికీ.. కవి తన అనుభవం, భావోద్వేగాలతో గుండెల్లోంచి రాసే సాహిత్యానికి ఉన్న జీవత్వం, నిజాయితీకి ఏఐ ప్రత్యామ్నాయం కాదన్నారు.

రాబోయే తరాలకు తెలంగాణ ఉద్యమం, ప్రజా పోరాటాల చరిత్రను అందించడంలో పుస్తకాలు కీలకమని, సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా కవిత, పాటలు ఆయుధాలుగా పనిచేస్తాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. సాహిత్యాన్ని, కవులను ప్రోత్సహించడం అందరి బాధ్యత అని అన్నారు. మంజీరా రచయితల సంఘం అధ్యక్షుడు కే. రంగాచారి అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి, రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె. విరాహత్ అలీ, ప్రముఖ కవి, రచయిత నాళేశ్వరం శంకరం, ప్రముఖ జర్నలిస్టు కె. అంజయ్య, ప్రముఖ కవి అల్లాజిపూర్ కిషన్, ఎన్. భగవాన్ రెడ్డి, జి. తిరుపతిరెడ్డి, తోట అశోక్ తదితర కవులు, రచయితలు పాల్గొన్నారు.

# ప్రజా రవాణా వ్యవస్థను మరింత పటిష్టం –రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,అక్టోబర్ 2 :**

హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత పటిష్టం చేసి ప్రయాణికులకు సౌకర్యవంతంగా చేయడానికి తగుచర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. ? ప్రజాభవన్‌లో శుక్రవారం తెలంగాణ ఆర్టీసీ--మెట్రో రైల్ కామన్ పాస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, నగర ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించేందుకు ఆర్టీసీ, మెట్రో రైల్ కామన్ పాస్ విధానాన్ని ప్రారంభించడం శుభ పరిణామమని అన్నారు.

హైదరాబాద్ లో ప్రజా రవాణా వ్యవస్థను మరింత పటిష్టం చేయడం ద్వారా నగర కాలుష్యాన్ని తగ్గించడం తో పాటు ప్రామాణికమైన జీవనానికి అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మొదటి దశలో మెట్రో రైల్, ఆర్టీసీ బస్సులలో ప్రయాణించేందుకు కామన్ బస్ పాస్ విధానాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. హైదరాబాద్ లో ప్రతీ రోజు దాదాపు 30 లక్షల మంది ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తున్నారని, అదేవిధంగా దాదాపు ఐదు లక్షల మంది మెట్రో రైల్ లలో ప్రయాణం చేస్తున్నారని వెల్లడించారు. ఒక్కో ప్రయాణికుడు ఇంటి



వద్ద నుండి మెట్రో రైల్ స్టేషన్ వరకు, మెట్రో రైల్ స్టేషన్ నుండి తాను పని చేసే కేంద్రం స్టేషన్ కు, అక్కడి నుండి వారు పనిచేసే కేంద్రానికి మూడు విడతలుగా ప్రయాణం చేస్తున్నారని దీనితో అధిక వ్యయ ప్రయాసలకు గురవుతున్నారని అన్నారు. సాంకేతికత ఉపయోగం ద్వారా ఈ మెట్రో- ఆర్టీసీ కామన్ బస్సు పాస్ లను ప్రారంభించామని వెల్లడించారు. ఆటో సర్వీసులను కూడా ఈ కామన్ పాస్ పరిధిలోకి తీసుకు వచ్చే ప్రయత్నాలను చేపట్టామని అన్నారు. రానున్న కాలంలో ఆర్టీసీ, హైదరాబాద్ మెట్రో సర్వీసులను మరింత పటిష్టం చేసి ప్రయాణికులకు సౌకర్యవంతం చేస్తామని పేర్కొన్నారు. 2011 లో ప్రారంభించిన మీ-సేవ కేంద్రాల ద్వారా దాదాపు 400 సేవలను అందచేస్తున్నామని , ఈ మీసేవా కేంద్రాల ద్వారా కూడా మెట్రో రైల్- ఆర్టీసీ కామన్ బస్సు పాస్ లను జారీ చేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ నేతలారా... గాంధీ సంపన్నుడు కాబట్టే రాముడిని కొలిచారా?

## గాంధీ నోట నిత్యం రామ నామమే

**-జీవితాంతం హిందూ సనాతన ధర్మాన్ని ఆచరించిన మహనీయుడు**
**-ముస్లిం ఓట్లతో కాంగ్రెస్ గెలవాలనుకుంటోంది**
**-హిందూ ఓట్లను ఏకం చేస్తాంలి**
**-కేంద్ర మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్..**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 02:**

శ్రీరాముడు డబ్బున్నోళ్ల దేవుడు. బీజేపోళ్లు సంపన్నులు కాబట్టే శ్రీరాముడిని కొలుస్తారని సీఎం, కాంగ్రెస్ నాయకులు అంటున్నారు కదా?...మరి జీవిత పర్యంతం "రామ నామమే జపించిన మహనీయుడు మహాత్మాగాంధీ. ఒంటిపై గోచీ తప్ప నూలు పోగు కూడా లేకుండా కటిక నేలపై నిద్రించిన గాంధీ సంపన్నుడా? అంత గొప్ప మహనీయుడు నిత్యం పూజించే శ్రీరాముడు సంపన్నుల దేవుడా? లేక ప్రజలంతా నిత్యం తలచి కొలిచి ఆచరించాల్సిన ఆరాధ్య దైవమా?..." అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. జమ్మికుంటలో మహాత్మాగాంధీ విగ్రహానికి బండి సంజయ్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదవులను కాంక్షించిన మహనీయుడు గాంధీజీ కుటుంబ వారసత్వ, అవినీతిమయ రాజకీయాలకు పూర్తి వ్యతిరేకమని, ప్రస్తుతమున్న డూప్లికేట్ గాంధీ కుటుంబం మాత్రం అందుకు భిన్నంగా వారసత్వ, అవినీతిమయ రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. గాంధీ హిందుధర్మాన్ని ఆచరించారని, ప్రస్తుతమున్న ఇటలీ నేషనల్ కాంగ్రెస్ మాత్రం... హిందువులను చీల్చేందుకు కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు. అక్టోబర్ 2 అంటే ప్రపంచ ప్రజలందరికీ గుర్తుకొచ్చే ఒకే ఒక్క పేరు మహాత్మాగాంధీ. దేశం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయులను మనం ఎన్నో సందర్భాల్లో గుర్తు చేసుకుంటాం. కానీ గాంధీని ప్రపంచమంతా ఎందుకు గుర్తు పెట్టుకుంటోంది? అసలు ఎవరీ గాంధీ? ఈ తరానికి గాంధీలోని గొప్పతనాన్ని ఎందుకు తెలియజేయాలి కొన్ని రాజకీయ



పార్టీలు ఎవరి రాజకీయ ప్రయోజనాల కోసం వారు గాంధీ పేరును వాడుకుంటూ ఆయన గొప్పతనాన్ని ఎట్లా దిగజారుస్తున్నారో అర్ధం చేసుకోవాల్సిన అవసరం మనందరిపైనా ఉందన్నారు.

తన జీవితం మొత్తం ప్రజల కోసమే ధారపోసిన మహనీయుడు గాంధీజీ. ఒంటిపై నూలు పోగు లేకుండా కటిక నేలపై నిద్రిస్తూ సామాన్యుడి ప్రతిరూపంగా చివరి శ్వాస వరకు జీవించిన మహాత్ముడు. సత్యం, ధర్మం, న్యాయమే ఆయన మార్గం అని కేంద్ర మంత్రి కొనియాడారు. గాంధీజీ బతికినంత కాలం నేను "హిందువుని"...అని గర్వంగా చెప్పిన మహనీయుడు అని ఆయన అన్నారు. ఆ మాట ఎందుకు పదేపదే చెప్పారో తెలుసా? ..... ప్రపంచంలోనే అత్యంత సహనశీలమైనది, ఇతర మతాల్లోని మంచిని కూడా గౌరవంగా స్వీకరించే విశాల హృదయమున్న గొప్ప మతం ఏదైనా ఉందంటే....దటీజ్ హిందూత్వ....దటీజ్ భారతీయ సనాతన ధర్మ.... ఇది నా మాట కాదు... సాక్షాత్తు మహాత్ముడే చెప్పిన అక్షర సత్యమిది అన్నారు. గాంధీ పేరు చెప్పుకుని వేల కోట్లు సంపాదించి స్టార్ హోటల్ సౌకర్యాలను అనుభవిస్తున్న మీరు అసలు మీరు గాంధీ వారసులేనా?... కానే కాదు. మూమ్మాటికీ డూప్లికేట్ గాంధీ వారసులే... ఎందుకంటే ఇటలీ నేషనల్ కాంగ్రెస్ వారసులే మీరంతా... గాంధీ జీ ఏనాడూ కుటుంబ వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించలేదు. అందుకే గాంధీజీ వారసులెవరూ ఈనాడు అధికారంలో లేరు.... మరి మీరు? అంటూ ప్రశ్నించారు.

# గుంటూరు జిల్లాకు స్వచ్ఛతలో రాష్ట్ర, జాతీయ స్థాయి గుర్తింపు కలెక్టర్ సాయికాంత్ వర్మ





**గుంటూరు,ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 02:**

స్వచ్ఛత అనేది కేవలం పారిశుద్ధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి స్వచ్ఛత అవార్డుల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గుంటూరు జిల్లాకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో స్వచ్ఛత అవార్డులు రావడం గర్వకారణమన్నారు. స్వచ్ఛ వాయు కార్యక్రమంలో గుంటూరు నగరానికి దేశవ్యాప్తంగా రెండో స్థానం లభించిందని తెలిపారు. నంబూరు గ్రామ పంచాయతీ, నిడమర్రు పాఠశాల, ఇందిరానగర్ యూపీహెచ్‌సీ, దుగ్గిరాల కాంటినెంటల్ కాఫీ సంస్థ రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపికయ్యాయని వెల్లడించారు. జిల్లా స్థాయిలో మొత్తం 62 మందికి అవార్డులు అందజేశారు.స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, పరిసరాలు, కార్యాలయాల నుంచే ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు.గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ మాట్లాడుతూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడి, పొడి చెత్తను వేరు చేయాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రజలు సహకరించాలని సూచించారు.తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని, వారి కృషిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. పరిశుభ్రతను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో ఎన్.ఎస్.కె. ఖాజావలి, మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ కిషోర్, జడ్పీ సీఈవో జ్యోతిబసు, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అనుబంధం ఆత్మీయత అంతా ఒక బూటకం ఆత్మ తృప్తికై మనుషులు ఆడుకునే నాటకం వింత నాటకం.

**ట్రైనెట్ న్యూస్ శశిమోహన కాంతి కిరణం.**

అనుబంధం, ఆత్మీయత అన్నవి బూటకం అనే మాట వినడానికి కఠినంగా ఉండొచ్చు. కానీ, ఇందులో గొప్ప తార్కికత ఉంది.

వేదాంత సిద్ధాంతం ప్రకారం ఈ జగతి అంతా మాయ ఈ జగాన ఏదీ శాశ్వతం కాదు. మనిషి పుట్టి ,పోయే లోపల మధ్యలో గడిపే జీవన ప్రయాణంలో ఒంటరితనాన్ని తట్టుకోలేక, భద్రత కోసం ,తన భావోద్వేగాలను పంచుకోవడం కోసం ఇతరులపై ఆధారపడతాడు. దీన్నే మనం ప్రేమ ,ఆప్యాయత, అనుబంధం అని భ్రమ పడతాం. ఒంటరిగా ఉండలేక ఒక కుటుంబాన్ని ఏర్పరచుకుంటాడు. బంధుమిత్ర సమూహాన్ని ఏర్పరచుకుంటాడు. ఎప్పుడైతే ఆశలు ఆప్యాయతలు అన్నవి నెరవేరవో , ఆ బంధాలు విడిపోతాయి .అనుబంధాలు తెగిపోతాయి.

దీనిని బట్టి బంధాలు అన్నవి కేవలం "వఃజూవమ్మి– ఁఅశీఅం". అని అర్థమవుతుంది. కాబట్టి బంధాలు అన్నవి బూటకం అని జీవితం పై విరక్తి పెంచుకోకుండా, సత్యాన్ని గ్రహించి, బంధాల వెనుక ఉన్న స్వభావాన్ని అర్థం చేసుకొని ఇతరులపై మితిమీరిన అంచనాలు పెట్టుకోకుండా మోహాన్ని విడనాడి, ఎంతలో ఉండాలో అంతలో ఉంటూ మన కర్తవ్యాన్ని మనం నిర్వహిస్తూ ఉండటమే అత్యవసరం. ఎందుకంటే ఈ నాగరిక సమాజంలో చాలామంది వ్యక్తులు అవతలి వ్యక్తి వల్ల తమకు ఏమి లాభం కలుగుతుందో లెక్కలు వేసుకొని మరీ స్నేహం నటించి, అవసరం తీరిపోయాక పలకరించటానికి కూడా ఇష్టపడటం లేదు సోషల్ మీడియా అనే విప్లవం వచ్చాక మానవ సంబంధాలలోని అసహజత్వం ఇంకా స్పష్టంగా బయటపడుతున్నది. ఈరోజుల్లో ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి వేదికలు వచ్చాక వందల మంది ఫ్రెండ్స్ ఏర్పడుతున్నారు. మనం వీటిల్లో పెట్టిన మెసేజీలు చూసి ఒక్క ముక్కలో స్పందిస్తూ ఉంటారు. నిజంగా ఈ రోజుల్లో ఈ స్పందన కోసం కూడా ఆప్యాయతలు ,అనురాగాలు ప్రదర్శించుకుంటూ ఫోటోలు పెట్టడం తమకంటూ ఒక మంచి ఇమేజిని ఏర్పరచుకోవటం ,తాము ఎంతో భక్తి పరులమని ఎంతో ప్రేమ పూర్వక హృదయం కలవారమని లోకానికి చూపించుకోవడం కోసం ఎక్కువ మంది మీడియాలను కూడా వాడుకుంటున్నారు.

ఇక కుటుంబ వ్యవస్థకు వస్తే కుటుంబం అనేది





ఒకప్పుడు రక్షణ కవచం లాగా ఉండేది .ఆ కుటుంబంలో వ్యక్తుల జోలికి రావాలంటే భయపడేవారు .కానీ నేడు ఆ కుటుంబ వ్యవస్థ అన్నదే లేదు .కుటుంబంలో రక్తసంబంధీకులు,ఒకే కడుపున పుట్టిన తోబుట్టువులు డబ్బు కోసం, లేకపోతే ఆస్తిపాస్తులు కోసం ఒకరినొకరు తిట్టుకోవడం, కొట్టుకోవడం లాంటివి కూడా మనం రోజూ చూస్తూ ఉన్నాం.

మన చుట్టూ వృద్ధాప్యంలో అనాథలవుతున్న తల్లిదండ్రులు ,వారి కోసం ఏర్పడే వృద్ధాశ్రమాలు పెరిగిపోయాయి. పిల్లలను ఎంతో కష్టపడి పెంచి , పెద్ద చేసి వారి ప్రయోజనాల కోసం తమ జీవితాలను ధారబోసిన తల్లిదండ్రులను వారు ముసలివారయ్యాక భారంగా భావించి వదిలివేసే సంస్కృతి బాగా పెరిగిపోయింది. పిల్లల బాధ్యతలు కూడా మోయటం కూడా కష్టమైపోయి, ఒకరు లేదా ఇద్దరు పిల్లలను మాత్రమే కంటూ (కొంతమంది అసలు కనడం కూడా లేదు), ఉన్న వారిని కూడా వసతి ఉంటే వారి కొరకు ఆయాలను నియమించడం లేదా దూరంగా హాస్టల్స్ లో ఉంచి పెంచడం ఇటువంటి నాగరికత బాగా పెరిగిపోయింది. అందుకే పిల్లలలో కూడా ఆ అనుబంధాలు తగ్గిపోయాయి. "జీవితమున సగభాగం నిద్దురకే సరిపోవు మిగిలిన ఆ సగభాగం చిత్తశుద్ధి లేకపోవు "అన్నాడు ఒక కవి .ఇప్పుడైతే మిగిలిన ఆ సగభాగం మీడియాకే అంకితమైపోవు అని చెప్పుకోవాలి.

. ఒక్కోసారి సందేహం వస్తూ ఉంటుంది సాంకేతికత పెరిగిపోయింది. విజ్ఞానం పెరిగిపోయింది. కానీ ఈ పెరుగుతున్న విజ్ఞానం సాంకేతికత పురోభివృద్ధికా, లేక నాశనానికా అర్థం కావటం లేదు. అలా ఉంది నేటి పరిస్థితి.

ప్రతి మనిషికి అహం అన్నది పెరిగిపోయింది. ఎంతసేపు ఎదుట వ్యక్తి మనల్ని పొగడాలని, మనకు లొంగి ఉండాలని లేదా మన భావాలను అంగీకరించాలని కోరుకుంటున్నారు .ఎప్పుడైతే అవతలి వ్యక్తి వారి అహానికి ఎదురు తిరుగుతారో అప్పుడు ఆ ఆత్మీయత కాస్తా ద్వేషంగా మారిపోతుంది. అన్నాళ్లు పెనవేసుకున్న అనుబంధాలు దూరమైపోతున్నాయి.

కనుక అనుబంధం ఆత్మీయత అంతా ఒక బూటకం అనే సత్యాన్ని గ్రహించి నిరాశను పెంచుకోకుండా ,జీవితం పైన అవగాహన పెంచుకొని ఒంటరితనాన్ని కూడా అంగీకరిస్తూ మానసిక ప్రశాంతతను వెతుక్కోవడమే మనిషి చేయవలసిన సాధన.

ధన్యవాదాలు.

**శుభోదయం ...శశిబాల**

# సందర్భం, సంరక్షణ, కరుణ ఎంతో ముఖ్యం ఎంఎన్ఎస్ శతాబ్ది వైజ్ఞానిక సదస్సులో 'భాషిణి' సీఈవో అమితాబ్ నాగ్

**నర్సింగ్ సేవల్లో డిజిటల్ ఆవిష్కరణలపై విస్తృత చర్చ**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 (ట్రైనెట్ న్యూస్):**

రోగులకు అర్థమయ్యే భాషలో వైద్య సేవలకు సంబంధించిన సమాచారాన్ని అందించేటప్పుడు సందర్భం, సంరక్షణ, కరుణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని 'భాషిణి' సీఈవో అమితాబ్ నాగ్ పేర్కొన్నారు. మిలిటరీ నర్సింగ్ సర్వీస్ (ఎంఎన్ఎస్) శతాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా ఢిల్లీ కంటోన్మెంట్‌లోని మానెక్‌షా కేంద్రంలో వైజ్ఞానిక సదస్సు నిర్వహించారు.

'నర్సింగ్ సేవల్లో డిజిటల్ ఆవిష్కరణలు-- సాంకేతికతను కరుణతో కూడిన సంరక్షణతో సమన్వయం చేయడం' అనే అంశంపై నిర్వహించిన ఈ సదస్సులో ఉన్నతాధికారులు, నర్సింగ్ నిపుణులు, వైద్య సిబ్బంది, సాంకేతిక రంగ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆరోగ్య సేవలు, నర్సింగ్ విధానాలను బలోపేతం చేయడంలో డిజిటల్ ఆవిష్కరణల పాత్రపై చర్చించారు.

ప్రారంభ కార్యక్రమంలో అమితాబ్ నాగ్ ముఖ్య వక్తగా పాల్గొని 'వైర్డ్ ఇన్ వెల్‌నెస్: ఆరోగ్య రంగ స్వరూపాన్ని మార్చడంలో డిజిటల్ హెల్త్ అవకాశాలు' అనే అంశంపై ప్రసంగించారు. ఆర్మీ స్టాఫ్ చీఫ్ జనరల్ ధీరజ్ సేథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎన్ఎస్ డైరీ, నర్సింగ్ పరిశోధనల సంకలనాన్ని విడుదల చేశారు. 'డిజిటల్ పల్స్ ఆఫ్ నర్సింగ్: కనెక్టింగ్ టెక్నాలజీ, ట్రాన్స్‌ఫార్మింగ్ కేర్' పేరుతో రూపొందించిన వైజ్ఞానిక




సావనీర్‌ను ఆన్‌లైన్‌లో ఆవిష్కరించారు.

ఆరోగ్య సంరక్షణ రంగాన్ని మార్చగల సామర్థ్యం డిజిటల్ సాంకేతికతకు ఉందని అమితాబ్ నాగ్ తెలిపారు. రోగులు, వైద్య నిపుణుల అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉండే, కచ్చితమైన సాంకేతిక వ్యవస్థలను రూపొందించడానికి భాష, సందర్భం, ఆరోగ్య రంగానికి సంబంధించిన ప్రత్యేక సమాచారం అవసరమన్నారు.

'భాషిణి' నాలుగు ప్రధాన స్తంభాలు, ఆరోగ్య రంగంలో దాని విస్తరిస్తున్న పాత్రను ఆయన వివరించారు. మాటలను గుర్తించడం, అనువాదం, ఇతర భాషా సాంకేతికతల ద్వారా సమాచార అవరోధాలను తగ్గించవచ్చన్నారు. భారతదేశంలోని భాషా వైవిధ్యానికి అనుగుణంగా ఆరోగ్య వ్యవస్థలను మరింత సమ్మిళితంగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు.

ఆరోగ్య రంగానికి సంబంధించిన కృత్రిమ మేధ వ్యవస్థల కోసం వైద్య, నర్సింగ్ పదకోశాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైద్య పరిభాషలో స్థిరత్వం అవసరమైనప్పటికీ రోగులు తమ లక్షణాలను సాధారణ భాషలో వివరిస్తారని చెప్పారు. ఒకే అనారోగ్య పరిస్థితిని వివిధ భాషలు, ప్రాంతాలు, సందర్భాల్లో భిన్నంగా వ్యక్తపరుస్తారని పేర్కొన్నారు. ఈ వైవిధ్యాన్ని సరిగ్గా అర్థం చేసుకునేందుకు ఏఐ వ్యవస్థలకు ఆరోగ్య రంగానికి సంబంధించిన ప్రత్యేక భాషా సమాచారం అవసరమన్నారు.

క్లినికల్ పరిభాషను సాధారణ ప్రజల భాషతో అనుసంధానించే సమగ్ర పదకోశం ద్వారా వైద్య నిపుణులు, రోగులు, ఏఐ వ్యవస్థల మధ్య ఉమ్మడి భాషా వ్యవస్థను నిర్మించవచ్చని వివరించారు. డిజిటల్ ఆరోగ్య సాంకేతికతలను సమర్థంగా అమలు చేయడానికి భాష, సమాచార నిధులు, డిజిటల్ పరిజ్ఞానం, వైద్యపరమైన కచ్చితత్వం కీలకమని స్పష్టం చేశారు.ఆరోగ్య సమాచార సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను ప్రోత్సహించేందుకు చేపట్టిన 'భాషిణి డొమైన్ ఇన్నోవేషన్ ఛాలెంజ్' గురించి ఆయన వివరించారు. ఓపీడీ మందుల చీటీలను రూపొందించేందుకు ఉపయోగపడే ఏఐ ఆధారిత వాయిస్-టు-టెక్స్ట్ సాధనాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు. వాయిస్ ఆధారిత, బహుభాషా సాంకేతికతలు వైద్య విధానాలను సులభతరం చేసి, సమాచార నమోదు సామర్థ్యాన్ని పెంచుతాయని తెలిపారు.సాంకేతిక పురోగతితోపాటు వైద్య సంరక్షణలోని మానవీయ కోణాన్ని కాపాడుకోవాల్సిన అవసరాన్ని సదస్సు నొక్కిచెప్పింది. మిలిటరీ నర్సింగ్ సర్వీస్ శతాబ్ది ముగింపు ఉత్సవాల్లో భాగంగా జరిగిన ఈ సదస్సు, సంస్థ అందించిన వందేళ్ల సేవలను స్మరించడంతోపాటు సాంకేతిక ఆధారిత ఆరోగ్య వ్యవస్థలో నర్సింగ్ రంగం పోషిస్తున్న కీలక పాత్రను ప్రతిబింబించింది.

# టైక్వాండో పోటీలను ప్రారంభించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు,అక్టోబర్ 2 (ట్రైనెట్ న్యూస్):**

టైక్వాండోక్రీడలద్వారాశారీరికదృఢత్వం,మానసికఉల్లాసంతోపాటు కెరీర్ ను మలుచుకునే అవకాశం ఉంటుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శుక్రవారం స్థానిక బిఆర్ స్టేడియంలో రషీద్ టెక్ వండో అకాడమీవారిఆధ్వర్యంలోఏర్పాటుచేసినఛాంపియన్షిప్ పోటీలకు ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పోటీలను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ టైక్వాండో క్రీడ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఏకాగ్రతకు దోహదపడే ఇలాంటి క్రీడల వైపు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని చెప్పారు. గత డీఎస్సీలోనూ స్పోర్ట్స్ కోటాలో మూడు శాతం ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగులకు మంచి భవిష్యత్తు



అందించినట్లు తెలిపారు. గుంటూరులోని బీఆర్ స్టేడియంఅభివృద్ధికిప్రత్యేకచర్యలుతీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో క్రీడా మైదానం ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులు తాము ఎంచుకున్న క్రీడా విభాగంలో అంకురిత దీక్షతో కృషి చేస్తే మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు.



## జగిత్యాల కలెక్టరేట్లో ఘనంగా మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలు - పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్





అక్టోబర్ 02 (ట్రినెట్ న్యూస్)

ప్రపంచానికి అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలు అందించిన మహనీయుడు, జాతిపిత ,మహాత్మా గాంధీ జయంతి వేడుకలు జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటానికి పూలు సమర్పించి,ఘన నివాళులు అర్పించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ గాంధీ సిద్ధంతాలు,ఆశయాలను అందరూ ఆచరించాలని ఆ మహనీయుని దేశానికి చేసిన సేవలను గుర్తుచేస్తూ కొనియాడారు.దేశానికి స్వతంత్ర్యం రావడానికి అహింస, శాంతి సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని దేశ ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనేలా ఉపన్యాసలిస్తూ, పాదయాత్రలు చేస్తూ దేశ స్వతంత్ర పోరాటంలో ముఖ్య పాత్ర పోషించిన ఆ మహనీయున్ని నిత్యం స్మరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో, తదితరులు పాల్గొన్నారు

## ఉన్నోళ్లకేమో పింఛన్లు.. లేనివాడికేమో అన్యాయం! అర్హత లేనివారికి ఇస్తూ నిజమైన పేదలకు అన్యాయం జరుగుతున్నది!

అక్టోబర్ 02 (ట్రినెట్ న్యూస్)

ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వం ఇంటింటికీ పింఛన్లు పంపిణీ చేస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం పింఛన్లు ఇస్తున్నప్పటికీ, నిజమైన అర్హులు, ఏ ఆసరా లేని నిరుపేదలకు మాత్రం తీవ్రమైన అన్యాయం జరుగుతున్నది.

క్షేత్రస్థాయిలో పరిస్థితి చూస్తే.. పొలాలు ఉన్నవారు, పెట్రోల్ బంకులు కలిగినవారు, రాజకీయ పలుకుబడి ఉన్నవారు మరియు ఆర్థికంగా ఉన్నవారికే కొందరికి రెండు, మూడు పింఛన్లు అందుతున్నాయి. కానీ, పూట గడవని స్థితిలో ఉండి, కనీస ఆస్తిపాస్తులు లేని సామాన్య నిరుపేదలకు మాత్రం అర్హత ఉన్నప్పటికీ పింఛన్లు రావట్లేదనే విమర్శలు తీవ్రంగా ఉన్నాయి. మాకు ఎందుకు న్యాయం జరగట్లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల ప్రధాన ప్రశ్నలు మరియు ఆవేదన:**

పార్టీల బేధం చూపిస్తారా?: పింఛన్లు ఇచ్చేటప్పుడు ఇది ఏ పార్టీ వాళ్ల మద్దతుదారుడు, ఆ పార్టీ మద్దతుదారుడు అని చూసి కేటాయిస్తున్నారా? ఎన్నికల సమయంలో ఓట్లు అడిగేటప్పుడు అందరూ ప్రజలే అయినప్పుడు, సంక్షేమ పథకాలు అమలు చేసేటప్పుడు మాత్రం పార్టీలు ఎందుకు చూస్తున్నారు

ఎవరొచ్చినా నిరుపేదలకు నిరాశే: రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వచ్చినా, జగన్ ప్రభుత్వం వచ్చినా, లేదా



మరే ఇతర పార్టీ అధికారంలోకి వచ్చినా చివరికి లేనివాడి కష్టాలు మాత్రం ఎవరికీ పట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం ఉన్నవారికే మరింత లబ్ధి చేకూరుస్తారే తప్ప, దయనీయ స్థితిలో ఉన్న నిరుపేదను ఆదుకునే వారు కరువయ్యారనే వాదన బలపడుతోంది.

**ప్రభుత్వానికి విజ్ఞప్తి:**

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ఎలాంటి రాజకీయ పార్టీ రంగులు పులమకుండా క్షేత్రస్థాయిలో పారదర్శకంగా మళ్లీ సర్వే నిర్వహించాలి. పొలాలు, వ్యాపారాలు ఉండి అనర్హులుగా ఉన్నవారికి ఇస్తున్న పింఛన్లను నిలిపివేసి, నిజంగా కనీస ఆధారం లేని దయనీయులు, అర్హత కలిగిన నిరుపేద ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

## బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు బాధాకరం: అచ్చెన్నాయుడు



అక్టోబర్ 02 (ట్రినెట్ న్యూస్)

సమాచారం:

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి కుదించేలా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం వారి ప్రాథమిక రాజకీయ హక్కు అని, ఇది కేవలం లబ్ధి పొందే అంశం కాదని ఆయన స్పష్టం చేశారు.

?అయితే, దీనిపై ప్రజల నుంచి తీవ్ర నిలదీతలు వ్యక్తమవుతున్నాయి. "ఇప్పుడు ఇది మీకు తెలిసినా గానీ మరి విరుద్ధంగా పెట్టడమే కదా? సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులకు వ్యతిరేకంగా ఉద్దేశపూర్వకంగానే ఇలా చేసి, ఇప్పుడు బాధపడుతున్నట్లు నటించి ప్రజలను మోసం చేయడమే కదా? అప్పట్లో జీవోలు ఇచ్చేటప్పుడు, హామీలు గుప్పించేటప్పుడు ఈ విషయాలు మీకు ముందే తెలియదా?" అంటూ ప్రజలు, రాజకీయ విశ్లేషకులు తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు. ఓట్లు దండుకోవడానికి మాత్రమే ఇలాంటి తీరును ప్రదర్శించడం నాయకుల డ్రామా రాజకీయాలకు నిదర్శనమని విమర్శకులు మండిపడుతున్నారు.

## కేఎల్ యూనివర్సిటీలో భారీ అగ్నిప్రమాదం: బూడిదైన వేలాది పుస్తకాలు, విచారణకు ఆదేశం



అక్టోబర్ 02 (ట్రినెట్ న్యూస్)

సమాచారం:

గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని ప్రఖ్యాత కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఊహించని రీతిలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. వర్సిటీలోని ప్రధాన భవనం ఐదో అంతస్తులో అత్యంత కీలకమైన సెంట్రల్ లైబ్రరీ ఉంది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో క్షణాల వ్యవధిలోనే ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించి, మంటలు భయానకంగా విస్తరించాయి.

ఈ ప్రమాద తీవ్రతపై విశ్వవిద్యాలయ వర్గాలు మరియు అధికారులు అత్యంత లోతుగా విచారణ జరుపుతున్నారు. ప్రాథమిక విచారణలో భాగంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ఘోర ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. అయితే, ఇంతటి భద్రతా వాతావరణం కలిగిన పెద్ద విశ్వవిద్యాలయంలో షార్ట్ సర్క్యూట్ నివారణకు ఎందుకు చర్యలు తీసుకోలేదనే దానిపై తీవ్రమైన ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

ఈ ప్రమాదంలో సెంట్రల్ లైబ్రరీలో ఉన్న వేలాది అమూల్యమైన పుస్తకాలు, విలువైన పరిశోధనా పత్రాలు, డిజిటల్ రికార్డులు మరియు ఖరీదైన ఫర్నిచర్ పూర్తిగా అగ్నికి ఆహుతై బూడిదయ్యాయి. అకస్మాత్తుగా జరిగిన ఈ ఘటనతో వర్సిటీ వర్గాల్లో, విద్యార్థుల్లో తీవ్ర కలకలం రేగింది. విద్యార్థుల భద్రత, లైబ్రరీలో పాటించాల్సిన అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు, మరియు విద్యుత్ నిర్వహణ తీరుపై ఇప్పుడు సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంత భారీ నష్టం వాటిల్లేలా నిర్లక్ష్యం వహించింది ఎవరిదనే కోణంలో సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, స్థానికులు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు.

## గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి-- ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి

జగిత్యాల జిల్లా అక్టోబర్ 02 (ట్రినెట్ న్యూస్)

జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ వద్ద మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి ఆధ్వర్యంలో, మున్సిపల్ కమిషనర్ మామిళ్లశ్రీనివాసరావుసమక్షంలోనిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, మహాత్మా గాంధీజీ సత్యం, అహింస, శాంతి, ఐక్యత, పరిశుభ్రత మరియు ప్రజాసేవకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. అహింసా మార్గంలో దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం, ఆయన చూపిన సత్యం మరియు నైతిక విలువలు నేటి సమాజానికికూడాఆదర్శప్రాయమనిఅన్నారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి




ఒక్కరూ సమాజ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఆమె పిలుపునిచ్చారు. ముఖ్యంగా ధర్మపురి పట్టణాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో, ఆరోగ్యకరంగా మరియు అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు,అధికారులుమరియు మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం సభ్యులు, బీజేపీ నాయకులు, పురప్రముఖులు, ప్రజాప్రతినిధులు తదితరులు మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంట సుధాకర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పిన్న శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ దావ వసంత సురేష్

జగిత్యాల జిల్లా అక్టోబర్ 02 (ట్రినెట్ న్యూస్)

గాంధీ జయంతిని పురస్కరించుకుని జగిత్యాల పట్టణం 44వ వార్డులోని మహాత్మా గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులతో కలిసి జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..**

దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు గాంధీజీ అహింసా మార్గంలో ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని తెలిపారు. సత్యం, అహింస, క్రమశిక్షణతో ప్రజల హక్కులను సాధించవచ్చని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత నాయకుడు గాంధీజీ అని పేర్కొన్నారు.

గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందనే గాంధీజీ గ్రామ స్వరాజ్య ఆలోచనలకు అనుగుణంగా కేసీఆర్ గారి హయాంలో గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. గాంధీజీ ఆశయాలను



స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సంక్షేమం, గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని సూచించారు.కోపంతో కాదు క్రమశిక్షణతో ద్వేషంతో కాదు సత్యంతో అహింసతో కాదు హింసతో మార్పు తీసుకురావాలనే గాంధీజీ చెప్పిన జీవిత సత్యాలను ఇప్పుడున్న యువత పాటించాలని అన్నారు.

గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు అందించే ఘనమైన నివాళి అని దావ వసంత సురేష్ అన్నారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆ పవిత్ర శివ కేసరి బాబు కోరుగంటి రాము గాజుల లావణ్య



మహేష్ బి.ఆర్.ఎస్ నాయకులు శీలం ప్రవీణ్ ఆయిల్నేనీ వెంకటేశ్వర్ రావు ఆనంద్ రావు గాజుల రాజేందర్ ఆనంద్ రావు పడిగేలా గంగారెడ్డి వనమాల నిరంజన్ గాజుల శ్రీనివాస్ బొల్లరపు కళ్యాణి నవీన్ తిరుపతి తుమ్మనపెల్లి సంతోష్ ప్రణయ్ శ్రీకాంత్ గంగిపెల్లి వేణు మాధవ్ గుండా మధు పెండెం గంగాధర్ కావేటి నవీన్ మణి కొండ్ర రాజేష్ వేణు రమేష్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నిద్రలేచిన రాయికల్ మునిసిపాల్ చైర్మన్, కమిషనర్,పాలకవర్గం మురికి కాలువలు సీసీ రోడ్ల ఏర్పాట్లపై పలు వార్డులలో పరిశీలన

రాయికల్ అక్టోబర్ 02 (ట్రినెట్ న్యూస్)

నిద్ర లేచిన మున్సిపల్ చైర్మన్ కట్కామ్ రవీందర్ పాలకవర్గ సభ్యులు మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ తో కలిసి మురికి కాలువ నిర్మాణ కొరకై పరిశీలన చేయడం మహా విడ్డూరంగా ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు ప్రజలకు అవసరం ఉన్న సౌకర్యాలు కల్పించడంలో మున్సిపల్ చైర్మన్ గానీ పాలకవర్గంగానే అధికారులుకానీ పట్టించుకుంటలేరని పలుమార్లు దినపత్రికలలో రావటం చూడడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు అయినా ఇప్పటికైనా ముఖ్యంగా అయిత లక్ష్మీనారాయణ ఇంటి నుండి దువ్వ నవీన్ ఇంటివరకు అండర్ గ్రౌండ్ పైప్ లైన్ వేయాలని అది రాయికల్లో పెద్ద మురికి కాలువ దానికి మాత్రం అండర్ గ్రౌండ్ పైప్ లైన్ తప్పనిసరి!!

పలు సమస్యలతో పట్టణం చిన్నాభిన్నం అవుతున్న ఇప్పటికీ పాలకవర్గం అధికారులు చూడడానికి వచ్చారంటే అక్షర్యశీగా ఉందని ప్రజలనుకుంటున్నారు ఇప్పటికైనా ప్రతి వార్డు నుండి సమాచారాన్ని తెప్పించుకుని సీసీ రోడ్లు కానీ మురికి కాలువలు, ఎలక్ట్రిక్ స్తంభాల మరమ్మత్తుల పై తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ తిరగడంతోనే ఈ సమస్య పరిష్కారం కాదని ఆఫీసు నుండి ప్రతి వార్డుల సమస్యలు తెలుసుకొని ఆ వార్డులోకి కౌన్సిలర్ అధికారులనుపంపిసమాచారంతెప్పించుకోవాలని విద్యావేత్తలు అంటున్నారు

ఇక ఎనిమిదో వార్డ్ లో గల స్మశాన వాటికకు



ఇంతవరకు వీధి దీపాలు వెలుగాక విష విషపురుగులతో ప్రాణహాని ఉందని ప్రాణం పోయినా శవాన్ని తీసుకెళ్తే ఈ రోడ్డున రాత్రి వెళితే ప్రాణం పోయే పరిస్థితి ఉంది అని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం డ్రైనేజీ సౌకర్యం మెరుగుపరిచే దిశగా చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ అన్నారు. పట్టణంలోని 7,8,9,10 వార్డుల్లో మురికి కాలువ ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను అంతర్గత విద్యుత్ పోల్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు

ప్రస్తుతం ఉన్న పరిస్థితులను పరిశీలించి, డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన స్థలం, నీటి ప్రవాహ మార్గం, స్థానిక పరిస్థితులపై సిబ్బందితో చర్చించారు. వర్షాకాలంలో మురుకి నీరు నిలిచిపోకుండా శాశ్వత పరిష్కారం చూపేలా డ్రైనేజీపనులు చేపట్టాలని సూచించారు.స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్న చైర్మన్ ప్రజలకు ఇ బ్బ ం ద ు ల ు క ల గ క ు ం డా వ న ు ల న ు





ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అధికారులకు అదేశిశీచారు

ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ మనోహర్,కౌన్సిలర్లు పల్లికొండ గంగాధర్,రాకేష్ నాయక్, నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి,ఎలిగేటి అనిల్కుమార్ , మచ్చ శేఖర్,బత్తిని నాగరాజు, మున్సిపల్ సిబ్బంది ఫయాజ్ ,వినయ్, విద్యుత్తు సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వత్సవాయి గ్రామసభలో బాల్య వివాహాల నివారణ పై చర్యలు తీసుకోవాలి – యంపిడిఓ బి రాజు

అక్టోబర్ 02 (ట్రినెట్ న్యూస్) జగ్గయ్యపేట నియోజకవర్గం ఇంచార్జి,

వత్సవాయి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సభలో ముందుగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు సందర్భంగా ఆయన విగ్రహాన్నికి పూల వేసి నివాళులర్పించారు.అనంతరం యంపిడిఓ బి రాజు అధ్యక్షతన గ్రామ సభని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాని ఉద్దేశించి యంపిడిఓ మాట్లాడుతూ విక్షిత్ భారత్ జి రామ్ జి ప్రధాన అంశాలైనటువంటి 125 రోజుల వేతనం ఉపాధి హామీ శక్తివంతమైన నిరుద్యోగ భృతి ఏర్పాటు నిర్ణీత సమయంలో చెల్లింపులు ఆలస్యానికి పరిహారం, గ్రామ సభ ద్వారా వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక విజిపిపి వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలో అన్ని పథకాల



అనుసంధానం సాంకేతిక పరిజ్ఞానంతో శక్తివంతం ప్రభుత్వ విధానాలలో భాగంగా బాల్య వివాహాలను నివారించే చర్యలు చేపట్టేలా ప్రజలలో మరింత అవగాహన కల్పించాలి.అదే విధంగా విబి-జి రాంజీ పథకం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు పై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ



కార్యదర్శి షేక్ చాంద్ పాషా, అంగన్వాడీ సూపర్వైజర్షేక్.బీబిజాన్,ఏపిఓరాఘవ,ఏ.యన్.యం,సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ,ఆశాలు, పలువురు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శనివారం, అక్టోబర్,03, 2026

www.trinetnews.com

# ప్రజాస్వామ్య గొంతుక నొక్కేయడానికేనా? ఢిల్లీలో నిరసనల హోరు.. ఉక్కుపాదం మోపుతున్న సర్కార్ తీరుపై తీవ్ర నిప్పులు!

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్):**

సమాచారం:

దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రజా సమస్యలపై, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై విద్యార్థి సంఘాలు నిరసనలకు పిలుపునివ్వగానే, పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. నిరసనలను శాంతియుతంగా వ్యక్తంచేసే హక్కును కూడా కాలరాస్తూ, పోలీసులు అత్యంత కఠినంగా హైఅలర్ట్ ప్రకటించారు. కీలక ప్రాంతమైన జంతర్ మంతర్ వద్ద భారీ సంఖ్యలో భద్రతా బలగాలను మోహరించి, అణచివేత ధోరణిని ప్రదర్శిస్తున్నారు. అసలు నిరసనలకు, ధర్నాలకు ఎలాంటి అనుమతి లేదంటూ ఆంక్షలు విధించడం పాలకుల నియంతృత్వ పోకడలకు అద్దం పడుతోంది.

?భద్రత పేరుతో ఏకంగా 11 మెట్రో స్టేషన్లను మూసివేయడం ద్వారా సామాన్య ప్రజలను, ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ నిరసనల్లో ఆప్, కాంగ్రెస్, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ వంటి పలు ప్రధాన రాజకీయ, విద్యార్థి సంఘాల నాయకులు భాగస్వామ్యం కానున్నారనే సమాచారంతోనే ప్రభుత్వం బెంబేలెత్తుతున్నట్లు స్పష్టమవుతోంది. మరోవైపు, ముంబైలో సీజేపీ చీఫ్ తీస్తాను ఏకపక్షంగా అదుపులోకి తీసుకోవడం వంటి పరిణామాలు దేశంలో భావప్రకటన స్వేచ్ఛ




ఏ స్థాయిలో ఖూనీ అవుతుందో తేటతెల్లం చేస్తున్నాయి.

?ప్రశ్నించే గొంతుకలను భయపెట్టి అణచివేయాలని చూస్తే ప్రజాగ్రహం ఏ విధంగా చుట్టుముడుతుందో పాలకులకు త్వరలోనే బుద్ధి వస్తుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును హరిస్తూ, ఇలా పోలీసుల బూట్ల కింద నొక్కేయాలని చూస్తున్న ప్రభుత్వ తీరుపై సర్వత్రా తీవ్ర నిరసనలు, విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# మహాత్మా గాంధీ జయంతి వేడుకలు:రాజ్‌ఘాట్‌లో మహాత్ముడికి ప్రధాని మోదీ ఘన నివాళి



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్):**

మహాత్మాగాంధీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌ను సందర్శించి, పూలమాలలు వేసి గాంధీజీకి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాపూజీ సేవలను, ఆయన మానవాళికి అందించిన శాంతి, అహింసా మార్గాలను ప్రధాని ప్రత్యేకంగా గుర్తుచేసుకున్నారు.

అయితే, కేవలం పూలదండలు వేసి నివాళులు అర్పించడం వరకే పరిమితం కాకుండా, గాంధీ ఆశయాలకు తూట్లు పొడిచేలా పాలకుల విధానాలు ఉంటున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆచరణలో మాత్రం గాంధీ సిద్ధాలకు భిన్నమైన పాలన కొనసాగుతోందని ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. ప్రధానితో పాటు పలువురు కేంద్ర మంత్రులు, సీనియర్ నాయకులు, ప్రముఖులు కూడా రాజ్‌ఘాట్‌ను సందర్శించి నివాళులర్పించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ గాంధీ జయంతి వేడుకలు మరియు స్వచ్ఛ కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. కేవలం ఆచారంగా మొక్కుబడిగా జయంతి వేడుకలు జరపడం కాకుండా, గాంధీ అందించిన నిజమైన స్వాతంత్ర్య విలువలను, ప్రజాస్వామ్య సూత్రాలను పాలకులు ఏ మేరకు పాటిస్తున్నారనే దానిపై దేశవ్యాప్తంగా తీవ్రమైన చర్చ నడుస్తోంది.

# ఇండి కూటమిలో స్పష్టత కరువు.. నాయకత్వంపై మమతా బెనర్జీ దాటవేత ధోరణి వెనుక అసలు రాజకీయ మర్మమేంటి

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్):**



సమాచారం:

2029లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో విపక్షాల ప్రధాన అభ్యర్థిగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మద్దతు ఇస్తారా? అనే కీలకమైన ప్రశ్నకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఎలాంటి స్పష్టత ఇవ్వకుండా దాటవేత ధోరణిని ప్రదర్శించారు. తామంతా ఒకే కుటుంబమని, సరైన సమయం వచ్చినప్పుడు దీనిపై నిర్ణయం తీసుకుంటామని ఆమె తెలిపారు. అంతేకాకుండా, ఇలాంటి ప్రశ్నలు అస్సలు అడ్డవద్దని ఆమె మీడియాకు సూచించారు. అయితే, దేశాన్ని ఏలాల్సిన ప్రధాన ప్రతిపక్ష కూటమిలో ఇప్పటికీ ప్రధాని అభ్యర్థి ఎవరనే దానిపై కనీస స్పష్టత లేకపోవడం వారి తీవ్ర వైఫల్యానికి నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు తీవ్రంగా అభిప్రాయపడుతున్నారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను నిలదీసి, ప్రజలకు బలమైన ప్రత్యామ్నాయాన్ని చూపాల్సిన 'ఇండీ కూటమి' నాయకులు ఇలా పదవులు, అభ్యర్థిత్వాల విషయానికి వచ్చేసరికి ఐక్యతను ప్రదర్శించకపోవడం వెనుక ఎలాంటి అంతర్గత రాజకీయాలు నడుస్తున్నాయనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల వేళ ఓట్ల కోసం ఒకటవీగా కనిపిస్తూ, కీలక సమయాల్లో నాయకత్వంపై ఒక స్పష్టమైన ప్రకటన చేయలేకపోవడం ప్రజలను మోసం చేయడమే కాదా అని విశ్లేషకులు మండిపడుతున్నారు. కూటమిలోని ఈ అనైక్యతా ధోరణి పాలకులకు లాభం చేకూర్చేలా ఉందని, ఇప్పటికైనా నాయకులు వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి ప్రజా ప్రయోజనాల కోసం స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని సర్వత్రా డిమాండ్ వెల్లువెత్తుతోంది.

# బీసీలను మోసం చేసిన ప్రభుత్వం: జనచైతన్య వేదిక తీవ్ర ఆగ్రహం



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్):**

సమాచారం:

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన 105, 1065 జీవోలను హైకోర్టు రద్దు చేయడం ప్రభుత్వ తొందరపాటు నిర్ణయానికి, అపరిపక్వ పాలనకు నిదర్శనమని గుంటూరులో జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తీవ్రంగా విమర్శించారు. డెడికేటెడ్ కమిషన్ నివేదిక లేకుండానే రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించడం సరైంది కాదని ఆయన స్పష్టం చేశారు. అయితే, ప్రభుత్వాల ఇటువంటి అనాలోచిత చర్యల వెనుక అసలు కుట్ర ఏంటని ప్రజలు తీవ్రంగా నిలదీస్తున్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను గాలికొదిలేసి, కేవలం రాజకీయ లబ్ధి కోసమే హడావుడిగా జీవోలు తెచ్చి ఇప్పుడు హైకోర్టులో మొట్టికాయలు తింటున్నారంటే పాలకుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లకుండా, కమిషన్ నివేదిక ఆధారంగా అసెంబ్లీలో చట్టం చేసి, రాజ్యాంగ సవరణ కోసం పార్లమెంట్‌లో పోరాడాలని ఆయన సూచించారు. ఎన్నికల సమయంలో బీసీల సంక్షేమం అంటూ గొంతుచించుకునే నాయకులు, ఆచరణలో మాత్రం వారి హక్కులను కాలరాసేలా వ్యవహరిస్తూ మోసం చేయడం

# రాయలసీమకు మహర్దశ: మదనపల్లెలో ప్రతిష్టాత్మక హార్టికల్చర్ హబ్‌కు శంకుస్థాపన!

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్):**

సమాచారం:

అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఉదయం 11 గంటలకు రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు వారు శంకుస్థాపన చేయనున్నారు. ఈ అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ కూడా పాల్గొననున్నారు.

?రూ. లక్ష కోట్ల భారీ వ్యయంతో నిర్మించనున్న ఈ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ద్వారా 10 జిల్లాల్లోని 201 క్లస్టర్లలో ఉద్యానవన అభివృద్ధికి భారీగా ఊతం లభిస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్టులో ప్రభుత్వ వాటా కింద రూ. 40,352 కోట్లు కేటాయించగా, మిగిలిన నిధులను ప్రైవేట్ భాగస్వామ్యంతో సమకూర్చనున్నారు.

అయితే, గత పాలకుల కాలంలో రాయలసీమ ప్రాంతాన్ని పూర్తిగా విస్మరించి, సాగునీటి ప్రాజెక్టులను గాలికొదిలేశారని విశ్లేషకులు మండిపడుతున్నారు. కేవలం ఎన్నికల హామీలకే



పరిమితం కాకుండా, రైతుల జీవితాల్లో నిజమైన మార్పు తెచ్చేలా ఇలాంటి భారీ ప్రాజెక్టులు క్షేత్రస్థాయిలో వేగంగా అమలయ్యేలా చూడాలని, ప్రకటనలకే పరిమితం కాకుండా పారదర్శకతతో వ్యవహరించాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు. విత్తనం నాటే స్థాయి నుంచి విదేశాలకు పంటల ఎగుమతి వరకు ఈ హబ్ పూర్తి భరోసా కల్పిస్తుందని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో టమోటా, మామిడి రైతులు ఎదుర్కొంటున్న గిట్టుబాటు ధరల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందా లేదా అనేది కాలమే నిర్ణయించాలి.

# ఇటిక్యాలలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన "అంగన్ మిలన్ సేవ"లో పాల్గొన్న...

## -బిజెపి జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్,బోగ శ్రావణి

**రాయికల్ వార్తా లోకం ప్రతినిధి గట్టు లక్ష్మి నరసయ్య అక్టోబర్,02**

"సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా అంగన్ మిలన్ సేవ"లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 76వ జన్మదినోత్సవాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన "అంగన్ మిలన్ సేవ" కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్,బోగ శ్రావణి అనంతరం అంగన్‌వాడీ సిబ్బందిని శాలువాలతో సత్కరించి, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి, చిన్నారులకు పండ్లు మరియు



బిస్కెట్లు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలతో మాట్లాడి కేంద్రాల్లోని వసతులు, పిల్లలకు అందుతున్న పోషకాహారం, సేవల గురించి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటి పెల్లి గంగారెడ్డి గ్రామ సర్పంచ్ నీరేటి శ్రీనివాస్ రాయికల్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఆకుల మహేష్,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, జిల్లా మహిళా



మోర్చా కోశాధికారి గొడ్డండ్ల అనితా, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు బద్ధం సుజాత , ప్రధాన కార్యదర్శి వట్టిమల్ల శ్రీనివాస్ ,ఏనుగు రవీందర్ రెడ్డి , మండల కార్యదర్శి సుంకిసాల సత్యం, పాక్స్ చైర్మన్ మైపతి రెడ్డి బూత్ అధ్యక్షులు అంజి, రవికిరణ్ ,ఉట్నూర్ నరేష్, గడ్డం సంజీవ్, సాయికుమార్, సీనియర్ నాయకులు కుంట రమేష్ రెడ్డి మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో అక్రమాల గుట్టు రట్టు: నిబంధనలకు విరుద్ధంగా నిల్వలు.. లక్షల విలువైన సరుకు సీజ్!

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: అక్టోబర్ 02 (ట్రైనెట్‌న్యూస్):**

సమాచారం:

చేబ్రోలు మండలంలోని చేబ్రోలు, నారకోడూరు గ్రామాల్లోని ఎరువుల దుకాణాలపై మండల వ్యవసాయ అధికారి, తనిఖీ అధికారి పి. ప్రియదర్శిని ఆకస్మికంగా దాడులు నిర్వహించి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా దుకాణాల్లోని బయో ఉత్పత్తులను, స్టాక్ రిజిస్టర్లను అధికారులు పరిశీలించగా విస్మయకర విషయాలు వెలుగులోకి వచ్చాయి. దుకాణాల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సరైన పత్రాలు, అనుమతులు లేకపోవడంతో అధికారులు తీవ్రంగా పరిగణించారు.

ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్-1983 నిబంధనలకు



విరుద్ధంగా ఎలాంటి రికార్డులు లేకుండా నిల్వ ఉంచిన 939 లీటర్ల, సుమారు రూ. 2,78,911 విలువైన అనధికారిక సరుకును తక్షణమే నిలిపివేయాలని (సీజ్ చేయాలని) దుకాణ యజమానులకు అధికారులు కఠిన ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎరువులు, పురుగుల మందుల వ్యాపారం చేస్తూ రైతుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి అక్రమదారుల తీరుపై సర్వత్రా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాల్సిన దుకాణాలు, ఎలాంటి పత్రాలు లేకుండా అక్రమ నిల్వలతో వ్యాపారం చేయడం వెనుక పెద్ద తతంగమే నడుస్తోందని స్థానికులు మండిపడుతున్నారు. కేవలం అధికారుల ఆకస్మిక తనిఖీల సమయంలోనే ఈ గుట్టు రట్టవుతుండగా, నిత్యం ఇటువంటి అక్రమాలు ఎన్నో జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు కేవలం నామమాత్రపు ఆదేశాలతో సరిపెట్టకుండా, నిబంధనలు ఉల్లంఘించే ఇలాంటి దుకాణాల లైసెన్సులు రద్దు చేసి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రైతులు, ప్రజా సంఘాలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నాయి.

# బీసీ రిజర్వేషన్ల పేరుతో ఓట్లు దండుకోవాలని కుట్ర! హైకోర్టు, సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినా ప్రభుత్వానికి బుద్ధి రాలేదు!

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్):**

**ముఖ్య విషయాలు:**

ఓట్ల రాజకీయాల కోసం బీసీల వంచన: ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రభుత్వాల కుట్ర.

**కోర్టుల స్పష్టమైన తీర్పు:** 50% నిబంధన ఉల్లంఘనపై హైకోర్టు, సుప్రీంకోర్టుల మొట్టికాయలు.

ప్రజల కష్టాలను గాలికొదిలిన పాలకులు: కరువు, ఉపాధి లేమిని పట్టించుకోకుండా ఆస్తుల పెంపుపైనే ధ్యాస.

**వార్తా విశ్లేషణ:**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో బీసీ రిజర్వేషన్ల అంశం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా, వివాదాస్పదంగా మారింది. స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకు, కేవలం ఓట్లు దండుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచుతున్నామంటూ మాయమాటలు చెబుతున్నాయి. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటూ, వారిని అడ్డుపెట్టుకొని రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్న ఈ తీరుపై సర్వత్రా తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.

తాజాగా ఈ అంశంపై లోతుగా విచారించిన




ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, స్థానిక ఎన్నికల్లో బీసీలకు ఏకపక్షంగా కల్పించిన 34 శాతం రిజర్వేషన్ల జీవోలను కొట్టివేసింది. రిజర్వేషన్లు ఏ పరిస్థితుల్లోనూ మొత్తం 50 శాతం మించకూడదన్న సుప్రీంకోర్టు స్పష్టమైన మార్గదర్శకాలను, రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించడంతో కోర్టు ఈ సంచలన తీర్పు వెలువరించింది. ఉన్నత కోర్టులు మొట్టికాయలు వేసి, చట్టబద్ధత లేదని తేల్చిచెప్పినా కూడా ప్రభుత్వాలకు కనీస జ్ఞానం, బుద్ధి రాకపోవడం సిగ్గుచేటు. కోర్టుల తీర్పులను కూడా లెక్కచేయకుండా పాత పద్ధతిలోనే ముందుకు వెళ్లాలని చూడటం పాలకుల అహంకారానికి నిదర్శనం.

**ప్రజల కష్టాలు గాలికొదిలి.. ఆస్తుల పెంపుపైనే ధ్యాస:**

రాష్ట్రంలో రైతులు, ప్రజలు వర్షాలు లేక, ఉపాధి కరువై, తీవ్ర కరువు పరిస్థితులతో అల్లాడిపోతుంటే ప్రభుత్వాలకు ఆ విషయం పట్టడం లేదు. ప్రజల కష్టాలను పూర్తిగా గాలికొదిలేసి, కేవలం నాయకులు తమ ఆస్తులు పెంచుకోవడానికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారు. పార్టీలకతీతంగా (వైసీపీ అయినా, టీడీపీ అయినా, బీజేపీ అయినా లేదా మరే ఇతర పార్టీ అయినా) ఎన్నికల సమయంలో ఉచిత హామీలంటూ ప్రజలను దగా చేస్తున్నాయి. ఇలాంటి తప్పుడు హామీల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై పడుతున్న భారం ఎంత? ప్రజల కష్టార్జితమైన సొమ్మును ఎవరికి కట్టబెడుతున్నారు? అనే కనీస స్పృహ కూడా పాలకులకు లేకుండా పోయింది.

**ప్రజలదే తుది నిర్ణయం - బుద్ధి చెప్పాల్సిన సమయం:**

కోర్టుల తీర్పులను గౌరవించకుండా, డబ్బు బలంతో, అహంకారంతో చట్టాలను తమకు అనుకూలంగా మలుచుకోవాలని చూస్తున్న స్వార్థపరులైన పాలకులకు ప్రజలే తగిన బుద్ధి చెప్పాలి. ఇప్పటికైనా బీసీలు, రాష్ట్ర ప్రజలందరూ ఈ రాజకీయ కుట్రలను గమనించి ఏకం కావాలి. తమను కేవలం ఓట్ల కోసం మోసం చేసే నాయకులను నమ్మకుండా, నిజంగా ప్రజల కోసం పనిచేసే వారిని గుర్తించి ఓటు వేసి గెలిపించాలి. లేనిచో, రాబోయే రోజుల్లో అన్ని రాజకీయ పార్టీలకు ప్రజలు తమ ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని ఈ వార్తా విశ్లేషణ ద్వారా గట్టిగా హెచ్చరించడం జరుగుతోంది.

# ఉచితాల మాయలో దేశం నాశనం: భవిష్యత్ తరాలను అంధకారంలోకి నెడుతున్న పాలకులు!

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్: అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్):**

ముఖ్య విషయాలు:

ఉచితాల పేరుతో మోసం: విద్య, ఉపాధిని గాలికొదిలేసి కేవలం ఉచితాలతో ప్రజలను మభ్యపెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.

పెరుగుతున్న నాయకుల ఆస్తులు: ఎన్నికల్లో వందల కోట్లు ఖర్చు చేసి, మళ్లీ ప్రజల మీదే ఆ భారం వేస్తున్న వైనం.

దేశ భవిష్యత్తుకు ముప్పు: ఇదే పరిస్థితి కొనసాగితే దేశం అప్పులపాలై అడుక్కునే పరిస్థితి వస్తుందని తీవ్ర హెచ్చరిక.

వార్తా విశ్లేషణ:

కేంద్రమైనా, రాష్ట్రమైనా ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరు దేశ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేలా ఉంది. ఉచితాల పేరుతో ప్రజలను మోసం చేయడం మాని, అసలైన అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజలకు ఉచితాలు ఇచ్చి బద్ధకస్తులను చేయడం కన్నా, నాణ్యమైన విద్య, పటిష్టమైన వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వాల కనీస బాధ్యత.

అసలు ఉచితాలు ఎవరికి కావాలి? కోట్లు లేని




నిరుపేదలకు, పూట గడవని అతి పేద కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించి, వారిని ఆర్థికంగా పైకి తీసుకురావాలి. కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లలేని పేదలకు మెరుగైన వైద్యం ఉచితంగా అందాలి. ప్రతి ఒక్కరికీ కడుపు నిండా అన్నం దొరికేలా కంపెనీలు స్థాపించి, నిరుద్యోగులకు శాశ్వత ఉపాధి చూపాలి. ఇవన్నీ వదిలేసి కేవలం ఎన్నికల్లో లబ్ధి కోసం ఉచితాలంటూ రాజకీయ నాయకులు తమ ఆస్తులు వందల కోట్లకు పెంచుకుంటున్నారు. కానీ, సామాన్య ప్రజలు మాత్రం ఏడేళ్ల క్రితం ఎక్కడ ఉన్నారో, నేటికీ అక్కడే దయనీయ స్థితిలో మగ్గుతున్నారు.

**ఎన్నికల ఖర్చు - ప్రజలపై పడుతున్న భారం:**

ఒకప్పుడు ఎన్నికల్లో పోటీ చేయాలంటే సాధారణ ఖర్చులు ఉండేవి. కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఎమ్మెల్యే లేదా ఎంపీ ఎన్నికల్లో ఒక్కో అభ్యర్థి రూ.20 నుండి రూ.25 కోట్లకు పైగా ఖర్చు పెడుతున్నారు. అంత భారీ మొత్తంలో డబ్బు ఖర్చు పెట్టి గెలిచిన నాయకులు, ఆ తర్వాత ఆ డబ్బును ఏవిధంగా సంపాదించుకోవాలి అని ఆలోచిస్తూ ప్రజల రక్తం తాగుతున్నారు. ఏదో ఒక రూపంలో ప్రజాధనాన్ని దండుకుంటూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారు. నాయకులకు జీతాలు ఫ్రీ, కరెంట్ ఫ్రీ, కార్లు ఫ్రీ, అన్నీ ఉచితం.. మరి కష్టపడి దేశాన్ని నడిపించే సామాన్య మానవుడికి వచ్చే ప్రయోజనం ఏమిటి?

**సుప్రీంకోర్టు హెచ్చరికలు - ప్రజలు మారాల్సిన సమయం:**

ఉచితాల పట్ల సుప్రీంకోర్టు కూడా పలుమార్లు ఆందోళన వ్యక్తం చేసినా ప్రభుత్వాల తీరు మారడం లేదు. దేశంలోని 29 రాష్ట్రాల్లోనూ ఇదే తంతు కొనసాగితే, భవిష్యత్ తరాలకు మన దేశం అప్పులపాలై అడుక్కునే దుస్థితి రావడం ఖాయం. ఇప్పటికైనా ప్రజలు ఈ మోసపూరిత రాజకీయాలను గమనించాలి. ఓటును కేవలం ఐదేళ్లకోసారి అమ్ముకోకుండా, మన పిల్లల భవిష్యత్తును కాపాడే ఆయుధంగా మలచుకోవాలి. ఇప్పటికైనా దేశవ్యాప్తంగా ప్రజలు ఒక్క తాటిపైకి వచ్చి ఈ దోపిడీ రాజకీయాలకు చరమగీతం పాడకపోతే, భావితరాలకు మనం క్షమించరాని ద్రోహం చేసినవారమవుతామని ఈ వార్తా విశ్లేషణ

# పారిశుధ్య కార్మికులకు ఘన సత్కారం





అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్)

గాంధీ జయంతి సందర్భంగా గొల్లప్రోలు పురపాలక సంఘం ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతి పారిశుధ్య కార్మికుడికి శాలువా కప్పి, పూలమాల వేసి, బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ దివిజ సంపతి మాట్లాడుతూ.. ఉదయం నుంచి సాయంత్రం వరకు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వారి సేవలను గుర్తించి తగిన గౌరవం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు కమిషనర్ దివిజ సంపతి సేవలను అభినందిస్తూ ఆమెను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు, టిడిపి పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు,శానిటరీ ఇన్స్పెక్టర్ రఘుప్రసాద్, అసిస్టెంట్ ఇంజినీర్ ఎం.డి. అహ్మద్ అలీషా, మున్సిపల్, సచివాలయ, మెప్మా సిబ్బంది, స్వచ్ఛ గొల్లప్రోలు బృందం, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# కొడవలిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..

## గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు

గొల్లప్రోలు, అక్టోబర్ 2, యజ్ఞ న్యూస్ :

గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం గ్రామసభ ఏర్పాటు చేసి పలు అంశాలపై చర్చించారు.గ్రామసభలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు నక్కా బద్రి, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు సమాజానికి ఆదర్శమని అన్నారు. ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీ ఆశయాలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# గొల్లప్రోలు మున్సిపల్ ఎన్నికలపై అఖిలపక్ష సమావేశం





గొల్లప్రోలు, అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్)

గొల్లప్రోలు మున్సిపాలిటీలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.వి.వి. సత్యనారాయణ,గొల్లప్రోలు ఎస్ఐ ఎన్.రామకృష్ణతో పాటు పోలీసు అధికారులు పాల్గొన్నారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల వివరాలు, బూత్‌ల వద్ద భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలపై అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని వర్గాలు సహకరించాలని సూచించారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం ఇవ్వకుండా రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు, కార్యకర్తలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు కోరారు. ప్రజా శాంతికి విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని, పోలీసు మరియు ఎన్నికల యంత్రాంగానికి పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు.

# కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలి..

పిఠాపురం, అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్)

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిఠాపురం టీడీపీ పరిశీలకులు గొర్రెల శ్రీధర్ సూచించారు. పిఠాపురం నియోజకవర్గంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి పార్టీలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు తమ సమస్యలను పరిశీలకుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలకు పార్టీ నాయకులకు అధికారుల నుంచి సమాచారం అందడం లేదని తెలిపారు. యు.కొత్తపల్లి మండలానికి సంబంధించిన పలు అంశాలను కూడా శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లారు. నాయకులు ప్రస్తావించిన సమస్యలను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి



చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.పార్టీ నిర్ణయాలకు అనుగుణంగా సమన్వయంతో పనిచేస్తూ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు. సమావేశంలో మూడు మండలాల పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జిలు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ త్రిశూల్‌పై అవగాహన కల్పించిన ఎస్సై లక్ష్మీకాంతం

## –నైపుణ్య కళాశాల ఫ్రెషర్స్ డేకు ముఖ్య అతిథిగా ఎస్సై లక్ష్మీకాంతం






అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్)

ప్రత్తిపాడులోని సరయు ఫంక్షన్ హాల్‌లో నైపుణ్య కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపరేషన్ త్రిశూల్ గురించి విద్యార్థులకు వివరించారు.మహిళల భద్రత, రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు.

# ఏలేశ్వరంలో స్వచ్ఛత హై సేవపై అవగాహన ర్యాలీ

## స్వచ్ఛత పై ప్రమాణం పార్కు ఆవరణలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే

మున్సిపల్ కమిషనర్ ఎన్ ప్రకాష్ ఆధ్వర్యంలో చేపట్టిన అవగాహన ర్యాలీ






ఏలేశ్వరం అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్)

: ఏలేశ్వరం పట్టణంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛత హై సేవ' కార్యక్రమం నిర్వహించారు.మున్సిపల్ కమిషనర్ ఎన్ ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మెడిశెట్టి బాబీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వచ్ఛతపైనిర్వహించినప్రమాణకార్యక్రమంలో పాల్గొన్నారు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహనకల్పించేందుకుకృషిచేయాలనిపిలుపునిచ్చారు.అనంతరం పార్కు ఆవరణలో ఎమ్మెల్యేమొక్కలునాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ జ్ఞాన ప్రకాష్,టీడీపీ పార్టీ పట్టణ, రూరల్ అధ్యక్షులు మూది నారాయణ స్వామి, జ్యోతుల పెదబాబు, బొదిరెడ్డి గోపి, సొసైటీ చైర్మన్ పెంటకోట మోహన్, గట్టిం వెంకట రమణ,వాగు రాజేష్, జొన్నాడ వీరబాబు,రుచిరమేష్,బస్వాప్రసాద్,మైరాలకనకరావు, గంగిరెడ్ల మణికంఠ, ఎండగుడి నాగబాబు, పెంద్ర శ్రీను, కోణాల వెంకట రమణ,మాగపు వీరబాబు, నీలి త్రిమూర్తులు, పలివెల వెంకటేష్,మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించిన ఎమ్మెల్యే వరుకుల సత్యప్రభ

## పేదలకు దుప్పట్లు పంపిణీ

ఏలేశ్వరం అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్)

: ఏలేశ్వరం పట్టణం షిరిడి నగర్ లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ పార్టీ నాయకులు బోదిరెడ్డి గోపి మూది నారాయణస్వామి కూటమి శ్రేణులు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి, హాజరైయ్యారు.
ముందుగామాత్మగాంధీవిగ్రహానికిపూలమాల వేసారు.అనంతరం వృద్ధులకు, మహిళలకు నాయకులు చేతులు మీదగా దుప్పట్లు పంపిణీ చేశారు.స్వాతంత్ర సాధనలో మహాత్మా గాంధీ పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు.మహాత్మా గాంధీజీ సూచించిన





అహింస శాంతి, స్వచ్ఛత మార్గాల ద్వారా గ్రామాలుప్రజాజీవితాలుఅభివృద్ధిచెందుతాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు,సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్, వూర కృష్ణ, గొల్లపూడి త్రిమూర్తులు వాగు రాజేష్, జొన్నాడ వీరబాబు, గట్టిం వెంకటరమణ, రుచి రమేష్, ఎండగూడి నాగబాబు, కోణాల వెంకటరమణ, పెంద్ర శ్రీను, వైభోగుల సుబ్బారావు, బస్వా ప్రసాద్, మైరాల కనకారావు, కరణం నాగర్జున, గంగిరెడ్ల మణికంఠ, తలపటి బుజ్జి, పతివాడ అఖిలేష్,సందువోలు సాయి రాజా, కర్రోతు గాంధీ, కోట్ల కృష్ణ,మాగాపు వీరబాబు, రాతిక్రింది సతీష్, పలువురు కూటమి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

ఏలేశ్వరం అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్)

ఏలేశ్వరం టౌన్ షిరిడి నగర్ లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ కేంద్ర మంత్రివర్యులు, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు ఎం.ఎం. పళ్లంరాజు గారి ఆదేశాలు, కాకినాడ జిల్లా అధ్యక్షులు మాదేపల్లి సత్యానంద రావు సూచనల మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఉమ్మిడి వెంకట్రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఉమ్మిడి వెంకట్రావు మాట్లాడుతూ గాంధీజీ





చేసిన స్వాతంత్ర ఉద్యమం, సంస్కరణలను వివరించారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా విభాగ అధ్యక్షులు రామకుర్తి సూర్యనారాయణ, జిల్లా సెక్రెటరీ దంతంశెట్టి చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు దొడ్డిపట్ల సుబ్బరాజు, సమన్వయ కమిటీ సభ్యులు ధోని వెంకటేశ్వర్లు, ఆలేటి అనిల్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా గోడు వినండి.. పోస్టుకార్డులతో ప్రభుత్వానికి ఆర్పీల వినతి

ఏలేశ్వరం అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్)

గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్స్ (RP) తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వినూత్న నిరసన చేపట్టారు. గాంధీజీ చూపిన శాంతియుత మార్గంలో పోస్టుకార్డుల ద్వారా తమ గోడును ప్రభుత్వానికి వినిపించారు.
రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడంలో ఆర్పీలు కీలకంగా పనిచేస్తున్నారని, అయినప్పటికీ తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రధానంగా ఐదు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు:

1. ఆర్పీల ఉద్యోగ భద్రత కల్పించాలి
2. వేతనాలు సకాలంలో చెల్లించాలి
3. పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి



4. పని ఒత్తిడి తగ్గించి సరైన గుర్తింపు ఇవ్వాలి
5. సంక్షేమ పథకాల అమలులో ఆర్పీల పాత్రకు తగిన గౌరవ వేతనం పెంచాలి తమ సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆర్పీలు కోరారు.

# మున్సిపల్ ఎన్నికలకు వైసీపీ సిద్ధం – గడపగడపకు ముద్రగడ్డ గిరిబాబు

## పత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ్డ గిరిబాబు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం షురూ



ఏలేశ్వరం అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్)

:రానున్న నగర పాలక సంస్థ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైఎస్ఆర్సీపీ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. పత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ్డ గిరిబాబు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, శ్రేణులు, అభిమానులు ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గిరిబాబు ప్రతి ఇంటికి వెళ్లి గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, బదిరెడ్డి గోవిందు, సుంకర రాంబాబు, అలమండ నాగేంద్ర,సామంతుల సూర్య కుమార్, జివ్వన వీర్రాజు, వాగు బలరాం,రాచర్ల రమేష్, గోల్లపల్లి కాశీ విశ్వనాథ్, గొల్లపల్లి సురేష్, సఖిరెడ్డి బుజ్జి, తదితరులు పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చీఫ్ ఎలక్షన్ కమీషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చెయ్యాలి సిపిఎం నిరసన

## మహాత్మా గాంధీజీకి నివాళి



(పెద్దాపురం, అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్)

ఓటర్ల జాబితా సర్ ప్రక్రియ నిలిపి వేయాలని,18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని తెలుపుతూ, భారత ఎన్నికల కమీషన్ స్వతంత్రతను కాపాడాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పెద్దాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. సిపిఎం నాయకులు సిరిపురపు శ్రీనివాస్ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నీలపాల సూరిబాబు మాట్లాడుతూ భారదేశం లో ప్రజాస్వామ్యం అపహాస్యం చేయబడుతుందని అన్నారు. దేశం లో ఇప్పటికి 13 కోట్ల ఓట్లు తొలగించరాని అన్నారు. ప్రతిపక్షం లో ఉన్న పార్టీలను ఓడించడానికి ఎలక్షన్ కమిషనర్ని ఉపయోగించుకుంటుందని, అలాగే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.

ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి దారపురెడ్డి క్రాంతి కుమార్, సిపిఎం నాయకులు కేదారి నాగు, కూనిరెడ్డి అప్పన్న, సిరిపురపు మరిడియ్య, డి సత్యనారాయణ, గరగపాటి పెంటయ్య, మహాపాతిన రాంబాబు, నెక్కల నరసింహామూర్తి, గునురి రమణ, రొంగల వీరాజు, సుబలక్ష్మి, హనంతు, కూనిరెడ్డి నరసింహామూర్తి, అరుణ, చింతపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమస్యలు పరిష్కరించండి గాంధీజీ విగ్రహానికి వినతి

(పెద్దాపురం, అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్)



అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లకు 2019 నుండి వేతనాలు పెరగలేదని, ఈ కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, అంగన్వాడీలకు రకరకాల యాప్ లు తెచ్చి పని భారం పెంచారని, డిమాండ్ చేస్తూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సీఐటీయూ ) ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. 2014 నుండి ఇప్పటి వరకు కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ఒక్కరూపాయి కూడా వేతనం పెంచలేదు అని అన్నారు. సన్మానాలా పేరుతో అంగన్వాడీలను పొగడం కాదని కేంద్రం వేతనాలు పెంచాలని డిమాండ్ చేసారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు 26,000 రూ/- ఇవ్వాలని డిమాండ్ చేసారు. రూరల్ లో ఉన్న అంగన్వాడీ వర్కర్లకు, వారి కుటుంబసభ్యులకు కూడా సంక్షేమ పథకాలు అమలు చేయాలని, హెల్పర్ల ప్రమోషన్స్ గైడ్లెన్స్ ఇచ్చిన జీవో 5 ను సవరించాలని, పెండింగ్ లో ఉన్న మినీ సెంటర్ మెయిన్ సెంటర్ గా మార్పు చేయాలని, 1972 పేమెంట్ ఆఫ్ గ్రాట్యూటి చట్టం ప్రకారం సర్వీసులో ఉండి మధ్యలో మానేసి లేక చనిపోయిన వారికి కూడా గ్రాట్యూటీ అమలు చేయాలని, నవచేతన యాప్, ఐవిఆర్ యాప్ రద్దుచేయాలని, పెండింగ్లో ఉన్న టీఎ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు అమ్మాజీ, సావిత్రి, చంటి, నెహ్రూ కుమారి, వరలక్ష్మి, నేహారన్స్, లక్ష్మి, రిథికా, హరిశ,

## భారతీయ సనాతన ఆదర్శ నేత"లాల్ బహుదూర్ శాస్త్రి"

## జగన్నాధపురం లో విగ్రహ కమిటీని సత్కరించిన పౌర సంఘం



అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్)

లాల్ బహుదూర్ శాస్త్రి జీవితం నిరాడంబర రాజకీయ జీవితానికి ప్రత్యక్ష నిదర్శనమని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. జగన్నాధపురం విష్ణు శివ ఆలయం వీధుల్లో వున్న శాస్త్రీజీ విగ్రహాలకు 122 వ జయంతి సందర్భాల్లో విగ్రహ కమిటీ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పౌర సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ శాస్త్రీజీ సనాతన ఆదర్శనేతగా పేర్కొన్నారు. విగ్రహాలు నిలిపిన పెద్దలను ఘనంగా సత్కరించారు. సింహాచలశాస్త్రి ఆచార్యులు వెంకట సుబ్రహ్మణ్యం నీలకంఠం విజయ్ పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ






అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్)

రౌతులపూడి: గాంధీ జయంతిని పురస్కరించుకుని సూర్యోదయ సేవా సంస్థ ఆధ్వర్యంలో రౌతులపూడి ప్రజా వైద్యశాలలో మానవతా సేవా కార్యక్రమం నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు రోగులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం పండ్లు పంపిణీ చేసి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గాంధీజీ సేవా స్ఫూర్తితో అవసరమైన వారికి సహాయం చేస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు మాదన సుబ్బారావుతో పాటు సలాది వినోద్, పన్నీర్ రమేష్, నక్క లోవరాజు, రొంగల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సామర్లకోట రైల్వే స్టేషన్ లో 'స్వచ్ఛత హి సేవా' కార్యక్రమం

(సామర్లకోట అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్)



భారతీయ రైల్వే ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతహి సేవా - 2026 కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 15 వరకు జరగనున్నాయి.శుక్ర వారం సామర్లకోట జంక్షన్ రైల్వే స్టేషన్ లో మహాత్మా గాంధీ జన్మదినంసందర్భంగాస్వచ్ఛతకార్యక్రమాన్ని నిర్వహించారు. క్లీనింగ్ స్టాఫ్ కి స్టీల్ బాటిల్స్ ను కానుక గా. ఇచ్చారు. ప్లాస్టిక్ వాడకం వాడకం తగ్గించాలని ప్యాసింజర్స్ కి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో

ఎడి ఇ.ఎన్ ప్రభాకర్, స్టేషన్ మేనేజర్ రమేష్, హెల్త్ ఇన్స్పెక్టర్ కళ్యాణి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గిరి, కమర్షియల్స్ ఇన్స్పెక్టర్ మధు,ఎస్ఎస్ఇ వర్క్స్ చందు,ఏఎస్ఐ,డిపార్ట్మెంట్ల స్టాఫ్, మరియు కాంట్రాక్ట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా కుట్రలతో అడ్డుకుంటున్నారు: జ్యోతుల నవీన్ కుమార్

యజ్ఞ న్యూస్ కాకినాడ అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్)



ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు దక్కకూడదనే కుట్రతోనే వైసీపీ (గొడ్డలి పార్టీ) నేతలు ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ధ్వజమెత్తారు. బడుగు బలహీనవర్గాలకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో అసెంబ్లీలో బీసీలకు 34% రిజర్వేషన్ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని జీవో నెం.105, 1065 జారీ చేస్తే.. వెంటనే కోర్టుకు వెళ్లి అడ్డుకున్నది ఆ పార్టీ నేతలేనని ఆయన మండిపడ్డారు. అసలు రాష్ట్రంలో ఎన్నికలు జరగకూడదని, ఒకవేళ జరిగినా బీసీలకు రిజర్వేషన్ దక్కకూడదనే కుట్రతోనే వాళ్లు ఇలా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గత వైసీపీ హయాంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34% రిజర్వేషన్ ఇవ్వకపోవడం వల్ల ఏకంగా 16,800 మంది బీసీలు పదవులు కోల్పోయారని, ఇప్పుడు కూడా వారికి ఆ పదవులు రాకూడదన్న కుట్రతోనే సిగ్గులేకుండా కోర్టుకు వెళ్లి మరీ అడ్డుకుంటున్నారని విమర్శించారు.

బీసీలకు 34% రిజర్వేషన్లు ఇస్తే ఎక్కడ వారి రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందో అన్న భయంతోనే న్యాయస్థానంలో పిటిషన్లు వేసి అడ్డుపడుతున్నారని, ఇది బీసీలకు చేస్తున్న తీరని ద్రోహమని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా చేయాలనే అజెండాతోనే వారు ఈ విధంగా అడ్డుతగులుతున్నారని దుయ్యబట్టారు. ఒకపక్క ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు బీసీ రిజర్వేషన్లను పునరుద్ధరించేందుకు అహర్నిశలు కృషి చేస్తుంటే, గొడ్డలి పార్టీ నేతలు మాత్రం ఇలా కుట్రలు చేస్తూ అడ్డుపడుతున్నారని తెలిపారు. వెనుకబడిన వర్గాలను కేవలం ఓటు బ్యాంకులుగా చూడాలనే కుట్రతోనే ఇలా అడ్డుకునే నీచ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

ఎంతమంది అడ్డుకున్నా వెనక్కి తగ్గేది లేదు..

ప్రత్యర్థులు ఎన్ని రకాలుగా అడ్డుకునే ప్రయత్నం చేసినా.. హైకోర్టు తీర్పును గౌరవిస్తూనే, బీసీలకు న్యాయం జరిగేలా సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఆయన స్పష్టం చేశారు. న్యాయపరంగా ఉన్న ప్రతి అవకాశాన్ని ఉపయోగించి స్థానిక సంస్థల్లో 34% రిజర్వేషన్లు కల్పించాలన్న తమ సంకల్పం నెరవేరే వరకు పోరాడుతామన్నారు. సమాజంలో సగానికి పైగా ఉన్న బీసీల అభ్యున్నతి కోసం తాము ఇచ్చిన మాటపై ఎక్కడా వెనక్కి తగ్గబోమని తేల్చి చెప్పారు. నాలుగు దశాబ్దాల క్రితమే 1987లో 20%, 1995లో 34% రిజర్వేషన్లు కల్పించిన చరిత్ర తమదని, బీసీల రాజకీయ సాధికారత అనేది టీడీపీ డీఎన్ఏ లోనే ఉందని నవీన్ కుమార్

## మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతా హి సేవ

## పాల్గొన్న ఎమ్మెల్యే రాజప్ప,డీసీసీబీ చైర్మన్ రామస్వామి

గొల్లప్రోలు, అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్)




మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం సామర్లకోట పట్టణ మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కమిషనర్ కనకారావు ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రోజువారీ విధుల్లో ధరించే యూనిఫారాలను వారు పంపిణీ చేశారు. అనంతరం 'చాయ్ విత్ పబ్లిక్ పర్సన్స్' కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కూర్చొని తేనేటి విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. పట్టణం పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉండాలంటే పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని తెలిపారు. వారి సేవలు వెలకట్టలేనివని, ప్రజల ఆరోగ్యం మరియు పట్టణ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అందుగుల మణికుమారి,సామర్లకోట పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు దొమ్మేటి శ్రీనివాస్, టీడీపీ నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, జనసేన నాయకులు మంచెం సాయిబాబు, మడగల శ్యామ్‌కుమార్, తుమ్మల ప్రసాద్, అత్తిలి కృష్ణ, జనసేన వీర మహిళా విభాగం సభ్యురాలు పెంకే వెంకటలక్ష్మి, మాజీ కౌన్సిలర్ గంగిరెడ్డి కృష్ణమూర్తి ,నల్ల శీను ,వేగు సత్తిబాబు సామర్లకోట ఆసుపత్రి డైరెక్టర్ బొందల రామలక్ష్మి, సుస్మా మోహిని తదితరులు పాల్గొన్నారు.



## హెల్మెట్ ధరిస్తేనే సురక్షిత ప్రయాణం.

## టోల్‌ప్లాజా వద్ద వాహనదారులకు పోలీసుల అవగాహన

గొల్లప్రోలు, అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్)







రోడ్డు భద్రతపై వాహనదారుల్లో అవగాహన కల్పించేందుకు గొల్లప్రోలు పోలీసులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ ఎన్. రామకృష్ణ ఆధ్వర్యంలో టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాహనదారులను ఆపి హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో డ్రైవర్‌తో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పోలీసులు సూచించారు. రహదారిపై వేగంగా వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్ల ప్రమాదాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. వాహనం నడిపేటప్పుడుమొబైల్‌ఫోన్‌వినియోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడపరాదని సూచించారు.హెల్మెట్ కేవలం నిబంధన కోసం కాకుండా ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని పోలీసులు వివరించారు. రహదారి భద్రత విషయంలో ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని ఎస్ఐ రామకృష్ణ సూచించారు. ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకునిరంతరంఅవగాహనకార్యక్రమాలు నిర్వహిస్తామని పోలీసులు తెలిపారు.

## గొల్లప్రోలు మున్సిపల్ శానిటరీ సూపర్‌వైజర్ శివకు 'స్వచ్ఛ వారియర్' అవార్డు.





గొల్లప్రోలు, అక్టోబర్ 02 (ట్రైనెట్ న్యూస్)

: మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా గొల్లప్రోలు మున్సిపాలిటీ శానిటరీ విభాగంలో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.శివకు 'స్వచ్ఛ వారియర్' అవార్డు లభించింది. పారిశుధ్య నిర్వహణ, పట్టణ పరిశుభ్రతకు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఆయనను స్వచ్ఛ ఆంధ్ర--2026 అవార్డుకు ఎంపిక చేశారు.

కాకినాడ స్మార్ట్ సిటీ మీటింగ్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కాకినాడ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్,మేజిస్ట్రేట్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా ఎం.శివ ఈ అవార్డును అందుకున్నారు. పట్టణంలో పారిశుధ్య నిర్వహణ, స్వచ్ఛత కార్యక్రమాల అమలులో శివ చేస్తున్న కృషికి ఈ పురస్కారం గుర్తింపుగా నిలిచింది.

ఈ సందర్భంగా శివను గొల్లప్రోలు మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, పట్టణ ప్రజలు అభినందించారు. స్వచ్ఛత కార్యక్రమాల్లో మరింత ఉత్సాహంతో పనిచేసి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
శనివారం, అక్టోబర్,03, 2026
www.trinetnews.com

# బాపు బొమ్మ సాక్షిగా..
# బరితెగించిన మందు మాఫియా!




**గాంధీ జయంతికే ఎసరు: డ్రైడే నాడు 'బ్లాక్' దందా.. క్వార్టర్ రూ.250!**
**వైన్‌షాపులకే తాళాలు.. గల్లీల్లో మాత్రం ఏరులై పారుతున్న మద్యం..**
**అడిగిందే తడవు.. ఏ బ్రాండ్ కావాలన్నా ఇళ్లలోనే డంప్‌లు**
**నిఘా వ్యవస్థకు నెలనెలా 'మామూలేనా'?**

**లహైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 02:**
జాతిపిత మహాత్మా గాంధీ జీవితాంతం మద్యం మహమ్మారికి వ్యతిరేకంగా పోరాడారు. సమాజం మద్యానికి దూరంగా ఉండాలన్న ఆయన ఆశయాలను గౌరవిస్తూ ప్రభుత్వం ఏటా అక్టోబర్ 2న డ్రైడే ప్రకటిస్తుంది. కానీ రాజధాని నగరంలో క్షేత్రస్థాయి పరిస్థితి చూస్తే ఆ బాపు ఆశయాలు బస్తీ సందుల్లో బూడిదపాలవుతున్నాయి. అధికారికంగా వైన్‌షాపులు, బార్లకు తాళాలు పడినా.. గల్లీల్లో మాత్రం మద్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు పెగ్గులుగా సాగుతోంది. బోర్డులకే డ్రైడే పరిమితమైందని, తమ దందాకు కాదంటూ అక్రమార్కులు యథేచ్ఛగా బరితెగించి విక్రయాలు సాగిస్తున్నారు.

ప్రభుత్వ ధరకు రెట్టింపు దోపిడీ.. క్వార్టర్‌కు రూ.250 వసూలు!

డ్రైడే వచ్చిందంటే చాలు మద్యం ప్రియుల బలహీనతే పెట్టుబడిగా అక్రమార్కులు కాసుల వర్షం కురిపించుకుంటున్నారు. సాధారణ రోజుల్లో ఎమ్మార్పీ రూ.180 ఉండే ఆర్డినరీ క్వార్టర్ బాటిల్ ధరను ఏకంగా రూ.250కి పెంచేశారు. ఇక ప్రీమియం బ్రాండ్లపై అయితే అదనంగా రూ.100 నుంచి రూ.150 వరకు బాదేస్తున్నారు. రూ.170 ఉండే బీరును సైతం రూ.260 నుంచి రూ.300 వరకు అమ్ముతున్నారు. షాపులు ఎక్కడా తీయరని, దొరకడమే ఎక్కువని, నచ్చితే తీసుకోవచ్చంటూ కస్టమర్ల ముఖం మీదే ఖరాఖండీగా చెబుతూ నిలువుదోపిడీకి తెరలేపారు.

ఏ బ్రాండ్ అడిగినా రెడీ.. లోకల్ టు ఇంపోర్టెడ్ దాకా ఇంట్లోనే స్టాక్!

ఈ అక్రమ విక్రయాల్లో కేవలం చౌకబారు మద్యం మాత్రమే దొరుకుతుందనుకుంటే పొరపాటే. రెగ్యులర్ వైన్‌షాపుల్లో కూడా దొరకని స్థాయిలో రకరకాల బ్రాండ్లు ఈ రహస్య అడ్డాల్లో గుట్టలుగా పోసి ఉంచారు. రాయల్ స్టాగ్, ఇంపీరియల్ బ్లూ, బ్లెండర్స్ ప్రైడ్, సిగ్నేచర్ వంటి పాపులర్ విస్కీలతో పాటు మ్యాన్షన్ హౌస్ బ్రాందీ, ప్రీమియం బీర్లు, విదేశీ బ్రాండ్లు సైతం అడిగిందే తడవుగా చేతికి అందుతున్నాయి. ముందురోజే వైన్‌షాపుల సిండికేట్లతో కుమ్మక్కై కార్టన్ల కొద్దీ సరుకును తరలించి, నివాస గృహాల అటకలు, కిరాణా దుకాణాల వెనుక గదులు, పాత గోదాముల్లో డంప్ చేసి ఆర్డర్ రాగానే క్షణాల్లో బయటకు తీస్తున్నారు.

బస్తీలే అడ్డాలు.. సింగరేణి కాలనీ, నందనవనం కేంద్రంగా పక్కా నెట్‌వర్క్!

నగరంలోని మురికివాడలు, బస్తీ ప్రాంతాలనే ఈ మాఫియా తమ సురక్షిత స్థావరాలుగా మార్చుకుంది. సింగరేణి కాలనీ, నందనవనం, చంపాపేట్ సమీపంలోని లక్ష్మీనరసింహ నగర్, యాదగిరి నగర్ వంటి ప్రాంతాల్లో ఈ అక్రమ దందా విచ్చలవిడిగా కొనసాగుతోంది. చిన్న చిన్న అద్దె గదులు, ఇరుకైన సందుల్లోని పెంకుటిళ్లను గోదాములుగా వాడుకుంటూ, కేవలం తెలిసిన కస్టమర్లకే ఫోన్లలో సమాచారం ఇస్తూ వ్యవహారం నడిపిస్తున్నారు. ఎక్కడికి రావాలో సంకేతాలు ఇచ్చి, నగదు తీసుకోగానే నల్ల కవర్లలో బాటిళ్లు పెట్టి గుట్టుచప్పుడు కాకుండా పంపించేస్తున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా పాత బైకులు, ఆటోల సీట్ల కింద దాచి బస్తీ సరిహద్దులు దాటించే డెలివరీ నెట్‌వర్క్ కూడా నడుస్తుండటంతో చీకటి పడేకొద్దీ అనుమానాస్పద వ్యక్తుల రాకపోకలు పెరిగి స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

ఎక్సైజ్ నిఘా నిద్రపోతోందా..

ప్రతి ఏటా డ్రైడేకి ముందు ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా, చెక్‌పోస్టులు, విస్తృత గస్తీ అంటూ ఆర్భాటంగా ప్రకటనలు జారీ చేస్తుంది. మరి క్షేత్రస్థాయిలో కళ్లముందే ఇంత బహిరంగంగా గల్లీగల్లీకీ మద్యం దొరుకుతుంటే ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్, లోకల్ పోలీస్ యంత్రాంగం ఏం చేస్తోందన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. వైన్‌షాపుల నుంచి ముందురోజే వందల పెట్టెల మద్యం బస్తీలకు ఎలా తరలిపోయిందో డిపో అధికారులు గుర్తించలేకపోవడం, స్థానికంగా ఇంత పెద్దఎత్తున సరుకు నిల్వ ఉన్నా ఇంటెలిజెన్స్‌కు సమాచారం లేకపోవడం వెనుక లోతైన లోపాలు కనిపిస్తున్నాయి. స్థానిక సిబ్బందికి నెలవారీ మామూళ్లు ముడుతుండటం వల్లే అంతా తెలిసినా కళ్లు మూసుకుంటున్నారన్న ఆరోపణలు స్థానికుల నుంచి బలంగా వినిపిస్తున్నాయి.

వ్యవస్థ కదలాలి.. అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి!

గాంధీ జయంతి నాడు డ్రైడే అనేది కేవలం ప్రభుత్వ క్యాలెండర్లకు, ప్రకటనలకే పరిమితమైతే చట్టంపై సామాన్యుడికి నమ్మకమే లేకుండా పోతుంది. బస్తీల్లోని పేద, కార్మిక వర్గాల శ్రమను దోచుకుంటూ వారి బలహీనతలను సొమ్ము చేసుకుంటున్న ఈ అక్రమ సిండికేట్‌పై ఉన్నతాధికారులు ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. స్థానిక సిబ్బంది ప్రమేయం లేకుండా ప్రత్యేక నిఘా బృందాలతో సింగరేణి కాలనీ, నందనవనం తదితర ప్రాంతాల్లో తక్షణమే మెరుపు దాడులు నిర్వహించాలి. కేవలం క్వార్టర్లు అమ్ముతున్న చిరు వ్యాపారులను మాత్రమే కాకుండా, వారికి టోకుగా మద్యం సరఫరా చేసిన వైన్‌షాపుల లైసెన్సులను రద్దు చేసి, సిండికేట్ సూత్రధారులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినప్పుడే వ్యవస్థపై భయం పుడుతుంది.

# స్వచ్ఛత--సుపరిపాలనకు ఆహార, ప్రజా పంపిణీ శాఖ ప్రత్యేక చర్యలు
# ప్రత్యేక ప్రచారం--6 కింద శుభ్రత కోసం 949 ప్రాంతాల గుర్తింపు

**-సమీక్షకు 44 వేలకుపైగా ఫైళ్లు**
**-ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 (ట్రైనెట్ న్యూస్):**
పెండింగ్ అంశాల పరిష్కారానికి ఆహార, ప్రజా పంపిణీ శాఖ (డీఎఫ్‌పీడీ) తన అనుబంధ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలతో కలిసి 'ప్రత్యేక ప్రచారం--6'ను ముమ్మరంగా నిర్వహిస్తోంది. 'స్వచ్ఛతను వ్యవస్థీకరించడం--పెండింగ్ అంశాలను తగ్గించడం' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.

కార్యాలయాల్లో పరిశుభ్రత, రికార్డుల సమర్థ నిర్వహణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, ఈ-వ్యర్థాలతోపాటు పనికిరాని వస్తువుల తొలగింపు, కార్యాలయ విధానాల సరళీకరణపై ఈ ప్రచారంలో ప్రధానంగా దృష్టి సారించారు. తద్వారా సమర్థమైన, ప్రజా కేంద్రీకృత పాలనను మరింత బలోపేతం చేయాలని శాఖ లక్ష్యంగా పెట్టుకుంది.

**శుభ్రత కోసం 949 ప్రాంతాలు**

ఆహార, ప్రజా పంపిణీ శాఖతోపాటు దాని అనుబంధ కార్యాలయాల్లో శుభ్రపరిచేందుకు మొత్తం 949 ప్రాంతాలను గుర్తించారు. కార్యాలయాల్లో స్థలాన్ని సమర్థంగా వినియోగించడంతోపాటు ఆదాయం సమకూర్చేందుకు పనికిరాని వస్తువులు, ఈ-వ్యర్థాలను గుర్తించి తొలగించే ప్రక్రియను కూడా చేపట్టారు.

**పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి**

పెండింగ్ వ్యవహారాలను వేగంగా పరిష్కరించే కార్యక్రమంలో భాగంగా పార్లమెంట్ సభ్యుల నుంచి అందిన 13 వినతులు, 691 ప్రజా ఫిర్యాదులు, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ఐదు అంశాలు, ప్రజా ఫిర్యాదులకు సంబంధించిన 17 అప్పీళ్లను గుర్తించారు. వీటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

**44,175 ఫైళ్ల సమీక్ష**






రికార్డుల సమగ్ర నిర్వహణ కార్యక్రమంలో భాగంగా 31,117 భౌతిక ఫైళ్లు, 13,058 ఈ-ఫైళ్లను సమీక్ష కోసం గుర్తించారు. వీటిలో కాలం చెల్లిన 3,875 ఫైళ్లను ఇప్పటికే పరిశీలించి, తొలగించేందుకు ఎంపిక చేశారు.

ప్రస్తుతం ప్రధానమంత్రి కార్యాలయానికి సంబంధించిన వినతులు, నిబంధనలు--ప్రక్రియల సరళీకరణ అంశాలు, అంతర్ మంత్రిత్వశాఖల సూచనలు ఏవీ పెండింగ్‌లో లేవని అధికారులు తెలిపారు. అయితే కొత్తగా వచ్చే అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు.

నిర్దేశిత గడువులోగా ప్రత్యేక ప్రచారం--6 లక్ష్యాలన్నింటినీ సాధించి, తమ కార్యాలయాల్లో సామర్థ్యం, పరిశుభ్రత, సుపరిపాలనను మరింత పటిష్ఠం చేస్తామని ఆహార, ప్రజా పంపిణీ శాఖ తెలిపింది.

# తెలంగాణ ప్రజా రవాణాలో డిజిటల్ విప్లవం
# ఆర్టీసీ--మెట్రో ఉమ్మడి పాస్, 'MeeTicket' యాప్ ప్రారంభం

**-12 సంవత్సరాల తర్వాత ఆటో రిక్షా చార్జీల సవరణ చేస్తూ జీవో విడుదలలి**
**-మంత్రులకు డబ్బులు ఇచ్చి ఆర్టీసీ - మెట్రో కామన్ పాస్ లు కొనుగోలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
**-కామన్ పాస్ ద్వారా రేపు బేగంపేట నుండి మెట్రోలో అనంతరం ఆర్టీసీ -బస్సులో ప్రయాణం చేయనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు**










**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 02:**
తెలంగాణ ప్రజా రవాణా వ్యవస్థను మరింత ఆధునికంగా, సమగ్రంగా, ప్రయాణికులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది.,

టీజీఎస్ఆర్టీసీ, హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ సంయుక్తంగా ఆర్టీసీ - మెట్రో కామన్ పాస్, 'వీవమఱఎెవ్' మొబైల్ యాప్, డిజిటల్ వీక్లీ బస్ పాస్లను అందుబాటులోకి తీసుకొచ్చాయి. హైదరాబాద్ ప్రజాభవన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కామన్ పాస్, వీవమఱఎెవ్ యాప్, డిజిటల్ వీక్లీ బస్ పాస్‌లను లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు వివేక్ వెంకటస్వామి, మహమ్మద్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**ఒకే పాస్‌తో ఆర్టీసీ -మెట్రో ప్రయాణం**

హైదరాబాద్‌లో ప్రతిరోజూ భారీ సంఖ్యలో ప్రజలు ఆర్టీసీ బస్సులు, మెట్రో రైళ్లను వినియోగిస్తున్న నేపథ్యంలో రెండు ప్రజా రవాణా వ్యవస్థలను అనుసంధానం చేస్తూ కామన్ పాస్‌ను ప్రవేశపెట్టారు. ఈ పాస్‌తో ఓఆర్ఆర్ పరిధిలో నడిచే టీజీఎస్ఆర్టీసీ సిటీ బస్సుల్లో (పుష్పక్ మినహా), మెట్రో రైళ్లలో ప్రయాణించవచ్చు. కామన్ పాస్‌లు అన్ని మెట్రో స్టేషన్లలో అందుబాటులో ఉంటాయి. మొదటిసారి కార్డు తీసుకునేటప్పుడు రూ.100 డిపాజిట్ చెల్లించాలి. కార్డును తిరిగి అప్పగించినప్పుడు ఆ మొత్తాన్ని రీఫండ్ చేస్తారు.

కామన్ పాస్ ధరలు:- రోజువారీ పాస్ - రూ.400 - మెట్రో - రూ.300 - ఆర్టీసీ - రూ.100- నెలవారీ పాస్ - రూ. 8,500 - మెట్రో - రూ.7,000 - ఆర్టీసీ - రూ.1,500

ఈ కామన్ పాస్ ద్వారా మెట్రో స్టేషన్ల నుంచి నివాస, వాణిజ్య ప్రాంతాలకు లాస్ట్ మైల్ కనెక్టివిటీ మరింత సులభతరం కానుంది. ప్రజా రవాణా వినియోగం పెరగడం ద్వారా ట్రాఫిక్ రద్దీ, వాహన కాలుష్యం తగ్గించేందుకు కూడా ఇది దోహదపడుతుంది. MeeTicket' యాప్‌తో డిజిటల్ ప్రయాణం

సిటీ బస్సు ప్రయాణికుల కోసం టీజీఎస్ఆర్టీసీ 'MeeTicket' మొబైల్ యాప్ను అందుబాటులోకి తీసుకొచ్చింది.

- మొబైల్‌లోనే బస్ టికెట్లు కొనుగోలు చేయవచ్చు
- బోర్డింగ్ పాయింట్, గమ్యస్థానాన్ని ఎంచుకోవచ్చు
- ఆన్‌లైన్‌లో చెల్లింపు చేయవచ్చు.
- డైనమిక్ QR కోడ్‌తో డిజిటల్ టికెట్ పొందవచ్చు
- రోజువారీ, వారపు, నెలవారీ పాస్‌లను పొందవచ్చు.
- దీంతో కాగితపు టికెట్ల అవసరం తగ్గడంతో పాటు నగదు, చిల్లర సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ప్రయాణికుల సమయం కూడా ఆదా అవుతుంది.

రూ.600తో డిజిటల్ వీక్లీ బస్ పాస్

రోజువారీ ప్రయాణికుల సౌకర్యార్థం రూ.600తో డిజిటల్ వీక్లీ బస్ పాస్ను ప్రారంభించారు. MeeTicket యాప్ ద్వారా ఈ పాస్‌ను కొనుగోలు చేసుకోవచ్చు. డైనమిక్ౠ= కోడ్‌తో కూడిన పాస్‌ను బస్సులో సులభంగా వినియోగించుకోవచ్చు. పాస్ గడువు పూర్తయిన తర్వాత యాప్ ద్వారానే రెన్యూవల్ చేసుకునే సదుపాయం కల్పించారు.

మంత్రులతో కలిసి కామన్ పాస్ ప్రయాణం

కామన్ పాస్ విధానాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా రాష్ట్ర మంత్రుల కోసం వన్‌డే కామన్ పాస్‌లను కొనుగోలు చేశారు. శనివారం ఉదయం 10 గంటలకు బేగంపేట మెట్రో స్టేషన్ నుంచి కామన్ పాస్‌తో మెట్రోలో ప్రయాణించి, అనంతరం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

ఆటో రిక్షా చార్జీల సవరణ

ప్రజా రవాణా వ్యవస్థలో ఆర్టీసీ, మెట్రోతో పాటు ఆటో రంగాన్ని కూడా కీలక భాగస్వామిగా గుర్తిస్తూ ప్రభుత్వం 12 ఏళ్లుగా తర్వాత ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆటో రిక్షా చార్జీలను సవరించింది. గతంలో 14.02.2014న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన +.ా.వీం.చీశీ.20 ప్రకారం అమల్లో ఉన్న చార్జీలను తాజాగా సవరించారు.

సవరించిన ఆటో చార్జీలు

- మొదటి 1.6 కిలోమీటర్లకు కనీస చార్జీ: రూ.30
- ప్రతి తదుపరి కిలోమీటర్‌కు: రూ.14
- నిరీక్షణ చార్జీ: నిమిషానికి రూ.0.75
- అర్హత కలిగిన సామాను ప్యాకేజీ చార్జీ: రూ.0.50
- గరిష్ఠ సామాను పరిమితి: 100 కిలోలు
- రాత్రి 11 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు సాధారణ చార్జీకి 1.5 రెట్లు

ఆటో డ్రైవర్ల జీవనోపాధి, పెరిగిన నిర్వహణ వ్యయాలు, ప్రయాణికుల ప్రయోజనాలను సమతుల్యం చేస్తూ ఈ చార్జీల సవరణ చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది.

**ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు**

ఆటో డ్రైవర్లు ప్రజా రవాణా వ్యవస్థలో కీలక భాగస్వాములని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆటో డ్రైవర్ల సమస్యలు, జీవనోపాధి, సంక్షేమాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుంటుందని చెప్పారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తామని వెల్లడించారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమంతో పాటు ఆటో కార్మికుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలిలి ఆర్టీసీకి ప్రస్తుతం నెలకు రూ.300 కోట్లు విడుదల చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.అదనంగా మరో రూ.50 కోట్లు కలిపి నెలకు మొత్తం రూ.350 కోట్లు విడుదల చేసి, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరారు. ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తూ మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామని, ఈ పథకం ద్వారా ఆర్టీసీపై పెరిగిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందిని అభినందించారు.గ్రామీణ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వరకు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతం అయితే ట్రాఫిక్ రద్దీ, వాహన కాలుష్యం తగ్గుతాయని తెలిపారు.

**ఫస్ట్ మైల్ - లాస్ట్ మైల్ కనెక్టివిటీపై ప్రత్యేక దృష్టి**

ఆర్టీసీ, మెట్రో, ఆటో సేవలను సమన్వయం చేస్తూ ప్రజలకు సులభమైన ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు.ఫస్ట్ మైల్ - లాస్ట్ మైల్ కనెక్టివిటీపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఆర్టీసీ, మెట్రోతో పాటు ఆటో రంగాన్ని కూడా ప్రజా రవాణా వ్యవస్థలో భాగస్వామ్యం చేస్తూ సమగ్ర రవాణా వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

**విజన్--2047లో ప్రజా రవాణాకు ప్రాధాన్యత**

విజన్--2047ను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్ తరాలకు అనుగుణంగా సమగ్ర ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్‌లో ఆర్టీసీ, మెట్రో, ఆటో తదితర రవాణా వ్యవస్థలను టెక్నాలజీతో అనుసంధానం చేస్తామని చెప్పారు.ప్రయాణికులకు సులభమైన, సురక్షితమైన, వేగవంతమైన రవాణా సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.భవిష్యత్‌లో మరిన్ని రవాణా సేవలను ఒకే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పైకి తీసుకురావడానికి చర్యలు చేపడతామని తెలిపారు.

హైదరాబాద్ అభివృద్ధికి రూ.52 వేల కోట్ల పనులు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ప్రజాపాలనలో హైదరాబాద్ నగర అభివృద్ధికి రూ.52 వేల కోట్ల విలువైన మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నాయని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్లు, ఫ్లైఓవర్లు, బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు, తాగునీటి వసతులు తదితర రంగాల్లో భారీగా పనులు చేపడుతున్నామని చెప్పారు.

హెచ్ఎండీఏ పరిధిలో రూ.35 వేల కోట్లతో రోడ్లు, ఫ్లైఓవర్లు, బ్రిడ్జిల వంటి మౌలిక వసతుల పనులు చేపట్టామని, జీహెచ్ఎంసీ , వాటర్ వర్క్స్, అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు తదితర అభివృద్ధి పనులతో కలిపి నగరంలో మొత్తం రూ.52 వేల కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

మెట్రో విస్తరణకు రూ.38 వేల కోట్లతో ఫేజ్--2

హైదరాబాద్‌లో ప్రజా రవాణాను మరింత మెరుగుపరిచేందుకు మెట్రో రైల్‌ను 122 కిలోమీటర్ల మేర విస్తరించనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఓల్డ్ సిటీ, ఎయిర్‌పోర్టు, పటాన్‌చెరు, హయత్‌నగర్ ప్రాంతాలకు మెట్రో కనెక్టివిటీ కల్పించేందుకు సుమారు రూ.38 వేల కోట్లతో ఫేజ్--2 ప్రాజెక్టును చేపట్టనున్నట్లు చెప్పారు.

ఆర్ఆర్ఆర్ -ఓఆర్ఆర్
అనుసంధానానికి రేడియల్ రోడ్లు

హైదరాబాద్ అభివృద్ధిని నగర పరిధి దాటి రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు 362 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్డు (RRR) ప్రాజెక్టును చేపట్టామని భట్టి విక్రమార్క తెలిపారు. ఆర్ఆర్ఆర్ -ఓఆర్ఆర్ లను అనుసంధానం చేస్తూ 21 రేడియల్ రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటికే 10 రోడ్ల అలైన్‌మెంట్‌కు అనుమతులు ఇచ్చామని, రెండు రోడ్ల పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. హైదరాబాద్ నగరానికి కీలకమైన మూసీ నది పునరుజ్జీవనానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని భట్టి విక్రమార్క తెలిపారు.సుమారు 55--56 కిలోమీటర్ల మేర ప్రవహించే మూసీని ప్రక్షాళన చేసి నగరానికి మెరుగైన పర్యావరణ వాతావరణాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. హైదరాబాద్‌లో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు డీజిల్ ఆర్టీసీ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడుతున్నామని తెలిపారు.ఇప్పటికే 550 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వచ్చాయని, భవిష్యత్‌లో మరో 2,200 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. ఆటో డ్రైవర్లు డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా మార్చుకునేందుకు రెట్రోఫిట్టింగ్ కోసం రూ.200 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ అభివృద్ధి

హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.ఈ ప్రాజెక్టుల ద్వారా హైదరాబాద్‌లో పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ప్రజా రవాణాలో కొత్త అధ్యాయానికి శ్రీకారం

ఆర్టీసీ - మెట్రో కామన్ పాస్, వీవమఱఎెవ్ యాప్, డిజిటల్ బస్ పాస్‌లతో తెలంగాణ ప్రజా రవాణా వ్యవస్థలో డిజిటల్ మార్పులకు శ్రీకారం చుట్టామని ప్రభుత్వం పేర్కొంది. ప్రజలకు మెరుగైన రవాణా రవాణా రంగ కార్మికులకు మెరుగైన సంక్షేమం అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్‌లు పట్నం మహేందర్ రెడ్డి, అద్దంకి దయాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ు+ూ=ుజ ఎండీ నాగిరెడ్డి, హైదరాబాద్ మెట్రో ప్రభుత్వ సలహాదారు

# ఐఐఏసీలో మొక్కలు నాటిన కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్

## మనసు పరిశుభ్రంగా ఉన్నప్పుడే నిజమైన స్వచ్ఛత

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 (త్రినెట్ న్యూస్):**

ప్రత్యేక ప్రచారం--6, 'స్వచ్ఛతా హీ సేవ--2026'లో భాగంగా కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని వసంత్‌కుంజ్ ఇండియా ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ (ఐఐఏసీ) ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని 'ఏక్ పేడ్ మా కే నామ్' నినాదంతో అక్టోబర్ 1న చేపట్టిన ఈ కార్యక్రమానికి కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) అర్జున్ రామ్ మేఘ్వాల్ నాయకత్వం వహించారు.

శాసన విభాగం, న్యాయ వ్యవహారాల శాఖ కార్యదర్శి, ఐఐఏసీ చైర్‌పర్సన్ డాక్టర్ రాజీవ్ మణి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అర్జున్ రామ్ మేఘ్వాల్ మాట్లాడుతూ.. వీధులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రంగా ఉంచడంతోనే పరిశుభ్రత పూర్తికాదని, స్వచ్ఛమైన మనసు, మంచి ఆలోచనలు, సమాజం పట్ల బాధ్యతతోనే నిజమైన పరిశుభ్రత ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. 'స్వచ్ఛతా హీ సేవ' ప్రజా ఉద్యమమని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

మహాత్మా గాంధీ 1917లో చంపారన్‌లో చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాలను మంత్రి గుర్తుచేశారు. పరిశుభ్రత, క్రమశిక్షణ, సేవాభావం స్వతంత్ర, స్వావలంబన భారతదేశంపై గాంధీజీ దార్శనికతలో అంతర్భాగమని తెలిపారు. చంపారన్ ఉద్యమం మనకు నేర్పిన పాఠం నేటికీ ప్రాసంగికమని, స్వచ్ఛత అనేది కేవలం ప్రచారం మాత్రమే కాకుండా పరస్పర సహకారం, సమష్టి బాధ్యతతో కూడిన మహోన్నత లక్ష్యమని వివరించారు.



అందరి సమష్టి కృషితో ఐఐఏసీ ప్రపంచస్థాయి సమర్థవంతమైన, విశ్వసనీయ మధ్యవర్తిత్వ కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. పారదర్శకత, క్రమశిక్షణ, సేవాభావాన్ని ఈ సంస్థ ప్రతిబింబించాలని సూచించారు.

డాక్టర్ రాజీవ్ మణి మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత, మానసిక పరిశుభ్రత ఒకదానితో మరొకటి ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు. సంస్థలు స్థిరమైన పర్యావరణ విధానాలను అవలంబిస్తూ స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధనకు తోడ్పడాలని కోరారు. అంతర్జాతీయ మధ్యవర్తిత్వానికి భారత్‌ను ప్రాధాన్య కేంద్రంగా తీర్చిదిద్దడంలో ఐఐఏసీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

ఐఐఏసీ సీఈఓ నవీన్ కుమార్ సింగ్ అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధికి ఐఐఏసీ కట్టుబడి ఉందని వెల్లడించారు. పరిశుభ్రత కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ పచ్చదనం, స్థిరమైన పర్యావరణాన్ని ప్రోత్సహిస్తామని ప్రతిజ్ఞ చేయడంతో కార్యక్రమం ముగిసింది.

# 'తత్వం'లో క్లైమాక్స్‌ను ఎవరూ గెస్ చేయలేరు: హీరో దినేష్ తేజ

**అక్టోబర్ 2 (త్రినెట్ న్యూస్):**

అర్జున్ కోలా దర్శకత్వంలో దినేష్ తేజ్, దక్షిక.కె హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'తత్వం' త్రయతి ఇషాని క్రియేషన్స్, ఎస్.కె.ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో శీమకుర్తి వంశీ కృష్ణ , శ్వేత పసుపులేటి ఈ చిత్రాన్ని నిర్మించారు. మర్డర్ మిస్టరీ జానర్ సినిమాల్లో ఉండే ఉత్కంఠ, స్క్రీన్‌ప్లేతో ఓ వైవిధ్యమైన కథాంశంతో ప్రేక్షకులకు థ్రిల్ కలిగించే అంశాలతో రాబోతున్న చిత్రం 'తత్వం'. ఇటీవల విడుదల ఈ చిత్రం ట్రైలర్‌కు, పాటలకు అనూహ్యమైన స్పందన వచ్చింది. రేపు చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో దినేష్ తేజ బుధవారం పాత్రికేయులతో ముచ్చటించారు. థ్రియేటికల్ విడుదలకు సిద్ధమైంది.

తత్వం సినిమాను ఒప్పుకోవడానికి రీజన్ ఏమిటి? ఈ సినిమాలో ఎవరూ గెస్ చేయలేని ట్విస్ట్‌లు.. క్లైమాక్స్‌లో ఉండే ఎమోషన్.. తనకు తాను ఏమీ తెలుసుకున్నాడు తనకు ఏమీ తత్వం బోధపడింది అనే పాయింట్‌తో పాటు టోటల్ ఈ మర్డర్ మిస్టరీ థ్రిల్లర్ కొత్తగా అనిపించింది. రేపు థియేటర్‌లో జనాలు కూడా అదే ఫీలవుతారు.

**ఇది ఎలాంటి కథ?**

మూఢనమ్మకంకు నమ్మకం మధ్య ఓ సన్నని గీత ఉంటుంది. దాని చుట్టే ఈ కథ తిరగుతుంది. 2000వ సంవత్సరంలో నడిచే కథ ఇది.

ఈ సినిమా సమయంలో మీకు యాక్సిడెంట్ **జరిగిందని తెలిసింది?**

ఈ సినిమాకు జరిగిన నెగెటివ్‌లతో అన్నీ ఈ సినిమాకు దిష్టి పోయింది అనుకుంటున్నాం. మా సినిమా కంటెంట్ చాలా గట్టిది. ఈ సినిమా ప్రమోషన్ టైమ్‌లో నాకు హీరోయిన్‌కు యాక్సిడెంట్ జరిగింది. నాకు ఇది సెకండ్ లైఫ్. డే వన్ రోజు కథ విన్నప్పుడు నాలో ఎలాంటి నమ్మకం ఉందే ఈ రోజుకు అంతకు మించి ఈ చిత్రం విజయంపై విశ్వాసం ఉంది. ఆడియన్స్‌కు సినిమా తప్పకుండా నచ్చుతుంది. అందరూ నన్ను నీ ఫ్రైడే ఎప్పుడూ నీ టైమ్ ఎప్పుడూ అంటుంటారు.. తప్పకుండా ఈసినిమాతో ఆ రోజు వస్తుంది. నిజాయితీగా నా పని నేను చేసుకుంటూ మంచి సినిమాల్లో నటిస్తాను. కొత్తదనం ఉన్న సినిమాలు తెలుగు ఆడియన్స్ ఆదరిస్తుంటారు. తప్పకుండా ఈ సినిమాను కూడా అదే కోవలో విజయాన్ని ఇస్తారని అనుకుంటున్నాను. ఈ సినిమాకు కథే మా ధైర్యం, ఆడియన్సే మా బలం. ఇలాంటి సినిమాలు విజయం సాధిస్తే మా అందరిలో కూడా నమ్మకం కలుగుతుంది. ఈ సినిమా క్లైమాక్స్ అందరి మనసులను



తాకుతుంది

మీరు ఎదురుచూస్తున్నకమర్షియల్ సక్సెస్ ఈ **సినిమాతో వస్తుందని అనుకుంటున్నారా?**

కమర్షియల్ సక్సెస్ ఒక్కటే చూడటం లేదు. కొన్ని సినిమాలు చేస్తున్నప్పుడు. ఈ కథ చెప్పాలని అనిపించి చేసిన సినిమా. ఇది కూడా నావెల్టీ కథ కాబట్టి చేశాను. ఇది నటుడిగా నాకు పూర్తి సంతృప్తి నిచ్చిన సినిమా ఇది. ఇలాంటి కథలు చేయడం వల్ల ఆడియన్స్‌లో మంచి రెస్పెక్ట్ వస్తుంది.

మీకు ఈ సినిమాలో పాత్ర పర్సనల్‌గా ఎంత వరకు శాటిస్‌ఫాక్షన్ ఇచ్చింది?

పర్సనల్‌గా నేను ఏ రోల్ చేసిన పూర్తి సంతృప్తిగానే చేస్తాను. హండ్రెడ్ పర్సెంట్ న్యాయం చేస్తాను.

**వెబ్‌సిరీస్‌లు ఒప్పుకోవడం లేదా?**

ఓటీటీ వెబ్‌సిరీస్ ఆఫర్లు వచ్చాయి. అంత శాటిస్‌ఫాక్షన్ కథలు రాలేదు. అందుకే ఒప్పుకోలేదు.

**ప్రస్తుతం చేస్తున్న సినిమాలు?**

హుషారు -2తో పాటు విజయనగరం బ్యాక్‌డ్రాప్‌తో ఓ యాక్షన్ డ్రామా చేశాను. సతీష్ వేగేశ్న కథా కేళి ఉంది

తత్వంతో మీకు ఎలాంటి గుర్తింపు వస్తుందని అనుకుంటున్నారు?

ఈ సినిమా తరువాత కొత్త కథలతో వచ్చే రచయితలకు నేను కూడా ఒక ఆప్షన్‌గా ఉంటాననే నమ్మకం ఉంది. ఈ సినిమాకు ఫేస్ చేసిన స్ట్రగుల్స్ ఏ సినిమాకు ఫేస్ చేయలేదు.. దర్శక, నిర్మాతలు కూడా ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఈ సినిమాను ఈ స్టేజ్ వరకు తీసుకొచ్చారు.

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు: ఉత్సాహంగా పాల్గొన్న 'మా ఆర్ట్స్' బృందం, జనసేన నేతలు.

**విజయవాడ, అక్టోబర్ 2 (త్రినెట్ న్యూస్):**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. నిర్వాహకులు చంటి, బాబిల ప్రత్యేక ఆహ్వానం మేరకు 'మా ఆర్ట్స్' ప్రతినిధులు ఈ ఉత్సవాల్లో పాల్గొని బాపూజీకి ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు నేటి తరానికి నిరంతరం ఆదర్శనీయమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని వక్తలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రముఖ నాయకులు రత్నం నాగేశ్వరరావు, గంటా రామ్మోహన్ రావు, కాట్రగడ్డ రాంబాబు, పేర్ల గోపాల స్వామి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వీరితో పాటు 'మా



ఆర్ట్స్' సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు చంటి, బాబిలకు అతిథులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# పెద్ద సినిమాల పోటీలోనూ మా సినిమా అద్భుతాలు సృష్టిస్తుందనే నమ్మకం ఉంది: 'బా బా బ్లాక్ షీప్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నిర్మాత వేణు దోనేపూడి

**అక్టోబర్ 2 (త్రినెట్ న్యూస్):**

అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించేలా డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రూపొందుతోన్న న్యూ ఏజ్ క్రైమ్ కామెడీ 'బా బా బ్లాక్ షీప్'. దోనేపూడి చక్రపాణి సమర్పణలో చిత్రాలయం స్టూడియోపై వేణు దోనేపూడి నిర్మిస్తున్న ఈ మూవీకి గుణి మంచికంటి దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోబర్ 9న సినిమా రిలీజ్ అవుతుంది. టిను ఆనంద్, ఉపేంద్ర లిమాయె, జార్జ్ మరియన్, అక్షయ్ లగుసాని , విష్ణు ఓయ్, కార్తికేయ, విస్మయ శ్రీ, మాల్వీ మల్హోత్రా, కశ్యప్, శుభలేఖ సుధాకర్, రాజారవీంద్ర తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా..

ప్రముఖ నటుడు ఉపేంద్ర లిమాయె మాట్లాడుతూ.. "ముందుగా నా ప్రాణస్నేహితుడు సందీప్ రెడ్డి వంగాకు నా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. నన్ను నా సొంత వాయిస్‌తో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం చేసింది ఆయనే. ఆయన చెప్పిన మాటలు అక్షరాలా నిజమయ్యాయి. ఆ తర్వాత హిట్ మెషిన్ అనిల్ రావిపూడి గారి 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. నేను ఎక్కడికి వెళ్లినా తెలుగు ప్రేక్షకులు నాపై కురిపించిన ప్రేమాభిమానాలు మర్చిపోలేను. వైశాఖ్, గుణి వచ్చి వినిపించిన 'బా బా బ్లాక్ షీప్' కథ నాకు చాలా విభిన్నంగా, ఆసక్తికరంగా అనిపించింది. నేను నా పాత్ర కంటే కథకే మొదటి ప్రాధాన్యత ఇస్తాను. కంటెంట్ బాగుంటేనే సినిమా ఒప్పుకుంటాను. తెలుగులో ఇది నా మొదటి పూర్తి స్థాయి పాత్ర. అందుకే ఈ మూవీ నా హార్ట్‌కి ఎంతో దగ్గరైంది. చిత్రాలయం లాంటి గొప్ప చరిత్ర ఉన్న బ్యానర్‌లో ఈ ప్రాజెక్ట్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. విష్ణు, సమృద్ధి, మాళవిక, అక్షయ్ వంటి తెలుగు యువ నటీనటులతో కలిసి పనిచేయడం ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. దర్శకుడిగా గుణికిది మొదటి చిత్రమే అయినప్పటికీ కథను రాసుకున్న విధానం, దాన్ని తెరకెక్కించిన తీరు అద్భుతంగా ఉన్నాయి. సాధారణంగా సమాజంలో కూడు, గుడ్డ, గూడు ప్రాథమిక అవసరాలుగా భావిస్తారు.. కానీ దక్షిణాదిలో ముఖ్యంగా తెలుగు వారికి సినిమా కూడా ఒక ప్రాథమిక అవసరం. అంతటి సినిమా ప్రేమికులైన మీరంతా థియేటర్లలో 'బా బా బ్లాక్ షీప్' చూసి తప్పకుండా ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను" అన్నారు.

నటుడు విష్ణు ఓయ్ మాట్లాడుతూ "మా 'బా బా బ్లాక్ షీప్' ట్రైలర్ లాంచ్‌కు సహకరించిన వారికి ధన్యవాదాలు. ఈ సినిమా కథ విన్నప్పుడు నేను ఎంతగానో ఎంజాయ్ చేశాను. ఇందులో నా జోడీగా నటించిన నేపాల్ నటితో పాటు పలువురు ప్రతిభావంతులైన నటీనటులు నటించారు. ముఖ్యంగా జాతీయ అవార్డు గ్రహీత ఉపేంద్ర లిమాయే గారితో కలిసి పనిచేయడం గొప్ప అనుభవం. థియేటర్ నేపథ్యం ఉన్న ఆయన నటన ఒక మాస్టర్‌క్లాస్ లాంటిది. అలాగే నా చిరకాల మిత్రుడు అక్షయ్ లగుసాని ఈ చిత్రంలో అద్భుతంగా నటించాడు. రాబోయే రోజుల్లో అతను మరింత పెద్ద స్థాయికి వెళ్తాడనే నమ్మకం నాకుంది. మేఘాలయలో షూటింగ్ చేస్తున్నప్పుడు అక్కడి వాతావరణం, ప్రజలు మాకు ఎంతగానో సహకరించారు. సినిమాటోగ్రాఫర్ అజయ్ విజువల్స్ పరంగా ఎక్సలెంట్ వర్క్ చేశారు. నా మంచి స్నేహితుడైన దర్శకుడు గుణి, నిర్మాత వేణు గార్ల కలయికలో వస్తున్న ఈ తొలి ప్రయత్నం అక్టోబర్ 9న విడుదల కానుంది. ఈ సినిమా తప్పకుండా ఘన విజయం సాధించాలని కోరుకుంటూ అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు" అని చెప్పారు.

నటి మాల్వీ మల్హోత్రా మాట్లాడుతూ ""బా బా బ్లాక్ షీప్ 'అనేది చాలా ఫన్, కొంచెం వెరైటీగా ఉండే ఒక ఆసక్తికరమైన టైటిల్. దర్శకుడు గుణి నాకు ఈ కథ చెప్పినప్పుడు నేను ఎంతో ఎగ్జైట్ అయ్యాను. ట్రైలర్‌లో నా పాత్రను పెద్దగా చూపించలేదు కానీ, థియేటర్లలో సినిమా చూసినప్పుడు మీకు ఒక మంచి సర్‌ప్రైజ్ దొరుకుతుంది. ఇందులో నా పాత్ర పేరు 'రమ', కొంచెం గ్రే షేడ్స్ ఉండే పాత్ర అది. ఈ మూవీ రెగ్యులర్ హీరో, హీరోయిన్ కథలా కాకుండా.. ప్రతి పాత్రకూ ఎంతో ప్రాధాన్యత ఉండే సినిమాగా రూపొందింది. ప్రతి ఒక్కరూ తమ పాత్రలను చాలా చక్కగా చేశారు. ముఖ్యంగా దర్శకుడు గుణి విజన్‌ను నమ్మి ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లిన నిర్మాత వేణు గారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు. మేము ఈ సినిమాను మేఘాలయలోని అత్యంత అద్భుతమైన ప్రదేశాలలో షూట్ చేశాం. బహుశా పూర్తిగా అక్కడ చిత్రీకరించిన తొలి తెలుగు సినిమా ఇదే కావచ్చు.. ఈ సినిమా కోసం అంకితభావంతో పనిచేసిన సాంకేతిక నిపుణులకు, నటీనటులందరికీ




ధన్యవాదాలు. అక్టోబర్ 9న మీరంతా కుటుంబంతో, స్నేహితులతో కలిసి థియేటర్లలోనే చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటి సమృద్ధి ఆర్యాళ్ మాట్లాడుతూ "సినిమా కంటే కూడా, ఈ మూవీ యూనిట్‌తో వర్క్ చేస్తూ నేను పొందిన అనుభవం నాకెంతో ప్రత్యేకం. నటీనటులు, దర్శకుడు, నిర్మాతలు.. ఇలా ప్రతి ఒక్కరూ చాలా ఆప్యాయంగా చూసుకున్నారు. ఎక్కడా నేనొక కొత్తదాన్ననే భావన కలగనివ్వలేదు. తెలుగులో నాకు ఇది మొదటి సినిమా. భాష రాకపోవడం వల్ల మొదట్లో తెలుగు డైలాగ్స్ చెప్పడం కష్టంగా అనిపించి చాలా కష్టపడ్డాను. కానీ డైలాగులు బట్టీ పట్టి మరీ పూర్తి చేశాను. అనుకున్న దానికంటే చాలా బాగా వచ్చింది. ఓవరాల్‌గా ఇదొక అద్భుతమైన అనుభవం, భవిష్యత్‌లో ఈ టీమ్‌తో మళ్లీ కలిసి పనిచేయాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటుడు అక్షయ్ లగుసాని మాట్లాడుతూ "నేను ఈ సినిమాతో పాటు మరో రెండు సినిమాలు కూడా చేస్తున్నాను. రాబోయే నాలుగు నెలల్లో అవి కూడా విడుదల కానున్నాయి. మీ అందరి సపోర్ట్, ఆశీస్సులు ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను. అలాగే మా ట్రైలర్‌ను లాంచ్ చేసి మాకు సపోర్ట్ అందించిన నాగ్ అశ్విన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఇక సినిమా విషయానికొస్తే.. మేఘాలయలో ఎంతో ఇష్టపడి, కష్టపడి ఈ చిత్రాన్ని షూట్ చేశాం.. మేఘాలయ ప్రభుత్వం, నిర్మాత వేణు గారు ఎంతగానో సపోర్ట్ చేసినా.. ప్రతిరోజూ ఏదో ఒక కొత్త సమస్య ఎదురయ్యేది. మాతో పాటు పరుగులు పెడుతూ శ్రమించిన వేణు సార్‌కి థాంక్యూ సో మచ్. దర్శకుడు గుణి, డైరెక్షన్ డిపార్ట్‌మెంట్, నటీనటులందరికీ ధన్యవాదాలు. అక్టోబర్ 9న విడుదలవుతున్న 'బా బా బ్లాక్ షీప్' సినిమాను మీరంతా థియేటర్లలోనే చూసి మాకు సపోర్ట్ చేయాలని కోరుతున్నాను" అన్నారు.

నిర్మాత వేణు దోనేపూడి మాట్లాడుతూ "ఈ సినిమా కోసం ఎంతో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క టెక్నీషియన్‌కు, నటీనటులకు నా కృతజ్ఞతలు. జాతీయ అవార్డు గ్రహీత ఉపేంద్ర లిమాయే గారితో కలిసి ప్రయాణించడం నాకు గర్వంగా, ఎంతో గౌరవంగా ఉంది. అలాగే చెన్నై నుంచి వచ్చిన జార్జ్ మరియన్ గారు సహా ఇతర కమిట్‌మెంట్స్ వల్ల ఈ రోజు రాలేకపోయిన ఇతర ఆర్టిస్టులకు ధన్యవాదాలు. చివర నిమిషంలో పిలిచినా వచ్చి ఈవెంట్‌ను విజయవంతం చేసిన మా హీరోయిన్లు మాల్వీ మల్హోత్రా, సమృద్ధి ఆర్యాళ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. వారితో పాటు మూవీ టీమ్ అంతా ఎంతో అంకితభావంతో పనిచేశారు. సాంకేతిక నిపుణుల విషయానికొస్తే, అద్భుతమైన విజువల్స్ అందించిన డీవోపీ అజయ్ మనసుపెట్టి పనిచేశారు. అలాగే స్టీఫెన్, ఆర్కాడో ఆనంద్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం సినిమాకు ప్రాణం పోశాయి. మా సినిమా అక్టోబర్ 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఆ సమయంలో ఇతర పెద్ద సినిమాలు వస్తున్నా.. గతంలో కూడా ఇలాంటి పోటీలో మంచి కంటెంట్ ఉన్న చిన్న సినిమాలు అద్భుతాలు సృష్టించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. మా సినిమా కూడా అలాంటి విజయమే సాధిస్తుందని బలంగా నమ్ముతున్నాం. ముఖ్యంగా ఈ మూవీకి సహకారం అందించిన మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ కె.సంగ్మా గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. షూటింగ్ కోసం అక్కడికి వెళ్లినప్పుడు వారి ప్రభుత్వం, స్థానిక యంత్రాంగం మాకు ఎంతో అండగా నిలిచింది. విదేశాలకు వెళ్లకుండా మన దేశంలోనే మేఘాలయ లాంటి అద్భుతమైన ప్రదేశాలను ప్రజలకు చూపించి, అక్కడి పర్యాటకాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉంది. దీనికోసం మేము ప్రత్యేకంగా ఒక కాంటెస్ట్ కూడా నిర్వహిస్తున్నాం. అది రేపు అనౌన్స్ చేస్తాం. అందులో గెలిచిన వారు తమ సొంత ఖర్చు లేకుండా మా మూవీ టీమ్ తరఫున మేఘాలయ ట్రిప్‌కు వెళ్లే అవకాశాన్ని కల్పిస్తున్నాం.. చివరగా, మా ట్రైలర్‌ను లాంచ్ చేసి మాకు మద్దతుగా నిలిచిన దర్శకుడు నాగ్ అశ్విన్ గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.



మీరందరూ కుటుంబంతో కలిసి థియేటర్లలో ఈ సినిమాను చూసి ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.

దర్శకుడు గుణి మంచికంటి మాట్లాడుతూ "ముందుగా నిర్మాత వేణు గారికి చాలా పెద్ద థాంక్స్. ప్రస్తుతం ఉన్న కాంపిటీషన్‌లో ఒక డెబ్యూ డైరెక్టర్‌కు సినిమా రావడం చాలా కష్టమైన విషయం. కానీ వేణు గారు నేను చెప్పిన ఒక్క నరేషన్‌తోనే ఈ సినిమాను ఓకే చేశారు. ఆ తర్వాత నెల రోజుల్లోనే టీమ్ మొత్తాన్ని సమకూర్చుకుని, మరో మూడు నెలల్లోనే ప్రీ-ప్రొడక్షన్, లొకేషన్ రెక్కీ అన్నీ పూర్తి చేసుకుని షూట్‌కి వెళ్లాం. మేఘాలయలో దాదాపు 28 రోజుల పాటు షూట్ చేశాం.. ముఖ్యంగా నా రైటింగ్ డిపార్ట్‌మెంట్‌కి, రైటర్ అజయ్‌కి కృతజ్ఞతలు. మీరు ట్రైలర్, టీజర్‌లో చూసిన ఫన్ వెనుక తను ఒక బలమైన పిల్లర్‌లా నిలబడి స్క్రీన్‌ప్లే నుంచి షూట్ వరకు నాతోనే ప్రయాణించాడు. అలాగే ఎడిటర్ విజయ్ రేయింబవళ్లు తేడా లేకుండా అసిస్టెంట్ డైరెక్టర్‌లా శ్రమించాడు. రీసెంట్‌గా 'ఇరుముడి'తో హిట్ కొట్టిన ప్రొడక్షన్ డిజైనర్ సాహి సురేష్ గారు, ప్రతి పాత్రని స్టడీ చేసి కాస్ట్యూమ్స్, జ్యువెలరీ సమకూర్చిన కాస్ట్యూమ్ డిజైనర్ ప్రియాంక గారికి థాంక్స్. ఉపేంద్ర లిమాయే గారు సహా ఈ మూవీలోని నటీనటులందరికీ నా కృతజ్ఞతలు. ఇది రొటీన్ హీరో, హీరోయిన్, విలన్ తరహా సినిమా కాదు. ఇందులో కనిపించే ప్రతి పాత్ర ఎంతో కీలకం. మేఘాలయ లాంటి సవాలుతో కూడిన లొకేషన్లలో ఇంత తక్కువ సమయంలో పూర్తి చేయగలిగామంటే దానికి నటీనటులందరి సహకారమే కారణం. అక్టోబర్ 9న థియేటర్లలోకి వస్తోంది. కుటుంబ సమేతంగా వెళ్లి చూసి ఆనందించదగ్గ చక్కని క్లీన్ సినిమా ఇది. మీరంతా థియేటర్లలో చూసి ఆదరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు.

నటీనటులు :

టిను ఆనంద్, ఉపేంద్ర , జార్జ్ మరియన్, అక్షయ్ లగుసాని, కార్తికేయ, అభినవ్, హర్ష, కిషోర్ కృష్ణ, విస్మయశ్రీ, మాల్వీ మల్హోత్రా, సమృద్ధి, విష్ణు ఓయ్, కశ్యప్, రాజా రవీంద్ర, కె.ఎల్.దామోదర్ ప్రసాద్, అనీష్ కురివిల్లా, కాదంబరి కిరణ్ తదితరులు

సాంకేతిక బృందం :

బ్యానర్ : చిత్రాలయం స్టూడియోస్
నిర్మాత : వేణు దోనేపూడి
సహ నిర్మాత: కొండల్ జిన్నా
దర్శకత్వం : గుణి మంచికంటి
క్రియేటివ్ ప్రొడ్యూసర్: శ?వేత దోనేపూడి
సంగీతం : ఎలక్ట్రానిక్ కిలి, ఆనంద్ (ూతీఝుంశీ)
ఆర్ట్ : సాహి సురేష్
ఎడిటింగ్ : విజయ్ ముక్తవరపు
కెమెరామెన్ : అజయ్ అబ్రహం జార్జ్
కో డైరెక్టర్ : కిషోర్ కృష్ణ
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వైశాఖ్ నాయర్, శ్రీద దోనేపూడి
కాస్ట్యూమ్స్ : ప్రియాంక శ్రీనివాస్
కొరియోగ్రఫీ : జెడి. మాస్టర్
యాక్షన్స్ : వింగ్ చున్ అంజి
పి.ఆర్.ఒ : మోహన్ తుమ్మల

# రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గం లోని మెట్టుగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.

**ట్రైన్ నైట్ న్యూస్ హైదరాబాద్అక్టోబర్: 2/10/2026**

మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెట్టుగూడ డివిజన్ పార్టీ కార్యాలయ ఆవరణలో సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ వేడుకలకు సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ ఆదం సంతోష్ కుమార్ , ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం నాయకులు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన కీలక పాత్రను, దేశం కోసం ఆయన చేసిన



సేవలను, త్యాగాలను స్మరించుకున్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మెట్టుగూడ డివిజన్ అధ్యక్షులు బెన్న , సీనియర్ కాంగ్రెస్ నాయకులు,అమర్ నాథ్ గౌడ్, గండి కొత్త కుమార్, అనిలకుమార్ చక్రి, ప్రతివి రాజ్, ప్రెస్ శ్రీను, గడ్డం మహేందర్,



టెంపుల్ శ్రీను, శ్రీను అన్న, లింగం, సుధాకర్, రఘు, అంజయ్య, గోవిందన్, మహిళా నాయకురాలు రేఖ, రాజేశ్వరి, రూత్ క్లారి, ఎలిజబెత్రాణి , రమణి, శ్రీదేవి, మాధవి, సుజత, సంతోషి, కస్తూరి, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శనివారం, అక్టోబర్,03, 2026

www.trinetnews.com

# విజయ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 02 :**

తెలంగాణ రాజకీయాల్లో ఖైరతాబాద్ ఉప ఎన్నిక జరుగుతుందా లేదా అనే దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. 2023 ఎన్నికల్లో దానం నాగేందర్ గెలుపుపై కాంగ్రెస్ నాయకురాలు విజయారెడ్డి హైకోర్టును ఆశ్రయించిన నేపథఅయంలో ఖైరతాబాద్ ఉప ఎన్నికకు తాత్కాలికంగా బ్రేక్ వేస్తున్నట్లు ఈసీ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో విజయారెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. దానం నాగేందర్ విషయంలో ఎన్నికల పిటిషన్ వేశానని, కోర్టుపై తనకు పూర్తి నమ్మకం ఉందన్నారు. దానం ఎన్నిక చెల్లకపోతే నన్నే ఎమ్మెల్యేగా ప్రకటించే అవకాశం ఉందని, నా వాదనను కోర్టు అంగీకరిస్తుందని విశ్వసిస్తున్ననన్నారు. ఎన్నికల పిటిషన్ పై తీర్పు రాకుండా ఉప ఎన్నిక వద్దని సుప్రీంకోర్టు తీర్పు ఉందని ఒక వేళ నా పిటిషన్



పక్కన పెడితే కారణాలపై మళ్లీ కోర్టుకు వెళ్తానన్నారు. ఉప ఎన్నిక వస్తే అధిష్టానంఏం చేస్తుందో చూడాలన్నారు.

# నీటి పొదుపు పంటల వైవిధ్యీకరణపై పల్లెర్ల రైతులకు అవగాహన



**యాదాద్రి భువనగిరి, అక్టోబరు02/ట్రైనెట్ న్యూస్:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామం శుక్రవారం రోజు పల్లెర్ల గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపిక, పంటల వైవిధ్యీకరణ, తేమ సంరక్షణ, నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్స్ వినియోగం, ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయ విస్తరణ అధికారి ముప్పిడి అశోక్ కుమార్అవగాహనకల్పించారు.నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ,పరిస్థితులకుఅనుగుణంగాపప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను అధీకృత విక్రయ కేంద్రాల నుంచే కొనుగోలు చేసి, నాణ్యత, గడువు తేదీ తదితర వివరాలను పరిశీలించడంతో పాటు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని తెలిపారు. ఎరువులు, పురుగు మందులను సిఫారసు చేసిన మోతాదులోనే వినియోగించాలని, నేలలో తేమను సంరక్షించే పద్ధతులను పాటించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తండ మంజుల కోడిత్యాలనరేందర్గుప్తా,ఉపసర్పంచ్,గ్రామపంచాయతీపాలక వర్గసభ్యులు,రామలక్ష్మయ్య,మల్లారెడ్డి,నర్సిరెడ్డి,గోపాల్, ముసలయ్య,రైతులు, గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా తిమ్మాపురంలో విబిజీ రామ్ జీ గ్రామ సభ

## గాంధీ చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించిన సర్పంచ్ కొన్న లక్ష్మికిష్టయ్య యాదవ్

**యాదాద్రి భువనగిరి, అక్టోబరు02/ట్రైనెట్ న్యూస్:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో గ్రామ పంచాయతీలో గాంధీ జయంతి సందర్భంగా సర్పంచ్ కొన్న లక్ష్మికిష్టయ్య యాదవ్ అధ్యక్షతన విబిజీ రామ్ జీ గ్రామసభ నిర్వహించడం జరిగింది. సభ ప్రారంభానికి ముందు గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు 2026-27 మరియు2027- 28 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనుల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొన్న లక్ష్మికిష్టయ్య యాదవ్, ఉప సర్పంచ్ బట్టు మహేష్, వార్డు నెంబర్స్ బొంత సుజాత, కొన్న శైలజ, పంచాయతీ కార్యదర్శి ఆంబోజు శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ నోముల రవిందర్ రెడ్డి,విబికే ఎన్ సరిత,విబిజీ రామ్ జీ కూలీలు మరియు రైతులు ఇతర



నాయకులు పాల్గొనడం జరిగింది.

# సి.సి.షరాఫ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం, విశేష స్పందన



**- పేదలు ఉచిత వైద్య శిబిరాల ను సద్వినియోగం చేసుకోవాలి : -**
**కాచిగూడ సి.సి.షరాఫ్ మెమోరియల్ హాస్పిటల్ ట్రస్టీలు**
**ఎన్.సుకుమార్, ఎన్. గాయత్రి**

**ట్రైనెట్ న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 02:**

ఉచిత వైద్య శిబిరాలతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుం దని, పేదలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కాచిగూడ సి.సి. షరాఫ్ మెమోరియల్ హాస్పిటల్ ట్రస్టీలు ఎన్.సుకుమార్, ఎన్.గాయత్రి అన్నారు. కాచిగూడ సి.సి.షరాఫ్ మెమో రియల్ హాస్పిటల్ వ్యవస్థాపకులు దివం గత నందిని రమేష్ గాంధీ 23వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం హాస్పిటల్ లో ని ర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరా నికి విశేష స్పందన లభించింది. ఈ కార్య క్రమానికి హాస్పిటల్ ట్రస్టీలు ఎన్.సుకు మార్, ఎన్. గాయత్రిలు ముఖ్య అతిథు లుగా హాజరై హాస్పిటల్ జనరల్ మేనేజ ర్లు ఎ. సోమారెడ్డి, పిఎస్ఎన్ మూర్తి, శేషాద్రిలతో కలిసి నందిని రమేష్ గాంధీ చిత్రప టానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆసుపత్రి ప్రాం గణంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి,



మాట్లాడుతూ.. పేద రోగులకు మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా కాచిగూడలోని సీసీ షరాఫ్ మెమోరియల్ ట్రస్ట్ హాస్పిట ల్ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. అనుభవ జ్ఞులైన డాక్టర్లచే పేదలకు అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ ఆసుపత్రు ల్లో అందుతున్న మాదిరిగానే వైద్య సేవ లు అందిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఏటా మేము ఉచిత వైద్య శిబిరం పేద ప్రజలకు అందించడం ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో ము ఖ్యంగా బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వ హించి, ఆర్థోపెడిక్, జనరల్, మహిళలకు సంబంధిత వ్యాధులకు, కీళ్ల, గుండె సం బంధిత వ్యాధులకు, అనుభవజ్ఞులైన అయిన డాక్టర్ల చే వైద్య పరీక్షలు నిర్వ హించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిబి రంలో సుమారుగా 800 మందికి ఉచి తంగా వైద్య సేవలు పొందారు. ఈ కార్య క్రమంలో డాక్టర్లు, హాస్పిటల్ అడ్మినిస్టెట్ ఇంచార్జ్ శివశంకర్, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి వేడుకల్లో పట్టణ ప్రముఖుల నివాళులు

**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**

హాలియా: హాలియా పట్టణంలోని ప్రధాన కూడలిలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఆర్యవైశ్య సంఘం నాయకులు, హాలియా క్లబ్, వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ప్రతినిధులు పాల్గొని జాతిపితకు ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో హాలియా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంచుకొండ ప్రభాకర్ గుప్తా, మండల యూత్ అధ్యక్షులు బచ్చు వెంకన్న, పట్టణ యూత్ అధ్యక్షులు బచ్చు సతీష్, ఐదో వార్డు కౌన్సిలర్ చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్, తేలపోలు శేఖర్, మంచుకొండ వెంకటేశ్వర్లు, పెట్నకోట శ్రీనివాస్ పాల్గొన్నారు.అలాగే హాలియా క్లబ్ అధ్యక్షులు పొట్టుముత్తు వెంకటేష్ గుప్తా, కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు, పాంపాటి శ్రీనివాస్‌తో పాటు వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటాన్ని, అహింసా సిద్ధాంతాలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను ఆచరించాలని పిలుపునిచ్చారు.



# ప్రపంచ వాణిజ్య వక్రీకరణల సవరణకు డబ్ల్యూటీఓ నిబంధనలే ప్రామాణికం

## జీ20 వాణిజ్య మంత్రుల సమావేశంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 (ట్రైనెట్ న్యూస్):**

ప్రపంచ వాణిజ్యంలో ఏర్పడుతున్న వక్రీకరణలను సరిచేసేందుకు ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) నిబంధనలకు అనుగుణమైన విధానాలనే అనుసరించాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు. అమెరికాలోని విస్కాన్సిన్ రాష్ట్రం మిల్వాకీలో జరిగిన జీ20 వాణిజ్య మంత్రుల సమావేశం ముగింపు రోజు ఆయన పాల్గొని పలు కీలక అంశాలపై ప్రసంగించారు.

నిర్మాణాత్మక అదనపు ఉత్పత్తి సామర్థ్యం, ఉత్పాదకత, మోస్ట్ ఫేవర్డ్ నేషన్ (ఎంఎఫ్ఎన్) సూత్రం ఆధునికీకరణ, అంతర్జాతీయ సరఫరా వ్యవస్థల్లో వెట్టిచాకిరి నిర్మూలన తదితర అంశాలపై జరిగిన సమావేశాల్లో పీయూష్ గోయల్ భారత్ వైఖరిని వివరించారు.

**భారత్‌లో అదనపు ఉత్పత్తి సామర్థ్యం లేదు**

ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ భారత్‌దేనని పీయూష్ గోయల్ తెలిపారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజల అవసరాలే భారత్ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన చోదకశక్తిగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉత్పత్తుల రూపకల్పన నుంచి తుది తయారీ వరకు సమగ్ర విలువ ఆధారిత వ్యవస్థలను భారత్ అభివృద్ధి చేస్తోందన్నారు.

భారత్ ఉత్పాదక సామర్థ్యం దేశీయ అవసరాలతోపాటు ప్రపంచ అవసరాలను కూడా తీర్చుతోందని చెప్పారు. జీ20 అధ్యక్ష దేశం గుర్తించిన రంగాల్లో భారత్‌కు నిర్మాణాత్మక అదనపు ఉత్పత్తి సామర్థ్యం లేదని స్పష్టం చేశారు.

**డంపింగ్‌పై డబ్ల్యూటీఓ నిబంధనల ప్రకారమే చర్యలు**

కొన్ని దేశాలు తమ పరిశ్రమలకు అందిస్తున్న వాణిజ్య వక్రీకరణ ప్రోత్సాహకాల కారణంగా డంపింగ్, దోపిడీ ధరల విధానం పెరుగుతోందన్న ఆందోళనలను భారత్ కూడా పంచుకుంటోందని మంత్రి తెలిపారు. ఇటువంటి సమస్యలను సాక్ష్యాధారాల ఆధారంగా, న్యాయ సమీక్షకు లోబడి యాంటీ డంపింగ్, కౌంటర్‌వైలింగ్ సుంకాల వంటి డబ్ల్యూటీఓ అనుమతించిన చర్యలతోనే పరిష్కరించాలని సూచించారు.

పారిశ్రామిక సామర్థ్యం కలిగి ఉండటమే సమస్య కాదని, రహస్య రాయితీలు, ప్రభుత్వ మద్దతుతో ఉత్పత్తి కొన్ని ప్రాంతాల్లోనే కేంద్రీకృతమైనప్పుడు వక్రీకరణలు




ఏర్పడతాయని చెప్పారు.ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలను విస్తరించడం సముచితమైన లక్ష్యమే అయినప్పటికీ, డబ్ల్యూటీఓ నిబంధనలకు విరుద్ధమైన చర్యలకు దానిని సాకుగా చూపకూడదన్నారు.అభివృద్ధి చెందిన దేశాల సర్దుబాటు భారాన్ని వర్ధమాన దేశాలపై మోపకూడదనిస్పష్టం చేశారు.

పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు వర్ధమాన దేశాలకు అవసరమైన విధానపరమైన స్వేచ్ఛను కొనసాగించాలని కోరారు.

**ఎంఎఫ్ఎన్ సూత్రాన్ని పరిరక్షించాలి**

జీ20 దేశాలతో భారత్ వాణిజ్యం పారదర్శకమైన, వివక్షరహితమైన, నిబంధనల ఆధారిత అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థపై ఆధారపడి ఉందని పీయూష్ గోయల్ తెలిపారు. చిన్న వ్యాపారితోపాటు అతిపెద్ద వ్యాపార సంస్థకూ సమాన నిబంధనలు వర్తించేలా చూడటంలో మోస్ట్ ఫేవర్డ్ నేషన్ విధానం కీలకమన్నారు.

డబ్ల్యూటీఓ నిర్ణయాల్లో ఏకాభిప్రాయ విధానమే ప్రధానంగా కొనసాగాలని చెప్పారు. అభివృద్ధి చెందిన దేశాలతో సమాన స్థాయికి చేరేందుకు వర్ధమాన దేశాలకు ప్రత్యేక, భిన్నమైన ప్రాధాన్య నిబంధనలను కొనసాగించాలన్నారు. రెండు అంచెల వివాద పరిష్కార వ్యవస్థను పునరుద్ధరించాలని కోరారు.

**వెట్టిచాకిరి నిర్మూలనకు సంపూర్ణ కట్టుబాటు**

అంతర్జాతీయ సరఫరా వ్యవస్థల్లో వెట్టిచాకిరిని నిర్మూలించేందుకు భారత్ సంపూర్ణంగా, బేషరతుగా కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 23 వెట్టిచాకిరిని నిషేధిస్తోందని, ఈ ప్రాథమిక హక్కును సుప్రీంకోర్టు ద్వారా అమలు చేయవచ్చని గుర్తుచేశారు.

అంతర్జాతీయ కార్మిక సంస్థకు చెందిన 29, 105ఒప్పందాలనుభారత్ఆమోదించిందన్నారు. వెట్టిచాకిరితో తయారైన వస్తువుల దిగుమతులను నిషేధిస్తూ 2026 జూలైలో విదేశీ వాణిజ్య విధానాన్ని సవరించినట్లు తెలిపారు.

సరిహద్దుల వద్ద తీసుకునే వాణిజ్య చర్యలు నిర్దిష్టమైన, ధ్రువీకరించగల ఆధారాలపైనే ఉండాలని స్పష్టం చేశారు. దేశాలు, ప్రాంతాలు లేదా పరిశ్రమలపై సాధారణ అనుమానాలతో చర్యలు తీసుకోకూడదన్నారు. న్యాయబద్ధమైన విచారణ ప్రక్రియతోపాటు డబ్ల్యూటీఓ నిబంధనలను తప్పనిసరిగా గౌరవించాలని సూచించారు.కార్మికప్రమాణాలకు సంబంధించి అంతర్జాతీయ కార్మిక సంస్థే సమర్థమైన, సార్వత్రిక త్రైపాక్షిక సంస్థ అని పేర్కొన్నారు. వెట్టిచాకిరి నిర్మూలనకు సంబంధించిన ఉత్తమ విధానాలను జీ20 దేశాలు స్వచ్ఛందంగా పంచుకోవడానికి భారత్ మద్దతు ఇస్తుందని తెలిపారు. అయితే సభ్య దేశాలపై పర్యవేక్షణ, కొత్త బాధ్యతల విధింపు లేదా ఏకపక్ష వాణిజ్య చర్యలకు సమాచారాన్ని వినియోగించడం వంటి వాటికి అంగీకరించబోమన్నారు.

**వర్ధమాన దేశాల ప్రయోజనాలు కాపాడాలి**

డబ్ల్యూటీఓ కేంద్రంగా నిబంధనల ఆధారిత, న్యాయమైన, సమానమైన, వివక్షరహితమైన, పారదర్శకమైన, స్వేచ్ఛాయుతమైన, సమగ్ర బహుళపక్ష వాణిజ్య వ్యవస్థకు భారత్ కట్టుబడి ఉందని పీయూష్ గోయల్ పునరుద్ఘాటించారు. వర్ధమాన దేశాలు అభివృద్ధి చెందడానికి, తమ ప్రజల ఆహార అవసరాలను తీర్చడానికి అవసరమైన విధానపరమైన స్వేచ్ఛను పరిరక్షించాలని కోరారు.

సమావేశ ఏర్పాట్లు, ఆతిథ్యం అందించిన అమెరికా జీ20 అధ్యక్ష బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సమష్టిగా పరిష్కరించలేని అంశాలు, పరిష్కరించగల అంశాలకు అడ్డంకిగా మారకూడదన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాటలను గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో భారత్ సమావేశంలో పాల్గొని నాలుగు ప్రధాన అంశాలపై నిర్మాణాత్మక సూచనలు చేసినట్లు చెప్పారు.

2027లో జీ20 అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్న యునైటెడ్ కింగ్‌డమ్‌కు భారత్ సంపూర్ణ సహకారం అందిస్తుందని ప్రకటించారు.

సమావేశం సందర్భంగా ఆస్ట్రేలియా, సౌదీ అరేబియా, ఫ్రాన్స్, దక్షిణ కొరియా, కెనడా దేశాల వాణిజ్య మంత్రులతో పీయూష్ గోయల్ ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు.

# ప్రధానికి అందిన జ్ఞాపికల ఈ-వేలం గడువు అక్టోబర్ 31 వరకు పొడిగింపు

**ఎనిమిదో విడత వేలంలో ఢిల్లీకి**
**సంబంధించిన 30 జ్ఞాపికలు**
**'నమామి గంగే' ప్రాజెక్టుకు వేలం ద్వారా**
**సమకూరే నిధులు**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 (ట్రైనెట్ న్యూస్):**

ప్రధానమంత్రికివివిధసందర్భాల్లోబహుమతులుగా అందిన అరుదైన జ్ఞాపికలు, కళాఖండాల ఈ-వేలం గడువును అక్టోబర్ 31, 2026 వరకు పొడిగించారు. 'పీఎం మెమెంటోస్' పేరుతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఇది ఎనిమిదో విడత.

ఈసారి దేశ రాజధాని ఢిల్లీ ప్రత్యేకతలను



ప్రతిబింబించే 30 విభిన్న జ్ఞాపికలను వేలంలో ఉంచారు. వీటిని కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆన్‌లైన్‌లో బిడ్లు దాఖలు చేయవచ్చు. ఈ వేలం ద్వారా సమకూరే మొత్తాన్ని 'నమామి గంగే' ప్రాజెక్టుకు అందజేయనున్నారు.

వేలంలోఉంచినవస్తువుల్లో వివిధ కళాఖండాలు, ఆధ్యాత్మిక వస్తువులు, హస్తకళా ఉత్పత్తులు, సంస్థలకు సంబంధించిన జ్ఞాపికలు, ప్రజా విజయాలకు గుర్తుగా అందించిన అపురూప వస్తువులు ఉన్నాయి. ఇవి ప్రత్యేకమైన జ్ఞాపకాలుగా నిలిచేలా విభిన్న కళారూపాలు, సంప్రదాయాలను ప్రతిబింబిస్తున్నాయి.

**వేలంలో ప్రత్యేక ఆకర్షణలు**

ఢిల్లీకి సంబంధించిన మొత్తం 30 జ్ఞాపికల్లో తొమ్మిది ఫొటో ఫ్రేములు, తొమ్మిది ప్రత్యేక జ్ఞాపికలు, ఆరు విగ్రహాలు, శిల్పాలు ఉన్నాయి. వీటితోపాటు రెండు ఢిల్లీ మెట్రో నమూనాలు, క్రీడలకు సంబంధించిన జ్ఞాపిక, ఒక చిత్రపటం,కళలు--హస్తకళలకుసంబంధించిన వస్తువులు తదితరాలను కూడా వేలంలో ఉంచారు.

# సైబర్ క్రైమ్ నిర్మూలనకు ప్రపంచ దేశాలు ఏకతాటిపైకి రావాలి

## -అంతర్జాతీయ లాయర్ డా. కరణం రాజేష్ కుమార్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 02**

: ప్రపంచవ్యాప్తంగా సైబర్ నేరాలు తీవ్రమైన సమస్యగా మారుతున్న నేపథ్యంలో, వాటిని కేవలం తగ్గించడమే కాకుండా పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ప్రపంచ దేశాలన్నీ ఏకతాటిపైకి వచ్చి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని అంతర్జాతీయ లాయర్, ఇంటర్నేషనల్ లీగల్ ప్రాసెసింగ్ యూనిట్ (ఐఎల్పీయూ) డైరెక్టర్ డా. కరణం రాజేష్ కుమార్ పేర్కొన్నారు. సైబర్ నేరాలు దేశాల సరిహద్దులు దాటి జరుగుతున్నందున ఒక్క భారతదేశం మాత్రమే కాకుండా ప్రపంచ దేశాలన్నీ కలిసి ఒక ఉమ్మడి తీర్మానం, అంతర్జాతీయ ప్రోటోకాల్ మరియు సమన్వయ కార్యాచరణ విధానాన్ని రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికంగా వెనుకబడిన దేశాల ప్రజలు సైబర్ నేరాల వల్ల తీవ్రంగా నష్టపోకుండా ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ వంటి వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సంబంధిత ప్రభుత్వ శాఖలు, అంతర్జాతీయ సంస్థలు మరియు వివిధ దేశాలకు చెందిన సైబర్ నిపుణులు సమన్వయంతో పనిచేసి, ఆధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ ) సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సైబర్ నేరాలను ముందుగానే




గుర్తించి నిరోధించే వ్యవస్థలను అభివృద్ధి చేయాలని తెలిపారు.సైబర్ క్రైమ్ ప్రభావాన్ని తగ్గించడం మాత్రమే లక్ష్యంగా కాకుండా, సైబర్ నేరాలకు అవకాశం లేకుండా చేయగల బలమైన అంతర్జాతీయ వ్యవస్థను రూపొందించే దిశగా ప్రపంచ దేశాలు ముందుకు సాగాలని డా. కరణం రాజేష్ కుమార్ అభిప్రాయపడ్డారు. సైబర్ నేరాలకు అంతర్జాతీయ సంబంధాలు, డిజిటల్ నెట్‌వర్క్‌లు సరిహద్దులు దాటిన లావాదేవీలతో సంబంధం ఉండే అవకాశం ఉన్నందున దేశాల మధ్య వేగవంతమైన సమాచార మార్పిడి, పరస్పర సహకారం మరియు సాంకేతిక సమన్వయం అత్యంత అవసరమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 2 తేదీన నిర్వహించిన "నైట్ వాక్ అవేర్‌నెస్" కార్యక్రమంలో అంతర్జాతీయ లాయర్ డా. కరణం రాజేష్ కుమార్ తన బృందంతో కలిసి పాల్గొన్నారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, డిజిటల్ లావాదేవీలు తదితర అంశాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. సురక్షితమైన డిజిటల్ వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు.

**ఈ సందర్భంగా ఐఎల్పీయూ**

చీఫ్ లీగల్ అడ్వైజర్ శ్రీ రాపోలు భాస్కర్ మాట్లాడుతూ, సైబర్ నేరాల నియంత్రణ ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను అభినందిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ, న్యాయ నిపుణులు, సాంకేతిక నిపుణులు, ప్రజలు సమిష్టిగా పనిచేసినప్పుడే సైబర్ నేరాలపై సమర్థవంతమైన నియంత్రణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బద్ధం రఘువీర్ రెడ్డి, సైమన్ సుధాకర్, శ్రీరాం, వంశిక, అడ్వకేట్ రోహిణి, సురేష్‌తో పాటు ఐఎల్పీయూ సభ్యులు హైకోర్టు న్యాయవాదులు పాల్గొన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఐఎల్పీయూ ప్రతినిధులు పేర్కొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..



శనివారం, అక్టోబర్,03, 2026
www.trinetnews.com

## బంగారు పతకం సాధించిన భారత మహిళల హాకీ జట్టుకు అభినందనలు తెల్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 02:**
జపాన్‌లో జరుగుతున్న 2026 ఆసియా క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరిచి హాకీ తుదిపోరులో చైనాపై విజయంతో బంగారు పతకం సాధించిన భారత మహిళల హాకీ జట్టుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాభినందనలు తెలిపారు. 1982 తర్వాత మహిళల హాకీ జట్టు ఆసియా క్రీడల్లో మళ్లీ అత్యద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకం కోసం 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించడం ఎంతో ప్రశంసనీయమైన విషయమని పేర్కొన్నారు. భారత్ జట్టులో లాల్‌రెమ్సియామి హ్మార్జోటే 10వ నిమిషంలో చేసిన గోల్‌తో చైనాపై ఆధిక్యం సాధించడమే కాకుండా, రెండో క్వార్టర్‌లో సవితా పూనియా పెనాల్టీ స్ట్రోక్‌ను అడ్డుకుని జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచిందని అభినందించారు.

ఆసియా క్రీడలు ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో ఇప్పటికే 16 స్వర్ణాలతో మొత్తం 76 పతకాలు సాధించి 5వ స్థానానికి చేరుకోవడం భారత దేశం గర్వించదగిన విషయమని అన్నారు. టీమ్ ఇండియా మహిళల జట్టు దృఢ సంకల్పంతో ఆడిన తీరు అద్భుతమని, మహిళల జట్టు సాధించిన విజయం క్రీడాకారులందరికీ ఎంతో స్ఫూర్తినిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

## గాంధీజీ జీవితం ప్రపంచానికే ఆదర్శం ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**హైదరాబాద్, అక్టోబర్ 2 (ట్రైనెట్ న్యూస్):**
భారత స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించి, అహింసా మార్గంలో దేశానికి స్వేచ్ఛను అందించిన జాతిపిత మహాత్మా గాంధీ జీవితం ప్రపంచానికే ఆదర్శమని పలువురు వక్తలు పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని శ్రీ త్యాగరాయ గానసభ, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం గానసభలోని కళావేదికలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.

'ఎందరో మహానుభావులు--మధుర స్మృతులు' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ సభకు ప్రముఖ సాహితీవేత్త, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్య నాళేశ్వరం శంకరం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళా వి.ఎస్. జనార్దనమూర్తి




సభకు అధ్యక్షత వహించారు. స్వర కేసరి శ్రీనాథరావు, గాయకుడు డి.ఎం.వి. సుబ్బారావు విశిష్ట అతిథులుగా, గానసభ పాలకమండలి సభ్యుడు బండి శ్రీనివాస్ ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అహింస, సత్యాగ్రహం, శాంతి,




సామరస్యం వంటి గాంధీజీ సిద్ధాంతాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని వక్తలు తెలిపారు. యువత మహాత్ముడి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం గాంధీజీకి ఇష్టమైన గీతాలు, దేశభక్తి గేయాలతో నిర్వహించిన సంగీత కార్యక్రమం ప్రేక్షకులను ఆకట్టుకుంది.

## వ్యవసాయ సహకారం మరింత బలోపేతం భారత్--నెదర్లాండ్స్ మంత్రుల మధ్య ద్వైపాక్షిక చర్చలు



**సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, విత్తన రంగం, మార్కెట్ అవకాశాలు, వ్యవసాయ ఆవిష్కరణలపై దృష్టి**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 (ట్రైనెట్ న్యూస్):**
వ్యవసాయ రంగంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు భారత్, నెదర్లాండ్స్ ముందుకొచ్చాయి. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, నెదర్లాండ్స్ వ్యవసాయం, మత్స్య, ఆహార భద్రత, ప్రకృతి శాఖ మంత్రి సిల్వియో ఎర్కెన్స్‌తో సెప్టెంబర్ 28న న్యూఢిల్లీలో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు.

వ్యవసాయ రంగంలో కొనసాగుతున్న సహకార కార్యక్రమాల పురోగతిని ఇరువురు మంత్రులు సమీక్షించారు. కొత్త రంగాల్లో భాగస్వామ్య అవకాశాలను అన్వేషించడం ద్వారా వ్యవసాయ సహకారాన్ని మరింత విస్తరించాలని నిర్ణయించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న ఆవిష్కరణలు, విజ్ఞాన మార్పిడి ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు కట్టుబడి ఉన్నట్లు ఇరుపక్షాలు స్పష్టం చేశాయి.

వ్యవసాయం, ఉద్యానవన రంగాల్లో 25 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు సంబంధించిన పురోగతిపై సమావేశంలో చర్చించారు. విత్తన రంగంలో సహకారాన్ని విస్తరించేందుకు కీలక అంశాలతో కూడిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించారు. ఈ ప్రణాళిక ద్వారా కార్యక్రమాలను సమర్థంగా అమలు చేసేందుకు స్పష్టమైన విధానాన్ని ఏర్పాటు చేయనున్నారు.

వ్యవసాయ ఆవిష్కరణల రంగంలో భారత్, నెదర్లాండ్స్ సాధించిన పురోగతిని పరిగణనలోకి తీసుకుని, పరస్పర సహకారానికి అనువైన కొత్త రంగాలను గుర్తించాలని ఇరుదేశాల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. మార్కెట్ అవకాశాలకు సంబంధించిన అంశాలపైనా చర్చలు జరిపారు.

నెదర్లాండ్స్ ప్రతినిధి బృందంలో డైరెక్టర్ జనరల్ మార్టెన్ వాన్ డెన్ బెర్గ్, ఆ దేశ వ్యవసాయ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, భారత్‌లోని నెదర్లాండ్స్ రాయబారి మారిసా గెరార్డ్స్, రాయబార కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

భారత ప్రతినిధి బృందంలో వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ కార్యదర్శి అతీష్ చంద్ర, వ్యవసాయ పరిశోధన--విద్యా విభాగం కార్యదర్శి డాక్టర్ ఎం.ఎల్. జాట్‌తోపాటు పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక అన్వేషణలో మధ్యప్రదేశ్--కర్ణాటక యువత 'యువ సంగమం' ఏడో దశలో యువజన మార్పిడి యాత్ర

**కర్ణాటక గవర్నర్‌తో ప్రతినిధుల సమావేశం**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 (ట్రైనెట్ న్యూస్):**
యువత మధ్య పరస్పర సంబంధాలను బలోపేతం చేసి, జాతీయ సమైక్యతను ప్రోత్సహించేందుకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'ఏక్ భారత్--శ్రేష్ఠ భారత్' కార్యక్రమంలో భాగంగా యువ సంగమం ఏడో దశ నిర్వహిస్తున్నారు.

భోపాల్‌లోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నోడల్ సంస్థగా వ్యవహరిస్తున్న మధ్యప్రదేశ్--కర్ణాటక ప్రతినిధి బృందం యాత్రను సెప్టెంబర్ 26న ప్రారంభించారు. కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆతిథ్యమిస్తున్న ఈ పర్యటనలో ప్రతినిధులు రాష్ట్ర వారసత్వం, సంప్రదాయాలు, వంటకాలు, ప్రకృతి సౌందర్యం, సాంస్కృతిక వైవిధ్యాన్ని తెలుసుకుంటున్నారు.

ఈ పర్యటనలో భాగంగా మధ్యప్రదేశ్ యువ ప్రతినిధులు అక్టోబర్ 1న కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌తో సమావేశమయ్యారు. కర్ణాటక సాంస్కృతిక వారసత్వంతోపాటు జాతీయ



ఐక్యత, ప్రజల మధ్య సంబంధాల బలోపేతంలో యువత పాత్ర గురించి తెలుసుకున్నారు.

సాంస్కృతిక, విద్యా అధ్యయనంలో భాగంగా ప్రతినిధులు బీదర్ కోట, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్--బెంగళూరు (ఐఐఎం బెంగళూరు)ను సందర్శించారు. సెప్టెంబర్ 30న సంప్రదాయ బిద్రీ కళకు విశేష సేవలందించిన పద్మశ్రీరషీద్ అహ్మద్ ఖాద్రీతో సమావేశమయ్యారు. బిద్రీ కళా నైపుణ్యం, దాని ఘనమైన చరిత్ర, భారతీయ సంప్రదాయ విజ్ఞానం, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ ప్రాధాన్యాన్ని తెలుసుకున్నారు. చారిత్రక గురుద్వారా శ్రీ నానక్ ఝిరా సాహిబ్‌ను కూడా ప్రతినిధులు సందర్శించారు. అక్కడి ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలను ప్రత్యక్షంగా అనుభవించడంతోపాటు ప్రాంతంలోని మత, సాంస్కృతిక వైవిధ్యాన్ని అధ్యయనం చేశారు.

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఉన్నత విద్యా విభాగం చేపట్టిన ప్రధాన యువజన మార్పిడి కార్యక్రమమే 'యువ సంగమం'. అనుభవపూర్వక అభ్యాసం, సాంస్కృతిక మార్పిడి ద్వారా వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల యువత మధ్య పరస్పర అవగాహన, సంబంధాలను బలోపేతం చేయడం దీని లక్ష్యం. వివిధ ప్రాంతాల సంస్కృతులు, విద్యాసంస్థలు, ఆవిష్కరణ వ్యవస్థలు, అభివృద్ధి కార్యక్రమాలను తెలుసుకునే అవకాశాన్ని ఈ కార్యక్రమం కల్పిస్తుంది.

పర్యాటన్ (పర్యాటకం), పరంపర (సంప్రదాయాలు), ప్రగతి (అభివృద్ధి), పరస్పర సంపర్క్ (ప్రజల మధ్య అనుసంధానం), ప్రౌద్యోగికీ (సాంకేతికత) అనే ఐదు ప్రధాన అంశాల ఆధారంగా 'యువ సంగమం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## స్పెయిన్‌లోని వాలెన్సియాకు చేరుకున్న ఐఎన్ఎస్ త్రిశూల్ స్పానిష్ నౌకాదళంతో వృత్తిపరమైన, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు




**న్యూఢిల్లీ,అక్టోబర్2(ట్రైనెట్న్యూస్):**
భారత నౌకాదళానికి చెందిన అత్యాధునిక గైడెడ్ మిసైల్ స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ త్రిశూల్, సెప్టెంబర్ 30న స్పెయిన్‌లోని వాలెన్సియా నౌకాశ్రయానికి చేరుకుంది. మధ్యధరా సముద్రం, అట్లాంటిక్ మహాసముద్రం, పరిసర సముద్ర ప్రాంతాల్లో కొనసాగుతున్న మోహరింపులో భాగంగా ఈ నౌక స్పెయిన్‌ను సందర్శిస్తోంది. వాలెన్సియా పర్యటన సందర్భంగా ఐఎన్ఎస్ త్రిశూల్ సిబ్బంది స్పానిష్ నౌకాదళంతో వృత్తిపరమైన సమావేశాలు, పరస్పర నౌకా సందర్శనలు, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమాల ద్వారా ఇరుదేశాల నౌకాదళాలు తమ కార్యాచరణ అనుభవాలను పంచుకోవడంతోపాటు పరస్పర అవగాహనను మరింత పెంపొందించుకోనున్నాయి. మిత్రదేశాలు, భాగస్వామ్య నౌకాదళాలతో భారత్ కొనసాగిస్తున్న సముద్ర సహకార కార్యక్రమాల్లో భాగంగా ఈ పర్యటన జరుగుతోంది. ప్రస్తుత మోహరింపులో భాగంగా ఐఎన్ఎస్ త్రిశూల్ ఇప్పటికే ఫ్రాన్స్‌లోని టౌలాన్‌లో ఫ్రెంచ్ నౌకాదళంతో నిర్వహించిన 24వ 'వరుణ' విన్యాసంలో పాల్గొంది. నౌకాశ్రయం, సముద్ర దశల్లోనిర్వహించినపలువృత్తిపరమైనకార్యక్రమాల్లో నూ నౌకా సిబ్బంది పాలుపంచుకున్నారు.

## ఆహార నాణ్యత విషయంలో జాగ్రత్తలు పాటించాలి -సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 02**
: ఆహార నాణ్యత విషయంలో జాగ్రత్తలు పాటించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రాంతాల వారీగా అక్కడి అలవాట్లకు అనుగుణంగా బ్రేక్‌ఫాస్ట్ తయారు చేయాలని సీఎం సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ నివాసంలో హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులు కలిశారు. సీఎం సమక్షంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరే కృష్ణ ఫౌండేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లలో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు ఈ సంస్థలు సహకారం అందించనున్నాయి. నాగర్‌కర్నూల్‌లో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ కోసం రూ. 5.17 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరే కృష్ణ ఫౌండేషన్‌కు జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈవో అనిల్ బాబు అందించారు. వికారాబాద్‌లో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ



కిచెన్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రూ. 4 కోట్ల చెక్కును హరే కృష్ణ ఫౌండేషన్‌కు చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి సమంత డే, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ లు అందజేశారు.

ఈ సందర్భంగా నిధులు అందించిన సంస్థల ప్రతినిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, హరే కృష్ణ ప్రతినిధి సత్య గౌర చంద్ర దాస్ స్వామీజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ట్రాక్ రికార్డును నిర్వహించాలని ససీఎం సూచించారు. విద్యార్థుల శారీరక పెరుగుదల, విద్యా పురోగతి వంటి అంశాలను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలన్నారు. ఆహారంలో ఇచ్చే పదార్థాల క్యాలరీలను లెక్కించడానికి యాప్‌లను ఉపయోగించుకోవాలని చెప్పారు. బ్రేక్‌ఫాస్ట్ వల్ల విద్యార్థులు సమయానికి పాఠశాలకు చేరుకుంటారని సీఎం పేర్కొన్నారు. సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేస్తాం సీఎం స్పష్టం చేశారు. జీవితకాలం కొనసాగే కార్యక్రమం ఇదని దీన్ని అత్యంత జాగ్రత్త వహించాలన్నారు. నవంబర్ 30లోగా సెంట్రల్ కిచెన్లు పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు. డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి సెంట్రల్ కిచెన్ల ప్రారంభం కావాలన్నారు. సెంట్రల్ కిచెన్లను విద్యార్థులు సందర్శించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.







Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136